టీ 20 మ్యాచ్‌కు భారీగా ఏర్పాట్లు

12న భారత్-బంగ్లా మ్యాచ్ ● నేటి నుంచి టికెట్ల విక్రయం

ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 12న భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగే టీ20 క్రికెట్ మ్యాచ్‌కు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. స్టేడియంలో శుక్రవారం భద్రత, ఇతర సౌకర్యాలపై వివిధ విభాగాల అధికారులతో రాచకొండ సీపీ సుధీర్‌బాబు సమీక్ష నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు దల్జీర్‌సింగ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలను తీసుకుంటున్నట్టుగా సీపీ సుధీర్‌బాబు తెలిపారు. టీ20 క్రికెట్ మ్యాచ్ టికెట్లను కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే విక్రయించనున్నట్టుగా హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు తెలిపారు. పేటీఎం ఇన్‌సైడర్ వెబ్‌సైట్/ అప్‌లో శనివారం 12.30గంటలకు టికెట్ల విక్రయం ఆన్‌లైన్‌లో ప్రారంభమవుతుందన్నారు. ధరలు రూ.750 నుంచి రూ.15వేల మధ్య ఉన్నాయన్నారు.



‘భాగ్య’ములు ఇచ్చే బతుకమ్మ

భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం ఎదుట శుక్రవారం సాయంత్రం బతుకమ్మ ఆడారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆటపాటలతో మహిళలు సందడి చేశారు.

చెర విడిపించి.. చెరువును సుందరీకరించి

ప్రతీ తటాకం చరిత్రను వెలికితీస్తున్న హైడ్రా

డిసెంబర్ నాటికి అభివృద్ధి చేయాలని నిర్ణయం

ఈనాడు-సిటీ బ్యూరో ప్రధాన ప్రతినిధి: నెల రోజుల పాటు కూల్చివేతలకు విరామం ఇచ్చిన హైడ్రా.. ఈ వ్యవధిలో మహానగరం పరిధిలోని ప్రతి చెరువు చరిత్రను వెలికితీయాలని నిర్ణయించింది. ఇందులో సుమారు 200 మంది అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. దీనికి అత్యాధునిక వ్యవస్థల వినియోగించనున్నారు. భవిష్యత్తులో ఇళ్ల నిర్మాణంలో అక్రమాలు చోటు చేసుకుండా రియల్‌టైం లొకేషన్ వ్యవస్థనూ అందుబాటులోకి తేవడానికి కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కూల్చిన చెరువులను తిరిగి పునరుద్ధరించడానికి హైడ్రా ప్రణాళికను రూపొందిస్తోంది. మరోవైపు ఇప్పటికే కూల్చివేతలు చేపట్టిన చెరువుల సుందీరకరణను పనులను ఈ



వారంలో మొదలు పెట్టాలని నిర్ణయించారు. డిసెంబర్ నెలాఖరు నాటికి కొన్ని చెరువుల సుందరీకరించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని అనుకుంటున్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లకు చెక్ పెట్టేలా..

మహానగరంలో ఒకవైపు బల్దియా, మరోవైపు హెచ్ఎండీఏ ఎలాంటి పరిశీలన చేయకుండానే భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతో పెద్దఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని తేలింది. ఒక సర్వే నంబర్‌ను తీసుకుని మరో సర్వే నంబరులో భవనాలు నిర్మిస్తున్న విషయం హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రియల్‌టైం లొకేషన్ వ్యవస్థను తీసుకురావడం కోసం హైడ్రా అధికారులు కసరత్తు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఒక సర్వే నంబర్‌ను కొడితే దానిఫొటోతో సహా క్షేత్రస్థాయిలో కోఆర్డినేట్స్ అధికారులకు తెలిసేలా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో అక్రమ రిజిస్ట్రేషన్లు జరగకుండా నిరోధించవచ్చని చెబుతున్నారు.

ఉపగ్రహ చిత్రాలతో పోల్చుతూ...

హైదరాబాద్ జిల్లా పరిధిలో కీలకమైన 185 చెరువులు, హెచ్ఎండీఏ పరిధిలో 3500 చెరువులు ఉన్నాయి. వీటిలో చాలావరకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను గుర్తించలేదు. కొన్నింటికి ప్రాథమికంగా నోటిఫికేషన్ ఇచ్చారు. ఇప్పుడు చెరువులన్నింటి చరిత్రను వెలికి తీస్తున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ఉపగ్రహ చిత్రాలతో ప్రస్తుతం ఉన్న చెరువులను సరిపోలుస్తోంది. ప్రతి చెరువులో 60 శాతం ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. రాజధానిలో మూసాపేటలో చెరువును ఒక నిర్మాణ సంస్థ సీఎస్ఆర్ కింద అభివృద్ధి చేయడానికి తీసుకుని ఎఫ్‌టీఎల్‌ను మార్చేశారని చెబుతున్నారు. బాచుపల్లితో మరో నిర్మాణ సంస్థ ఏకంగా చెరువు ఎఫ్‌టీఎల్‌లోనే రెండు అతి పెద్ద టవర్ల నిర్మించినట్లు తేల్చారు. క్షేత్రస్థాయిలో ఈ సమాచారాన్ని అంతటిని సేకరించి అన్ని ఆధారాలతో సంబంధిత ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలని అనుకుంటున్నారు. వారికి కొంత గడువు ఇచ్చాకే కూల్చివేతలు చేపట్టాలని నిర్ణయించారు.

సర్కారు ఖాతాలోనే.. కేబీఆర్ పార్కు కూడళ్ల అభివృద్ధి

రూ.826 కోట్లు చెల్లిస్తామంటూ పురపాలకశాఖ ఉత్తర్వు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రం ఏర్పాటయ్యాక జీహెచ్ఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మొదటిసారి ఆర్థిక తోడ్పాటు అందింది. కేబీఆర్ పార్కు చుట్టూ 6 కూడళ్ల అభివృద్ధికయ్యే రూ.826 కోట్ల వ్యయాన్ని, జీహెచ్ఎంసీ అందిస్తామన్న ఆర్థిక సాయం కింద సర్కారే భరిస్తుందని పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ శుక్రవారం ఉత్తర్వు జారీ చేశారు. తెలంగాణ ఏర్పాటయ్యే నాటికి రూ.1000 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) కలిగిన జీహెచ్ఎంసీ.. ప్రభుత్వ స్థాయిలో జరగాల్సిన మౌలిక సౌకర్యాల ప్రాజెక్టులను భుజానికెత్తుకుని రూ.6 వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని దుస్థితిలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో.. కొత్త పనులు చేపట్టడం జీహెచ్ఎంసీకి సాధ్యపడదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్-సిటి (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్టు కింద కేబీఆర్ పార్కు కూడళ్లను ప్రభుత్వ ఖర్చుతో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

ఆగకుండా.. ఆటంకం లేకుండా..

- ట్రాఫిక్ సమస్యలపై పోలీసుల కార్యాచరణ
- మూడు కమిషనరేట్లలో సమస్యల గుర్తింపు



ఈనాడు- హైదరాబాద్

నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై మూడు కమిషనరేట్ల పోలీసులు దృష్టి సారించారు. ప్రాంతాలవారీగా సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కసరత్తు ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ, విద్యుత్, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో వేగంగా పూర్తిచేయనున్నారు. హైడ్రా కూడా ఇందులో పాలుపంచుకోనుంది.

161 ప్రాంతాలపై దృష్టి

● నగరంలో 127 కీలక జంక్షన్లున్నాయి. దాదాపు 161 ప్రాంతాల్లో రహదారులపై నీరు నిలుస్తున్నట్లు గుర్తించారు. ఇలాంటి చోట్లే సాధారణ రోజులతోపాటు పాటు వర్షం వేళ ట్రాఫిక్ సమస్య ఉంటోంది.

● మెహదీపట్నం, లక్డీకాపూల్, హిమాయత్‌నగర్, మాసబ్‌ట్యాంక్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో వర్షం వచ్చినప్పుడు ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులకు సవాలుగా మారుతోంది. ఈ ప్రాంతాలపై ప్రస్తుతం దృష్టి సారించారు.

● మరోవైపు వాతావరణ శాఖతో సమన్వయంతో.. చర్యలు చేపట్టాలని మూడు కమిషనరేట్ల అధికారులు నిర్ణయించారు.

● ట్రాఫిక్ పోలీసులు వాతావరణ శాఖతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటారు. ఆ శాఖ హెచ్చరికలు వెలువడగానే ట్రాఫిక్ సిబ్బంది రద్దీగా ఉండే, నీరు నిలిచే ప్రాంతాలకు చేరుకుని పర్యవేక్షిస్తారు.

250 విద్యుత్ స్తంభాల తొలగింపు

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా రోడ్డుపై ఉండే విద్యుత్ స్తంభాలను తొలగిస్తున్నారు. గత 8 నెలల్లో 250కిపైగా స్తంభాలను తొలగించారు. సెప్టెంబరులోనే 25కిపైగా స్తంభాలను మరోచోట ఏర్పాటుచేయించారు. ఐటీ కారిడార్‌పై ఎక్కువ దృష్టిపెట్టారు. తాజాగా సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి, జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి.. 13 చోట్ల రహదారిలో విద్యుత్ స్తంభాలున్నట్లు గుర్తించారు. ఐటీ కారిడార్‌లో వర్షం వేళ రోడ్లపై నీరు నిలవడం ఒకటైతే, ఐటీ కంపెనీలకు చెందిన 5 లక్షల మంది ఉద్యోగులు ఒకేసారి బయటకు రావడం మరో ఇబ్బంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఐటీ కంపెనీల వేళలు ఒకేసారి కాకుండా కొంత వ్యత్యాసం ఉండేలా సమన్వయం చేస్తున్నారు.

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

వేలం వాహనాలపై అభ్యంతరాలుంటే సంప్రదించండి: సీపీ

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: హైదరాబాద్ నగర పోలీసులు వివిధ రాణాల పరిధిలో వదిలివేసిన, క్లెయిమ్ చేయని వాహనాలపై ఎలాంటి అభ్యంతరాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ వాహనాలను సెక్షన్ 7 ఆఫ్ హైద రాబాద్ పోలీసు చట్టం కింద బహిరంగ వేలం వేయడానికి నిర్ణయించామన్నారు. ఈ వాహనాల్లో ఎవరికైనా అభ్యంతరం ఉన్నా, యాజమాన్యం లేదా హైపోతికేషన్ ఉన్నా బంజారాహిల్స్‌లోని ఐసీసీసీలో పోలీసు కమిషనర్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చన్నారు. ఆరు నెలలలోపు వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చని, ఒకవేళ ముందుకురాకపోతే వాటిని వేలం వేస్తామన్నారు. వాహనాల వివరాలు గోషామహల్‌లోని శివకుమార్‌లాల్ పోలీసు స్టేడియంలో ఉన్న వేలం బృందం వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. పోలీసు అధికారిక వెబ్‌సైట్ అయిన www.hyderabadpolice.gov.in లోనూ వివరాలను గమనించవచ్చని పేర్కొన్నారు.

ఘనంగా సమాజ్‌వాదీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కల్యాణ్‌యాదవ్

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: సమాజ్‌వాదీ పార్టీ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ సమాజ్ వాదీ పార్టీ నేత దండబోయిన కల్యాణ్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 5లోని దుర్గాభవానీనగర్ బస్తీలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. తెలంగాణ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు నర్సింగ్‌రావు, బస్తీ నేత శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట వరకు

ఖైరతాబాద్	80085 73345
జూబ్లీహిల్స్	80085 73352
బంజారాహిల్స్	80085 73348

బంజారాహిల్స్ న్యూస్‌టుడే :

? బంజారాహిల్స్ రోడ్డు నం.3 ప్రధాన రహదారి నుంచి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే దారిలో కొన్ని వీధిదీపాలు పగటి సమయంలో వెలుగుతున్నాయి. సమస్యను పరిష్కరించాలి.
– రమేష్, స్థానికుడు, బంజారాహిల్స్
✓ సమస్య మా దృష్టికి రాలేదు. సిబ్బంది ని పంపి పరిష్కరిస్తాం.
– సుష్మ, మున్సిపల్ ఏఈ (వీధిదీపాల విభాగం), సర్కిల్–18

మూడు నెలలుగా మురుగు పరుగు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: వరద కాలువలోకి సీవరేజీ పైపులను కలపడంతో శ్రీకృష్ణానగర్ బీ-బ్లాకు దుర్గామాత, సాయిబాబా ఆలయం వీధిలో గత మూడు నెలలుగా మురుగునీరు పొంగుతోంది. మ్యాన్‌హోళ్లు పొంగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. నిత్యం మురుగు ప్రవాహంలోనే పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. వర్షం పడితే సమస్య ఎక్కువగా ఉంటోంది. వరదనీటి కాలువ చెత్తాచెదారంతో నిండిపోవ డంతో మ్యాన్‌హోళ్లు తరచుగా పొంగుతూ ఉన్నాయి. వర్షం పడితే వరదనీటితో పాటు మురుగు ఉరక లేస్తోంది. ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా తమ సమస్య తీర్చే నాథుడే లేడని స్థానికులు వాపోతున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడంతో ఆలయంలో వేడుకలు నిర్వహిస్తు న్నారు. ఆలయానికి వచ్చే భక్తులు అవస్థలు పడుతున్నారు. మురుగు లోనే భక్తులు రాకపోకలు సాగించా ల్సిన పరిస్థితి నెలకొంది.


బాలుడి అవస్థలు

ఫలితం లేని అధికారుల పర్యటన

ఐటీ,జల జలమండలి విభాగం ఎండీ అశోక్‌రెడ్డి, జల మండలి విభాగం జీఎం హరిశంకర్, ఇతర అధికారులు శ్రీకృష్ణానగర్ బీ-బ్లాకులో పర్యటించారు. అత్యధిక సమస్య బీ-బ్లాకులో ఉండే ఉన్నతాధికారులు మాత్రం నామమాత్రంగా బీ-బ్లాకులో పర్యటించి వెళ్లిపోయారని, స్థానికులకు ఎలాంటి సమాచారం ఇవ్వ కుండా అధికారులు మొక్కుబడిగా వచ్చి వెళ్లారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రీకాస్ట్ స్లాబులు ఏర్పాటు చేస్తాం

– జీహెచ్‌ఎంసీ ఈఈ రాజ్‌కుమార్

వరదనీటి కాలువ కుచించుకుపోవడం, కబ్జాలకు గురి కావడం, వరదనీటి కాలువకు సంబంధించిన గోడలు దెబ్బతిని అందులోనే పడిపోవడం, చెత్తాచె దారం నిండిపోవడంతో సమస్య ఏర్పడుతోంది. మ్యాన్‌హోళ్లు చిన్నగా ఉండటంతో పూర్తిస్థాయిలో పూడికతీత పనులు చేయడం సాధ్యం కావడంలేదు. స్లాబ్‌ను తొలగించి, ప్రీకాస్ట్ స్లాబులను ఏర్పాటుచేస్తే పూడికతీత పనులు చేయడానికి అనుకూలంగా ఉంటుంది.


దుర్గామాత ఆలయం వీధిలో నుంచి సాయికిరణ్ పాఠశాల వీధిలోకి పారుతున్న మురుగు

ప్రతిపాదనలు పంపాం

– జీఎం హరిశంకర్

కాలనీ ఏర్పడిన కొత్తలో వేసిన పైపులైన్లు ఉండటం, కొన్నిచోట్ల వరదనీటిలోనే సీవరేజీ లైన్‌లు కలపడం పెద్ద సమస్యగా మారింది. శ్రీకృష్ణానగర్ బీ-బ్లాకులో కొత్తగా సీవరేజీ పనులను చేపట్టడానికి రూ.1.5 కోట్ల వ్యయంతో కూడిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపాం.

యాదవ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, స్టార్టప్స్ ప్రారంభం


మాట్లాడుతున్న పోలం విజయ్‌కుమార్ యాదవ్

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: వెనుకబడిన తరగతులకు చెందిన యువత పరిశ్రమలు స్థాపించాలన్న ఆలోచనతో యాదవ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ స్టార్టప్స్‌ను ప్రారంభించారు. శుక్రవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో స్టార్టప్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు పోలం విజయ్‌కుమార్ యాదవ్ వివరాలు వెల్లడించారు. తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడం, బీసీ యువత పరిశ్రమల్లో పనిచేయడం కాకుండా వారే పరిశ్రమలు నెలకొల్పి అనేకులకు ఉద్యోగాలు ఇచ్చేలా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో దీన్ని ఏర్పాటుచేసినట్లు ప్రకటించారు. పరిశ్రమల శాఖ అధికారిణి శ్రీహరి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు, వాటి ద్వారా లబ్ధి పొందే విధానాలను వివరించారు. బీసీ నేతలు ఎంబీ కృష్ణయాదవ్, నికేథన్ యాదవ్, ప్రకాష్ యాదవ్, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీ ఇన్‌ఛార్జి వీసీని తొలగించాలి: ఓయూ జేఏసీ

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: బాసర ట్రిపుల్ ఐటీ ఇన్‌ఛార్జి వీసీగా పనిచేస్తున్న వెంకటరమణపై కోట్లాది రూపాయల అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ఆయనపై విజిలెన్స్ విచారణకు ఆదేశించి వీసీ స్థానం నుంచి తొలగించాలని ఓయూ జేఏసీ అధ్యక్షుడు సర్దార్ వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. పదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ పాఠం చెప్పలేదని, సీనియర్ ప్రొఫెసర్‌గా అర్హతలేని ఆయన్ను నాటి ప్రభుత్వ నేతల సిఫారసుతో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్-2గా నియమించారన్నారు. పదవీ కాలం ముగిసినా ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఇంకా కొనసాగుతున్నారని, దీని వెనుక తెలంగాణ విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉన్నారని ఆరోపించారు. రెండున్నరేళ్లుగా బాసర ట్రిపుల్ ఐటీ ఇన్‌ఛార్జి వీసీగా ఉంటూ అక్కడ పేద విద్యార్థులకు చెందాల్సిన సొమ్మును కాజేస్తున్నారన్నారు. అన్ని ఆరోపణలపై విచారణ జరిపించాలని, తొలుత ఆయన్ను ఇన్‌ఛార్జి వీసీ స్థానం నుంచి తప్పించాలని కోరారు. సమావేశంలో పలువురు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఎల్లేన్‌నగర్‌లో డిజిటల్ సర్వే

యూసుఫ్‌గూడ: జీహెచ్‌ఎంసీ సర్కిల్ నెం. 19 అధికారులు డిజిటల్ సర్వేను తొలిరోజు యూసుఫ్‌గూడలోని లక్ష్మీనరసింహనగర్ (ఎల్లేన్‌నగర్)లో అధికారులు ఇంటింటికీ తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. యూసీడీ అధికారి వెంకట కిషన్, ఏఎంసీ బాల్‌రాజ్, టీఐ విశ్వపతి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెతెదేపా బతుకమ్మ వేడుకలు 8న

బంజారాహిల్స్: బతుకమ్మ వేడుకలను తెతెదేపా ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో ఈనెల 8న సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని ఎన్టీఆర్ భవన్లో తెతెదేపా రాష్ట్ర నాయకురాలు గడ్డి పద్మావతి ఆధ్వర్యంలో బతుకమ్మ కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఆప్ ఆధ్వర్యంలో 6న

హిమాయత్‌నగర్: బతుకమ్మ వేడుకలను ఈనెల 6న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునగౌడ్‌లు తెలిపారు. 5వ రోజు 'అట్ల బతుకమ్మ' సందర్భంగా ఈ నెల 6న సాయంత్రం 4 గంటలకు నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఆప్ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల నిర్వహిస్తున్నామన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

హిమాయత్‌నగర్, ఫిలింనగర్, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మీగౌడ్ అన్నారు. శుక్రవారం నారాయణగూడలోని కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. * జూబ్లీహిల్స్ డివిజన్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.నగేష్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పాద బాట ఆక్రమణల తొలగింపు


షెడ్లు తొలగిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

బోరబండ, న్యూస్‌టుడే: బోరబండలో రహదారులకు ఇరువైపులా పాదబాటలపై ఏర్పాటు చేసిన అనేక దుకాణాలను జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు శుక్రవారం తొలగించారు. బోరబండ బస్టాపు వద్దనుంచి పాత పోలీస్ ఔట్‌పోస్ట్, కూరగాయల మార్కెట్ మీదుగా సైట్-3 కాలనీ పీలీదర్గా వరకు వందల సంఖ్యలో ఆక్రమణలను బోరబండ పోలీసుల బందోబస్తు నడుమ సిబ్బంది నేలమట్టం చేశారు. రహదారిపైకి వచ్చేలా ఏర్పాటు చేసిన దుకాణాల షెడ్లను కూల్చివేశారు. కొన్నేళ్లుగా వ్యాపారం చేసుకుంటున్న తమకు కనీసం ముందస్తు సమాచారం ఇవ్వకుండా దుకాణాలను తొలగించడం సమంజసం కాదని అధికారులతో కొంతమంది వాగ్వాదానికి దిగారు. కూల్చివేతను అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకొని ఠాణాకు తరలించారు. స్థానికులు పలుమార్లు చేసిన ఫిర్యాదు మేరకు కూల్చివేతలు చేపట్టినట్లు సర్కిల్-19 పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ జనలీల కృష్ణవేణి, సెక్షన్ ఆఫీసర్ గొట్టె నరేశ్ తెలిపారు.

ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో సమావేశ ఏర్పాట్ల పరిశీలన


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: రెవెన్యూ సంబంధిత అంశాలపై చర్చించేందుకు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ)లో ఈ నెల 6న నిర్వహించే సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం పరిశీలించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల డిప్యూటీ కలెక్టర్లు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. కేంద్రంలోని దాశరథి సమావేశ మందిరంలో నిర్వహించే ఈ సమావేశానికి అవసరమైన ఏర్పాట్లను అధికారులతో కలిసి పర్యవేక్షించి పరిశీలించారు. నిర్వహణ రోజున ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి, తదితర ఏర్పాట్ల వద్ద గైడ్‌తోపాటు రెవెన్యూ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆయనతోపాటు అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఆర్డీఓ దశరథ సింగ్, హెచ్‌ఆర్డీ ఏఓ నిర్మల, కలెక్టరేట్ ఏఓ సదానందం, తహసీల్దార్లు నయీముద్దీన్, అనితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా, మూసీపై అఖిలపక్ష సమావేశం పెట్టాలి: ఎమ్మెల్యే మాధవరం

ఫిలింనగర్, న్యూస్‌టుడే: హైడ్రా, మూసీ అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం పెట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. తెలంగాణ భవన్‌లో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. హైడ్రా పేరుతో మూడు నెలలుగా హైదరాబాద్ ప్రజలను భయపెడుతున్నారన్నారు. హైదరాబాద్ నగరంలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేటర్లతో అఖిలపక్ష సమావేశం పెట్టాలని సీఎంను కోరానన్నారు. హైదరాబాద్ నగరంలో గతంలో ఎన్ని చెరువులు ఉన్నాయి.. ఇప్పుడు ఎన్ని ఉన్నాయో ప్రభుత్వం బయటపెట్టాలన్నారు. నల్ల చెరువులో భారాస నేతల ఆక్రమణలు ఉన్నాయని సీఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. నల్ల చెరువు చుట్టూ భారాస హయాంలో కట్ట కట్టామన్నారు. రైతులు కోర్టుకు వెళ్లడంతో జీహెచ్‌ఎంసీ అధికారులు కట్టను తొలగించారన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో భారాస నాయకులు చెరువులు ఆక్రమిస్తే అధికారం మీ చేతుల్లో ఉందని, విచారణ చేసుకోవచ్చని సూచించారు. ఖాజాకుంటలో ఇద్దరు జడ్జీలకు ఏ పార్టీ నేతలు భూములు అమ్మారో సీఎం విచారణ జరిపించాలన్నారు. హైదరాబాద్ ప్రజలను వేధించొద్దని, నిరుపేదల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

క్రీడాపోటీల విజేతలకు ట్రోఫీల బహూకరణ

బోరబండ, న్యూస్‌టుడే: క్రీడలతో శారీరక, మానసిక వికాసంతో పాటు చక్కటి భవిష్యత్తు ఉంటుందని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి అన్నారు. క్రీడాపోటీల్లో గెలుపొందిన రహ్మత్‌నగర్ హైస్కూల్ విద్యార్థులకు ఎస్పీఆర్ హిల్స్ క్రీడాప్రాంగణంలో శుక్రవారం ఆయన ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక క్రీడాపాలసీతో ముందుకెళ్తున్నారని తెలిపారు. పాఠశాల కరాటే మాస్టర్ నవాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అలయ్ బలయ్‌కు మధుయాస్కీకి ఆహ్వానం

బంజారాహిల్స్ న్యూస్‌టుడే: దసరా పండుగ సందర్భంగా ఏటా హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో అలయ్ బలయ్ కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో బండారు దత్తాత్రేయ కూతురు బండారు విజయలక్ష్మి శుక్రవారం బంజారాహిల్స్‌లోని టీపీసీసీ ప్రచారకమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్‌ను కలిసి అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానపత్రికను అందించారు.


బంజారాహిల్స్ గౌరీశంకర్‌నగర్‌లో బతుకమ్మ వేడు

ఘనంగా గ్యార్వీ వేడుకలు


వేడుకల్లో ప్రసంగిస్తున్న ముస్లిం మతపెద్ద సయ్యద్‌షా మీర్ నుస్రుత్‌అలీ చిష్తీఖాద్రి సాబ్రి.

బోరబండ: రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ కమలానగర్ దర్గాలో గ్యార్వీవేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముస్లిం మతపెద్ద సయ్యద్‌షా మీర్ నుస్రత్‌అలీ చిష్తీఖాద్రి సాబ్రి ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరై ప్రసంగించారు. అందరూ కలిసికట్టుగా వేడుకలు జరుపుకోవడం వల్ల సౌభ్రాతృత్వం ఏర్పడుతుందని చెప్పారు. వేడుకల సందర్భంగా వందలాది మందికి అన్నసంతర్పణ చేశారు. దర్గా నిర్వాహకుడు షేఖ్ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్‌కాలనీ ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం


స్వామివారికి శేషవాహన సేవ

యూసుఫ్‌గూడ: శ్రీనగర్‌కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలి రోజు స్వామివారికి వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారికి ఆలయ ప్రాంగణంలో శేషవాహనసేవ నిర్వహించారు.

ఆకట్టుకున్న కాళీ భద్రకాళి పేరిణి నృత్యరూపకం



రవీంద్రభారతి, న్యూస్‌టుడే: బతుకమ్మ సంబరాల్లో భాగంగా శుక్రవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 'కాళీ భద్రకాళి' పేరిణి నృత్యరూపకాన్ని కళాకారులు ఆసక్తికరంగా ప్రదర్శించారు. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న బతుకమ్మ వేడుకలకు మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. రవీంద్రభారతిలోనే బతుకమ్మలను పేర్చి, ఆడిపాడారు.

తాజ్‌డెక్కన్‌లో సితారా గోల్డ్ అండ్ ఫ్యాషన్ ఎక్స్‌పో



బంజారాహిల్స్ న్యూస్‌టుడే: మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 'సితారా' ఏ ఉమెన్స్ ఎగ్జిబిషన్.. గోల్డ్ అండ్ ఫ్యాషన్ ఎక్స్‌పో- 2024' శుక్రవారం బంజారాహిల్స్‌లోని హోటల్ తాజ్‌డెక్కన్‌లో ప్రారంభమైంది. సంప్రదాయ, ప్రాచీన, ఆధునిక, ఫ్యాషన్, విభిన్న డిజైన్ల ఆభరణాలు ఇందులో కొలువుదీరాయి. టీవీ నటి వర్ష (ఈటీవీ జబర్దస్త్ ఫేం) ముఖ్య అతిథిగా పాల్గొని రూపదర్శినులతో కలిసి నగల ప్రదర్శనను ప్రారంభించారు. ప్రదర్శన నిర్వాహకులు లీలా కుమార్, శ్వేతా చౌదరి, విష్ణుదత్ మాట్లాడుతూ ప్రదర్శన శనివారం రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 19 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మధురానగర్ పోలీసులు స్వాధీనం చేసుకుని, నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. రహ్మత్‌నగర్ అమూల్ బేకరీ వీధిలో నివాసముండే మహ్మద్ సజ్జాద్ ఇంట్లో ఎవరికీ తెలియకుండా వివిధ ప్రాంతాల నుంచి 19 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సేకరించి నిల్వ ఉంచాడు. సమాచారం అందుకున్న పోలీసులు శుక్రవారం దాడిచేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని మహ్మద్ సజ్జాద్‌ను అదుపులోకి తీసుకున్నారు

IN THE COURT HON'BLE ADDL.SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S. No. 183 of 2023

Between:
Lalitha Partha Kalvakota ... Plaintiff
(Rep by her G.P.A Holder R.Tarun Kumar Reddy)
And
Padmini Rao Eladasari & 5 others .... Defendants

To,
1. Padmini Rao Eladasari, D/o. K. Madhusudhan Rao, Aged 60 years, Occ: House Wife,
2. Madhavi Rao Wessendorp, D/o. K. Madhusudhan Rao, Aged 58 years, Occ: House Wife,
3. Sri devi Rao Kalvakota D/o. K. Madhusudhan Rao, Aged 56 years, Occ: House Wife,
4. SriBhakta Anjaneya Temple and Trust (Rep By Smt.Madhavi Rao Wessendorp) All are resident of Villa No. 66, Celebrity Villas, Shamirpet, Hyderabad-500101.
5. M/s Janaki Breeders Pvt Ltd Having Its Reg office at H.no 3-6-365/e/301, Pavani estates, Liberty x roads, Himayath Nagar, Hyderabad Rep its Managing Director Sri.C.Madhusudhan Rao S/o C.Anand Rao
6. Neerukonda Chinna Babu S/o Neerukonda Veera Raghavaiah, Aged about 72yrs, Occ: Business, R/o Muddapur Village, Kukunoorpally Mandal, Siddipet District

Please take notice that the above named Plaintiff has filed the above suit with OS No. 183 of 2023 in the hon'ble addl.senior civil judge court, Medchal. As per the orders of the Hon'ble Court, issuing this notice by informing the date of hearing and the matter is posted on 21-10-2024 for your appearance before the above said Hon'ble Court. Therefore, please make it convenient yourselves to attend the above said Hon'ble Court on 21-10-2024 at 10-30 a.m. in person or through advocate, failing which the matter will be decided on merits.
(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. GOLI VIPLAV REDDY, M.TARAK ABHILASH, M.ASHOK
ADVOCATES,
Plot No: 12, Sriram Nagar Colony, L.B.Nagar, Hyderabad 9494353597.
Counsel for the Plaintiff

అమ్మవారి రూపం.. అపురూపం

దేవీశరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి దేవాలయాలు, మండపాల్లో పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.
– న్యూస్‌టుడే బృందం


యూసుఫ్‌గూడలో గాయత్రీదేవీగా..


బషీర్‌బాగ్ నల్లపోచమ్మ దేవాలయంలో మహేశ్వరి దేవీగా..

వ్యక్తిగత వీడియోలు సేకరించి వేధిస్తున్న యువకుడిపై పోక్సో కేసు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: యువతితో స్నేహంగా నటిస్తూ యువతి వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు సేకరించి, తన కోరిక తీర్చాలని వేధించటమే కాకుండా సామాజిక మాధ్యమల్లో వైరల్ చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదైంది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం... ఏపీలోని అనంతపురం జిల్లాకు చెందిన లోకేష్ ఓ యువతి ద్వారా అదే జిల్లాకు సొంత గ్రామానికి చెందిన ఓ యువతిని పరిచయం చేసుకున్నాడు. 2022లో యువతి ఇంటర్ చదువుతున్న సమయంలో స్నేహంగా మెదిలాడు. చనువుగా ఉండటంతో యువతి తన వ్యక్తిగత ఫొటోలను, వీడియోలను అతడికి పంపింది. యువతి చేసే కాల్స్‌ను, వాట్సప్ చాట్‌లను లోకేష్ రికార్డు చేశాడు. 2023 వేసవిలో వీడియోకాల్ చేసి తనకు ప్రైవేట్ పార్ట్స్ చూపెట్టాలని, న్యూడ్‌గా వీడియో కాల్‌లో మాట్లాడాలని, తన కోరిక తీర్చాలని వేధించాడు. లేకుంటే తన వద్ద ఉన్న వ్యక్తిగత ఫొటోలను బంధువులకు, స్నేహితులకు పంపుతానని బెదిరించాడు. 2023 జులైలో యువతికి, ఆమె సోదరుడికి, సమీప బంధువుకు వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు పంపాడు. దీంతో ఫోన్ నెంబరు మార్చుకోవాలని యువతికి ఆమె సోదరుడు సూచించడంతో ఫోన్ నెంబరు మార్చింది. ఇన్‌స్టాగ్రామ్ వాడుతుందని తెలుసుకున్న లోకేష్ అమ్మాయి పేరుతో నకిలీ ఐడీని సృష్టించి ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపడంతో స్నేహం చేసింది. అప్పుడు లోకేష్ మరలా తన నిజ స్వరూపాన్ని చూపాడు. తనవద్ద వద్ద వ్యక్తిగత వీడియోలు ఉన్నాయని యువతికి చెప్పి, ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేశాడు. లోకేష్ బాధలు భరించలేక యువతి ఈనెల 2న ఆత్మహత్య చేసుకోవడానికి ట్యాంక్‌బండ్‌కు వెళ్లింది. మనసు మార్చుకుని జరిగిన విషయాన్ని తన సోదరుడికి తెలిపింది. బాధిత యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల అదుపులో ఆర్‌ఎంపీ భార్య హత్య కేసు నిందితుడు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: చీటీలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల్లో తేడాల నేపథ్యంలోనే ఆర్‌ఎంపీ భార్య హత్య జరిగినట్లు తెలుస్తుంది. నిందితుడిని ఇప్పటికే జూబ్లీహిల్స్ పోలీసులు సీసీ కెమెరాలు, ఫోన్ డేటా ఆధారంగా గుర్తించి శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. విచారణలో భాగంగా పోలీసులు పలు కీలకమైన అంశాలను గుర్తించారు. జూబ్లీహిల్స్ రాణా పరిధిలోని నవోదయ కాలనీలో జరిగిన ఆర్‌ఎంపీ వైద్యుడు భార్య సుధారాణి హత్యకేసును ఇప్పటికే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు సంబంధం ఉన్న జావిద్‌తో సుధారాణికి కొంత కాలంగా పరిచయం ఉంది. వీరిద్దరి మధ్య కొద్ది కాలంగా చీటీలకు సంబంధించిన లావాదేవీలు కొనసాగుతున్నాయి. ఈ వ్యవహారంలో తేడా రావడంతో కోపం పెంచుకున్న జావిద్ ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో వాట్సప్ కాల్ చేసి నేరుగా ఇంటికి వచ్చి పక్కా పథకం ప్రకారం హత్య చేసి ఇంట్లోని ఆభరణాలు తస్కరించినట్లు గుర్తించారు. అనంతరం పరారైన నిందితుడు రెండు, మూడు రోజులుగా పోలీసులకు చిక్కలేదు. శుక్రవారం సికింద్రాబాద్ ప్రాంతంలో ఉన్న నిందితుడిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

బతుకమ్మ పండగ ఖ్యాతి విశ్వవ్యాప్తం


సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న అలేఖ్య పుంజాల, చిత్రంలో మామిడి హరికృష్ణ, కవయిత్రులు

నారాయణగూడ: తెలంగాణ రాష్ట్రం వచ్చాక పూలపండగ బతుకమ్మ విశ్వవ్యాప్తమైందని తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలు అలేఖ్య పుంజాల అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో తెలంగాణ సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో కవయిత్రుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథి అలేఖ్య పుంజాల మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుక స్త్రీలలో చక్కటి అనుబంధాన్ని పెంపొందిస్తుందన్నారు. సాహిత్య అకాడమి కార్యదర్శి నామోజు బాలాచారి అధ్యక్షోపన్యాసం చేస్తూ.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో బతుకమ్మ క్రియాశీలక పాత్రను పోషించిందన్నారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ అభినందనలు తెలిపారు. అనంతరం సుమారు యాభై మంది కవయిత్రులు బతుకమ్మ అంశంపై కవితలను వినిపించారు. కవయిత్రులు నెల్లుట్ల రమాదేవి, డా.తిరునగరి దేవకీదేవి, డా.బండారు సుజాత శేఖర్, డా.సంధ్యా విప్లవ్, డి.కమల, బండారు విజయ పోతన జ్యోతి, రావూరి వనజ, రాధా, ఝాన్సీ పాల్గొని బతుకమ్మలతో నృత్యం చేశారు.

బీసీలకు రాజకీయ నాయకత్వ నిర్మాణం జరగాలి

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: బీసీలకు రాజకీయ పార్టీ, రాజకీయ నాయకత్వ నిర్మాణం జరగాలని తెలంగాణ బీసీ కులాల ఐక్య వేదిక గౌరవ అధ్యక్షుడు డి.నరహరి అన్నారు. వేదిక అధ్వర్యంలో శుక్రవారం లక్డీకాపూల్‌లోని సెంట్రల్ కోర్టు హోటల్‌లో 'బీసీలకు రాజ్యాధికారం రాజకీయ సమాలోచన' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నరహరి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దాదాపు 40 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్, 16 ఏళ్లు ఉన్న తెదేపా, పదేళ్లు ఉన్న భారాస బీసీలకు చేసిందేమి లేదని వాపోయారు. బీసీలైన రాజకీయ నాయకులు, న్యాయవాదులు, స్వతంత్ర జర్నలిస్టులు, ఉద్యమకారులు పదేసి మంది చొప్పున ఏర్పడి అడుగేస్తే పునాది బలంగా ఉంటుందని సూచించారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, బీసీ మేధావి డి.శంకర్, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల వీరన్న, పలువురు బీసీ నేతలు పాల్గొని మాట్లాడారు.

ఈనాడు స్థిరాస్థి CLASSIFIEDS

REAL ESTATE

Advertise your Property on YouTube. Sell or Rent faster with our popular Real Estate Channel. Reach more Buyers & Renters today. Ph: 6301293998.

ఓపెన్ ప్లాట్లు, ఫ్లాట్స్, అగ్రికల్చర్ ల్యాండ్స్, ఫామ్ హౌస్‌లు అమ్మబడును/ కొనబడును. సిటీ 100 KM సరౌండింగ్. RS రియల్ ఎస్టేట్. 9603495544, 9985442184.

FLAT FOR SALE

AMEERPET

Ameerpet DK Road, Unnathi, Ultra-Luxury 3BHK 2500 sq.ft. Beautiful Flat 100% Vastu, gym, Reception, Party area Prestigious landmark. Ph: 9640000350

2BHK, 1215 Sft, Flat 303 East Facing Vijayasree Apartment Opp: Kamma Sangam Ameerpet, Hyd. ✆ 9885333666, 9369333444.

BHEL

Nallagandla- New 3BHK Luxurious Flats for Sale. E/W Facing. Ready to move. GHMC Approved, on 100 Ft Rd. Opp Ramky One Galaxia, Navodaya Clny. ✆ 9848960444, 9848944044.

CHIKKADPALLY

6 Number X Road, Amberpet, 2BHK Flat 1110 sft 5th floor west facing 18 yrs old Flat for Sale. cont: 9246552833

Himayatnagar 3BHK 2650 sft East Facing flat @ prime location with 100 syd UDS. Contact: 8886511101, 9393339594

DILSUKHNAGAR

Saidabad NMR Vivan Residency 3BHK 1590 & 1670 Sq.Ft W/F Flats @ Sairam Nagar Colony, Opp: Ganga Theater, Ready to move. ✆ 9246273324.

Dilsukhnagar New Gaddiannaram Cly behind Shivaganga 3BHK 1770 Sft, 1st Floor, Sri Satyanivas, Sale: 8008431313.

ECIL

Sainikpuri Eswaripuri Colony, Kapra. 2BHK Flat, 1130 Sft, 1st Flr, 2 Yrs old, UDS 40 Yds, Car Parking, Lift. Ph: 9949191244.

Ready to Occupy New 3BHK 1575 Sq.Ft Super Deluxe Flats for sale at Mallapur, Nacharam. Rathi Constructions Mahesh: 9848577552, 6302946914

GACHIBOWLI

Kondapur Raghavendra Colony Ready to Occupy 3BHK Deluxe Flats 1650 sft East & West Facing. Ph: 9849009429

Gachibowli New 2BHK Luxurious Flats for Sale. E/W Facing GHMC Approved, BHEL to Gachibowli 100 Ft Rd. Gulmohar Park Clny. ✆ 9848944044, 9848960444.

Flats for Sale 2BHK (2 Flats) and 1BHK (1 Flat) at Narsingi, Rangareddy (Dist). Near Highway. Contact: 7780758762.

HAYATHNAGAR

Hayathnagar near Vijayawada Highway beside Bus Stop/ MRO Office, Ready to move. Sup. Luxurious 3BHK Flats. 2 Side 30' Rd. E&W. Ph: 9849801477, 9247326642.

GHMC Approved, 2BHK, E/W Face, 1150 Sft, Beside Zee School, Shirdi Nagar, Hayatnagar, Ready to move. Ph: 9100884493, 9100884492.

HITECH CITY

Gated Community Auro Realty @ Hitech City Ready to move. 3BHK Flat 1456 Sft, W/F 10th Floor 2 Car Parkings. 9989582361.

Filmnagar, Jubileehills, New Ready- to- Move, 3BHK Hilltop, Breath-Taking View @ Prime Location. 3200 Sft West & 3800 sft, East. Ph: 9393339594, 8886511101

JEEDIMETLA

Jeedimetla, TSIIC Clny, Shapur Rd, New 2&3 BHK, 1000-1550 Sft @ 5500 Per Sft. Gym, Party Area, 100% Vasthu. Ph: 9989225665, 8790738313.

KUKATPALLY

Gajularamaram- New 2BHK Luxurious & Spacious Flats E/N Facing. Ready to move. GHMC Approved. Nr. Samskruthi Avenue & Balaji Layout ✆ 9848944044, 9848960444.

Flat for Sale. 1400 Sft Commercial Space suitable for Hospitals, Offices, Ready to move with Tenant 40,000/- Rent. KPHB Road-4 ✆ 9581111479, 8885861116.

L.B.NAGAR

L.B. Nagar Chintalkunta 'X' Rd 2&3 BHK Luxury 176 Flats G+5 Upper, Floors near Metro, VJA H/W. Round the Clock Security, Ready to Occupy. G-Community. 9160600664, 9573822655, 040-66313144.

Nagole, 3BHK Gated Community 1240 sft, Car Parking 3rd Floor In Environ Towers. Near Nagole Metro. Ph: 9393002227

MEDCHAL

Kompally Dulapally Rd, Near Chaitanya School 2BHK E/F- 1230 Sft, N/F- 1060 Sft, W/F- 1200 Sft Flat for Sale. ✆ 9908056449.

Affordable 2BHK Flats. Ready to occupy! near India's Largest Bio-Tech Hub, Genome Valley, Perfect Investment. Must see. Contact Ph: 82475 28242.

NIZAMPET

Pragathi Nagar- New 2BHK & 3BHK Luxurious Flats HMDA Approved, Semi Gated Community, Ready to move. NRI Cly. ✆ 9848944044, 9848960444.

నిజాంపేట్ నయారా పెట్రోల్ బంకు ఎదురుగా, బస్ స్టాప్ దగ్గరలో, 2వ ఫ్లోర్ N/E కార్నర్ 1535 Sft ఫ్లాట్ అమ్మబడును. ఫోన్: 7520888999, నో బ్రోకర్స్.

RAJENDRANAGAR

New 3BHK Flats for Sale in Jay Raj Residency Apartments at Pragati Colony, Mailardevpally, Rajendranagar near Aramghar 'X' Roads, Modern Amenities & Bank Loan Facility Available. OC Received, Good Vastu ✆ 9849010077, 9100015559.

SECUNDERABAD

1800 SFT posh 2 BHK Flat Semi-furnished, 2 parking's, Trimulgherry. Phone: 9493391041, 9177524385

Old Bowenpally, Samatha Nagar Luxury 3BHK, each Floor 1 Flat A Block- 2590 Sft, B- Block- 2745 Sft. For Sale ✆ 9908056449.

Spacious 3BHK Flats near Tarnaka, 1360 Sq.Ft. (Feels like 1600 Sq.Ft) Ready to occupy. Gated Community, Modern Amenities. Visit now!. Ph: 8897323735.

SHADNAGAR

High Returns Villa Plots @ Shadnagar: DTCP/ RERA Approved, Rs. 11,500/- yard., 2 GMS Gold & 200 GMS Silver. ✆ 90522 23812/ 99668 38314.

TUKKUGUDA

Sai Teja Challa Elite, Thukkuguda, HP Petrol Bunk Beside Lane: E,W&N Facing 2BHK & 3BHK Flats (1150 S.Ft & 1895 S.Ft). ✆ 80087 47444/ 90100 47444.

UPPAL

2BHK, 1150 Sft, HMDA/ RERA Approved. 100% Vastu, Brick work in progress @ Pillar # 93, KLM Mall lane, Shankar Nagar ✆ 9866999942, 9866308389.

Phone: 8247593929, Chilakamarthy Homes, near Stadium Metro Stn, 3 BHK, New, 1350 sft, East, 60' road, Gated, HMDA, 85L.

Uppal, Super Dlx 3BHK Indp Flats 1350 Sft, 100% Vastu, Handover in 1 Month. Nr. Rajiv Gandhi Stadium & Genpact @ High court colony. Ph: 9030003226.

BANJARAHILLS

Banjara Hills, 3BHK Ready To Move, Luxury Brand New Flat. Starts at 2.50 Crores. Behind Care Hospital for Sale. Contact +91 7075021177. Brokers Excuse.

GENERAL

PARADISE
427 LUXURY APARTMENTS
at Hayathnagar, L.B.Nagar, Hyd



- GHMC Area
- 5 min from ORR
- 10 min from LB Nagar

with Clubhouse & Amenities
Price ₹ 5,150* per sft.
3 BHK Price ₹ 59.01* Lacs
Rera reg. No: P02400000970
*Amenities, Parking, Registration & GST extra.
Modi Builders
www.modibuilders.com
7677 120 120
9154 324 517
sales@modibuilders.com

HOUSE FOR SALE

DILSUKHNAGAR

Chaitanyapuri near DSNR, G+2, House for Sale. 238 Sq.Yd. W/F, 4- 2BHKs 2.8 Cr. Rent 60K. Cellar 5 Parking Avlbl. Ph: 9063877877.

ECIL

Shamirpet at Hakimpet, Exit:07, East/ West, Triplex Villas G+2, 2800/ Sft- 180 Sq.Yards, G+2, 3350/ Sft- 200 Sq. Yards, Luxurious Mega Gated Community. Ready to move. Property Googler. Ph: 8886667778.

Near ORR Exit No.8, Keesara inside & outside Dammaiguda & Nagaram GHMC Limits Deluxe Indp. & Duplex 2, 3, 4 BHK Houses from 800 Sft to 2000 Sft from 47 to 99 L. in Gated Community. HMDA Venture with Club House and all Amenities ✆ 7286061111, 9100886668, 9100995559.

200 Sq.Yds. & G+3 Reg. Land 2nd Plot- Main Rd. Nr. Firing Range, Balaji Nagar, Yapral, Sec-Bad. Phone: 9491384626, 7013253169.

GACHIBOWLI

Fully Furnished Villa 4BHK & Home Theatre Narsingi Gardenia Florence Gated Community. Ph: 9966662068

GHATKESAR

Affordable 2BHK Villas, Ready to move! Rampally, near Ghatkesar, Swimming Pool, Club House, Modern Amenities. Last few Villas. Contact Ph: 9502429292.

G+1, 2200 Sft, 125 Sq.Yd, Plot No.198, Aushapur, New City C Sector, Warangal H/Way, S/F Nr. Anukushapur- Aushapur Road. 9848059995, 9010586368.

HAYATHNAGAR

Hayathnagar 200 Sq.Yds. G+2 House, 36x50 Size, N/F Loan Approved Property with LRS & Permission 1 Cr 95 Lakhs. Negotiable. ✆ 9963001469.

KUKATPALLY

Triplex Villa 212 Sq.Yds 3000 Sft for Sale in a Community 1KM from Miyapur Metro. Genuine Buyers Call: 9542805317.

MEDCHAL

Kompally Aparna, G+2 independent Duplex House, 222 sq.yds, Semi Furnished, W/S Corner. ✆ 9000779552, 8520003330

NIZAMPET

2BHK, W/F, 120 sq.yds independent house, prime location, 2yrs old, 1/2km to water tank and main road Nizampet. Ph: 9392523894

UPPAL

Medipally, Surya Medows, Nr Nandanavanam Park. 2,800 sft, E&W Face. Trilplex Villas Sale. Ph: 9676954179, 8121265479

Uppal Sai baba Cly 200 Sq.yds, 3000 Sft Built up G+1 (36x50) fully Furnished 4 BHK 5 Bath rooms 24 hrs water. Price 2.7 Cr (nego) ✆ 9959153318

GENERAL

పెద్దఅంబర్‌పేట హైవే దగ్గరలో మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో MIVAN టెక్నాలజీ కన్‌స్ట్రక్షన్, 4 BHK ప్రీమియం లగ్జరీ డూప్లెక్స్ 516 విల్లాస్ ఫర్ సేల్, 4.5 ఎకరాలు లగ్జరీ పార్క్, లక్ష SFT లగ్జరీ ప్రీమియం క్లబ్‌హౌస్. HMDA & RERA అప్రూవ్డ్. Ph: 96666 85222.

మహేశ్వరం ఎలక్ట్రానిక్ సెజ్ పక్కనే HMDA & RERA అప్రూవ్డ్, మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో 2BHK & డూప్లెక్స్ విల్లాస్ ఫర్ సేల్, రెడీ టు మూవ్. Ph: 96666 85222.

LAND FOR SALE

MAHESHWARAM

Maheshwaram 6 Acer Land Sale prime Location 4km Mak Project 12km Ring Road nearby SEZ Maheshwaram. Ph: 7416238665

20 Acr Land R1 Zone 40 Feet B.T. Road @ Maheshwaram, Rs. 3.50 Cr. per Acr. Clear Title. No Broker. Contact Cell: 9381219453.

VIKARABAD

1 Acre 34 Guntas Agriculture Land for Sale at Chevella 15 Lacs per Gunta, Genuine Buyers Please Cont: 9347031188.

GENERAL

అర ఎకరం భూమి (2420 గ||) గేటెడ్ కమ్యూనిటీ మరియు మామిడి చెట్లతో జడ్చర్ల తరువాత ఈస్ట్/ వెస్ట్/ సౌత్ 3 రోడ్ల ఫేసింగ్‌తో వెంటనే అమ్మకం. సంప్ర: 98663 11583.

4 ఎకరాల మామిడి తోట అమ్మకానికి కలదు. బోరు రూములు & భద్రతతో కూడిన ఫెన్సింగ్ HMDA పరిధిలో కీసర ORR నుండి 12 కిలోమీటర్ల దూరం, రెసిడెన్షియల్ జోన్- 3 లో ఉన్నది. గమనిక: 10 గుంటల చొప్పున ఇంటర్నల్ దారులు తీసి ఎవెన్యూ ప్లాంటేషన్ చేసినాము. V/M బొమ్మల రామారం, యాదాద్రి జిల్లా. Ph: 9666901444, 9014705777.

Hyd. కి 40 KMS, కరీంనగర్ మేడ్చల్ హైవే మధ్యలో వంటిమామిడికి 8 KMS 30' రోడ్ శాకారంలో 11 ఎకరాల భూమి అమ్మబడును. (9 ఎ. నాల భూమి, 2 ఎ. నాల Agri భూమి) సతీష్‌రావు. సెల్: 99490 28838.

PLOT FOR SALE

BALAPUR

Balapur 400 Feet RCI Road near Edify School HMDA Approved Plots for Sale. Bank Loan Available. Ph: 9849040000, 9849558822.

HMDA Approved Fully Developed Residential Plots @ Badangpet Opp. New Muncipal Office, Library, Airport to TCS Road near Int. Schools, Colleges. 9666148089, 9581213344.

BHEL

Ameenpur 267 Sq.Yds (2 Plots) for Sale at Janmabhoomi Sairam Enclave Phase-II. Contact: 9014766805, 9246506595.

Ameenpur- Janachaitanya HUDA Layout, SaiAmbica & Sai Rajeshwari: 200 yds E/F, Loan Available. Ph: 9291524148, 9676318357

DILSUKHNAGAR

DSNR P&T Colony Kodandaram Nagar 363 Sq.Yds 60x55 Clear Title Plot for Sale. Contact ✆ 9848686658, 8888877346

ECIL

Near ORR Exit No.8, Keesara inside & outside Dammaiguda & Nagaram GHMC Limits Open Plots 100, 125, 150, 175, 200, 250, 300 Sq.Yds @ 20K to 35K in Gated Community. HMDA Venture with Club House with all Developments ✆ 7286061111, 9100886668, 9100995559.

Open plot 80 sq yds S/F (15x50) in Kowkur @ Venkusa Estates gated community- HMDA layout for sale. Ph: 9866503601

ECIL, Kapra Subhash Chandra Nagar 333 Sq.Yds, E/F 65,000/- Fixed per Sq. Yard. No Brokers only genuine Buyers. Ph: 9885975666.

GHATKESAR

Pinewoods: Open Plots @ Aushapur near Ghatkesar! Last 8 Plots left! Gated Community with Excellent Amenities & Club house. Rates @ Rs. 13,000/- Sqyd. HMDA Approved. Call: 7677120120.

వరంగల్ హైవే బీబీనగర్ AIIMS స్వర్ణగిరి టెంపుల్ దగ్గరలో 8 రకాల పండ్ల మొక్కలతో ఫామ్ ల్యాండ్ కలదు. T.S. పాస్ బుక్ ఇవ్వబడును. 9000242796.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీ నగర్ టౌన్, AIMS అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే|| క|| ఆల్ డె|| స్పాట్ రిజి||. బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9989032598.

HAYATHNAGAR

Vijayawada Highway Facing Projects HMDA & DTCP RERA Villa Projects Highway Commercial Plots Avlble. Cont: 9989754992.

KUKATPALLY

342 Sq.Yds 1.8 Lakhs per Sq.Yd. Behind Traffic Police Station & Metro Cash 'n' Carry, Kukatpally. Brokers excuse. ✆ 9985427122, 9845333298.

PLOT FOR SALE
VIVEKANANDA NAGAR COLONY, KUKATPALLY
Adjacent 1 Acre Vinayak park
150 Sq. YARD'S, 30x45 FEET
EAST & WEST Facing Roads
Ph: 90141 35437
TIMINGS: 10am to 7pm only

L.B.NAGAR

200 Square Yards, East LRS full paid. Ravendra Colony, Nagole, 1 KM from Lucky Restaurant. Ph: 9848955015.

MAHESHWARAM

200 Sq.Yards E/F R1 Zone DTCP Final Approved Layout Plot for Sale. Total Amount Rs. 16,00,000/- Lakhs. ✆ 6302646055.

MEDCHAL

Commercial Plots for Sale. Opposite Modi Builders @ Aliabad (V), Shameerpet (M), 3000 Sq.Yds, DTCP Final Approved & HMDA Plots @ Turkapally. Ph: 9966099764.

Medchal, Green Meadows, Highway Facing Approved Villa Plots with all Development at just 13,500 per Yd. ✆ 9704145679.

MOINABAD

APPA Junction @ Moinabad 20 minutes drive from Gachibowli Farm Lands 418, 565, 1000, 1210 SqYds with 6 years old Mango Trees. Ph: 9000053259

MOKILA

Mokila 150 feet Road Facing Farm Plots with Club House member ship Nearby Villa Projects. Contact: 8143539073

మోకిల 150 ft Rd Face లో 15 K లో farm Plots కలవు with Club House, All aminities. Ph: 9014049781

NIZAMPET

Bachupally Simhapuri- 200/ 400 Yds Aeronagar- 250/ 500 Yds IDPL- 250/ 480 Yds Lahari- 267/ 500 Yds GPR- 400/ 560 Yds. 6301829066.

PATANCHERU

HMDA Villa Plot for Sale @ Patancheru admeasuring 200 Sq.yds. Ready for Construction. 2 Mins from ORR. Ph: 8897301021

కంది మండలం ఆరుట్ల గ్రామ పరిధిలో 40 Ft-Rd- ఫేసింగ్ 1815 గ|| ఫామ్ ప్లాట్ అమ్మకం మార్కెట్ వాల్యూ 10K అతితక్కువ ధరకే కలదు. Ph: 9494509834

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం రుద్రారం గ్రామం 6 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. # 8121025389.

SANGAREDDY

Sadashivpet owner Plots (DTCP) for Sale. opp to MRF, National- H/W Face. 18,800 (N). Owner going abroad. Ph: 7569488372

Sadasivapet. Mumbai H/way DTCP & RERA. full. Dev. Gated community. Bank Loan. Rs: 9499/-, Spot Reg. Ph: 9951685471. 6281244462

SECUNDERABAD

Plot for Sale. East Facing Balamrai, Mahendra Hills, Secunderabad. Phone ✆ 9701482985.

SHADNAGAR

Launching & Dussera Offer: Buy 242 Sq.Yds Farm Plot get Free 1 BHK Farm House 6999/- per Sq.Yd. Shadnagar nr. RRR ✆ 9676606974.

Kothur, Golden Habitat, HMDA Approved Villa Plots in Kothur Nr. to Microsoft & other Development. Ltd Period Offer. Call: 9000241333.

TLR Ventures DTCP Approved with LP. No: 09/2024, Villa Plots @ Shadnagar beside Bangalore Highway, Bank Loan. 9000053259

దసరా స్పెషల్ ఆఫర్ షాద్‌నగర్ @ కేశంపేట్ టౌన్‌లో DTCP & RERA కలిగిన వెంచర్‌లో 150 గజాలు 16 లక్షలు ఆఫర్ ప్రైస్ 13 లక్షలు. డైరెక్ట్ కంపెనీ. Ph: 9949695027

SRISAILAM HIGHWAY

DTCP Villa Plot for Sale in Fortune Butterfly City Kadthal 500 syd in Clouds Park & TimesII Call: ✆ 9618029141

Villa Plots @ Meerkhanpet, Nr. Amazon Data Center, AI & Future City, Srisailam H/W, Spot Regt. Bank loan. Ph: 8886200526

Invest 1 Cr & Take 1.5 Cr worth 1000 Sq.Yds. Villa Plots (Already Developed LL Share) @ Kadthal- Srisailam H/W Nr. Future City. Raja: 9966744544.

శిల్పారామవ రియల్ట్ కార్పొరేషన్ పెద్ద కందుకూరు, హైదరాబాద్ అప్రూవ్డ్ లేఅవుట్ నందు 500 గజాల ప్లాటు అమ్మబడును. రూ. 22,000/-. Ph: 8526529999, 7794900000.

Plots @ Fourth City
కందుకూరు టౌన్‌లో హైవే ప్రక్కన ఇళ్ళ మధ్య HMDA వెంచర్‌లో ప్రీమియం ప్లాట్స్. బ్యాంక్ లోన్
కందుకూరు దగ్గర 70 acr ఫాం ల్యాండ్ ప్రాజెక్ట్‌లో రిసార్ట్ సౌకర్యంతో లగ్జరీ ప్లాట్స్ కలవు. గజం: 8000/-
9885552209

FARM PLOTS
ఫామ్ ప్లాట్స్, శ్రీశైలం రోడ్, మహేశ్వరం మరియు కందుకూరు
Size: 242, 484 sqyds,
క్లబ్ హౌస్ & ప్లాంటేషన్, గేటెడ్ కమ్యూనిటీ, ఫ్రీ మెయింటనెన్స్
9676171633

SHAMSHABAD

హైదరాబాద్ బెంగళూరు హైవే రాజాపూర్ పోలేపల్లి సెజ్‌లో 1500 స్క్వేర్ యార్డ్స్ ఓపెన్ ప్లాట్స్ అమ్మకం contact: Ph: 7675012057

SHANKARPALLI

HMDA VILLA PLOT @ SANKARAPALLY TOWN
SARK GREEN TOWN HOMES
HMDA Final Approved
220 Sq.yds
PLOT FOR SALE
Suitable for Ready to Villa Construction
Rs: 28000/- per sq yd
✆8374988887

UPPAL

Uppal- Medipally, Satyanarayanapuram, Road No: 12, West Facing, 320 Sq.yds Plot For Sale. LRS Approved. Ph: 9440215640

YADAGIRIGUTTA

వరంగల్ హైవేకి అతి దగ్గరలో, RRR కి చేరువలో DTCP అప్రూవ్డ్ లేఔట్. దసరా, దీపావళి ఆఫర్ గ॥కే. 4999/-. లక్కీ డ్రాలో ప్లాట్ గెలుచుకోండి. ఆలేరు. Ph: 8106826332

GENERAL

తెల్లాపూర్, మైహోమ్ సాముక్, వజ్రం ఫ్లైరెంజ్ అపార్ట్‌మెంట్స్‌కి, మంతన ఇంటర్నేషనల్ హైస్కూల్‌కి ఆనుకొని 75 గజాల కమర్షియల్ స్థలం అమ్మబడును. ఫోన్: 9885286593.

PLOTS FOR SALE
Sagar Highway Facing
@ IBRAHIMPATNAM
HMDA LP No. 156/2022
SAMRUDDHI DEVELOPERS
Ph: 9000375375

COMMERCIAL SPACE FOR SALE

Commercial Shop Available for Sale on as is where is basis in Engineer Syndicate, RP Road, Kingsway, Secunderabad. Admeasuring (SBA- 402 Sq.Ft.) Contact No: 9246309425.

Kokapet Grade-A Commercial Office Space for Sale. Rs. 85 Lakhs High Rental Value. Contact: 7330730038.

Hostel Building For Sale
at KPHB
Monthly Rent Getting 5 Lakhs
14034 Sft N/W Corner
Ph: 733 700 2702

LEASE

ఎకరం (1.10) గుంటలు కాంపౌండ్, కరెంటు కలిగిన ఓపెన్ ల్యాండు లీజుకు ఇవ్వబడును. దమ్మాయిగూడ చౌరస్తా దగ్గర, చెరువు వెనకాల. Ph: 9348212354.

LEASE/ RENT

LB.Nagar 'X' Roads towards Sagar Ring Road 200' Main Road & 30' Backside Road, G+4 Floors, 14000Sft With Cellar, new Complete building, OC received & Ready to occupy. Ph: 9391428899, 9059415299

PROPERTY FOR SALE

Gachibowli- 200 yds @8cr, Rent: 4L, 1300 yds Sq.yd @ 1.30L, Comm Building @ 20cr Rent: 10L & 300, 500, 1000 yds. Ph: 9100587259

LAND REQUIRED

A premium International School Req. min. 2-6 Acres Land with/ without Building for 30 yrs. Lease Nr. Kompally, Attapur- Shamshabad Rd., Gandipet, Narsingi- Kollur-Mokila- Nalagandla-Patancheru & Hayatnagar. Ph: 9848017745

భూమి కావలెను, ఆయిల్ పామ్ సాగు కోసం రైతు సొసైటీకి 10 నుండి 50 ఎకరాలు ఖరీదుకు భూమి కావలెను. ధర ఎకరం 10 లక్షల లోపు. సంప్రదించండి: 9440522536, 7013226716.

TO LET

Darga Husain Shahwali, Nr Western Plaza, 2BHK, W/F, Total-10 Flats, 2nd, 4th & 5th Flrs, 1000sft on Rent. Ph: 9030826557, 8897473185

COMMERCIAL

For Rent: Commercial Building of 12000 Sft (P+ 5 Floors) Situated At Gaddiannaram (750 mts from Dilsukhnagar Metro) Suitable for Educational Institutions, Health Care Services, Quick Commerce Facilities etc. Phone: 9542981138, 9849911712

KPHB Cly, Ph-VI Opp.Pickn Buy Stores Comm Space, 2nd & 5th Flr, each 2125 Sft, for IT/Banks/Clinics/Gym etc. Ph: 9963643586.

Shed For Lease- 15000 Sft @ Gowlidoddi, Gachibowli Warehouse/ Service Center Contact: 9765134567/ 8179007077

Prime Fully Furnished Commercial Office Space approx 1.5 Lacs Sq.Ft. for Sub Lease. Ideal for Telecom, Hardware R&D, Training and Related Facilities @ Campus location near Shamshabad, Hardware Park, Hyderabad. Key Features like State- of- the- Art Amenities, 24/7 Power backup, Well- Equipped Meeting Rooms and Work Stations, Cafeteria, Security and Parking facilities Etc. are in place. WhatsApp No: 9506424744.

Commercial Space Rent, beside Nexa Showroom Bowenpally- Balanagar Road, RAMP Facility Avbl, G+1, 5000 Sft (Parking Avabl). Ph: 9000556688.

Shops And Godown For Rent At Hitension Wire Road, Sainikpuri. Shop-250 Sft, Each Godown-1000 Sft. Ph: 7901691311

Commercial Space 1300 Sft, 2nd Floor, Opp: Muthoot Finance, NGO's Colony, Min. Road, Vanasthalipuram. ✆ 8497972190.

Commercial Space (Two Rooms) available in First Floor at Block No.4, B.N. Reddy Nagar, Cherlapally, Kapra ✆ 8099065704.

WANTED

Wanted Land & Building for Lease/ Rent for School in and around Ameerpet. 12,000 Sq.Ft to 20,000 Sq.Ft. Ph/WhatsApp: 9100774129.

నిలిచిన సరఫరా.. ప్రయాణికుల హైరానా

● రైళ్లకు నీటిని ఇవ్వలేని స్థితిలో రైల్వే



రైలు బోగీలో నీరు నింపుతున్న సిబ్బంది (పాత చిత్రం)

కాచిగూడ: కాచిగూడ రైల్వే స్టేషన్‌కు జలమండలి నీటిసరఫరా నిలిచిపోవడంతో నెలరోజులుగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోజువారీ రైళ్లతోపాటు దసరా స్పెషల్స్‌కూ నీళ్లివ్వలేని పరిస్థితి. స్టేషన్‌కు వచ్చేవారి నీటి అవసరాలూ తీర్చలేని దుస్థితి ఏర్పడింది. నగరంతోపాటు దక్షిణాది రాష్ట్రాలు కర్ణాటక, తమిళనాడు, కేరళ, గోవా నుంచి పలు రైళ్లు ఉత్తరాది రాష్ట్రాలు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, దిల్లీకి రాకపోకలు సాగిస్తాయి. ప్రయాణికులకు అవసరమైన నీటిని కాచిగూడ స్టేషన్‌లో ట్యాంకుల్లో నింపుతారు. ఈమేరకు నీటిని జలమండలి నుంచి కొనుగోలు చేసి నెలకు రూ.లక్షల్లో బిల్లు చెల్లిస్తున్నారు. స్టేషన్ అవసరాలు, రైళ్లకు రోజుకు 9లక్షల లీటర్లు అవసరం కాగా సెప్టెంబర్ మొదటి వారం నుంచి జలమండలి 3 లక్షల లీటర్ల నీటినే సరఫరా చేస్తోంది.

రోజువారీ రైళ్లు	:	100
ప్రయాణికులు	:	40 వేలు
నీటిని అందిస్తున్నవి	:	80
మొత్తం రైళ్లకు నీరు అవసరం	:	9 లక్షల లీటర్లు
ప్రస్తుతం జలమండలి ఇస్తున్నది	:	3 లక్షల లీటర్లు
ఒక్కో రైలుకు సగటున	:	11,250 లీటర్లు
జలమండలికి నెలవారీ బిల్లు	:	రూ. 45 లక్షలు

ఒప్పందానికి మించి...

– కృష్ణ, జలమండలి, డీజీఎం

రోజుకు ఆరు లక్షల లీటర్ల నీటిని సరఫరా చేయాలని రైల్వేతో ఒప్పందం ఉంది. అంతకుమించి నీటిని సరఫరా చేస్తున్నాం. నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు.

నెల రోజులుగా ఇబ్బందులు

– భాస్కర్, ఐఓడబ్ల్యూ, కాచిగూడ స్టేషన్

నెల రోజులుగా నీటి సరఫరాలో ఇబ్బందులను సృష్టిస్తున్నారు. 9 లక్షల లీటర్ల డిమాండ్ ఉంటే.. 3 లక్షల లీటర్లు మాత్రమే ఇచ్చారు. దీంతో రైళ్లకు, స్టేషన్‌కు నీటిని ఇవ్వలేకపోతున్నాం.

తెలంగాణ కళలు వర్ధిల్లాలి



కళాకారులను సత్కరిస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రేలంగి నరసింహారావు, శ్రీనివాసరావు తదితరులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: తెలంగాణ సంస్కృతి, కళలు వర్ధిల్లాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని అలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియంలో ఏడుకొండలు ఆధ్వర్యంలో సెవన్ హిల్స్ దసరా పురస్కారాలు, సినీ గీతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న రామకృష్ణరావు, వెంకటేష్, విజయ్‌కుమార్, వంశీ, శోభారాణి, కృష్ణయాదవ్, డాని, సత్యనారాయణ, ప్రసాద్‌రావు, గాయకులు అరుణ, శాలిని, ఆనంద లక్ష్మీ, హరిచందన, దేవేందర్‌గౌడ్, నరేష్ గుప్తా, శ్రీధర్ గుప్తాలకు దసరా పురస్కారాలను ప్రదానం చేశారు. సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, తెలంగాణ రాష్ట్ర శెట్టి బలిజ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు పాల్గొన్నారు.

'రేవంత్‌తో కాదు.. చంద్రబాబుతో కొట్లాడు'

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేశాడంటూ మందకృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాదిగ సంఘాల జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డా.పిడమర్తి రవి పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీలో కూటమికి మద్దతు ఇచ్చిన మందకృష్ణ ఆ కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబును వర్గీకరణపై ప్రశ్నించాలే తప్ప తెలంగాణ సీఎంను కాదన్నారు. శుక్రవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ మాదిగల మీద ప్రేమతో సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్‌కమిటీ వేసి త్వరగా వర్గీకరణ చేయాలని చూస్తున్న సీఎంను విమర్శించడమంటే ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడమేనన్నారు. ఈ నెల 15న ఉద్యమ కార్యాచరణకు పిలుపునివ్వటం ముఖ్యమంత్రిని ఇబ్బంది పెట్టడానికేనన్నారు. దళిత బహుజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గజ్జల మల్లికార్జున్, అంబేడ్కర్ సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు రాములు మాట్లాడారు.

చదరంగం పోటీలకు ఎంపికైన కవలలు



అమయ, అనయలతో సందీప్‌నాయుడు, చైతన్య తదితరులు

జూబ్లీహిల్స్: సెర్బియాలో ఈ నెల 19న జరిగే యూరోపియన్ చదరంగం పోటీలకు జూబ్లీహిల్స్‌లోని ఏకాగ్ర చెస్ అకాడమీకి చెందిన సూపర్ ట్విన్స్ ఎంపికయ్యారు. జూబ్లీహిల్స్‌లోని అకాడమీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్య మాట్లాడుతూ ప్రపంచ ర్యాంకర్లుగా గుర్తింపు పొందిన అమయ అగర్వాల్, అనయ్ అగర్వాల్ ఈ పోటీలకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో తమ సత్తాను చాటుకున్నారని చెప్పారు. పనాషా అగర్వాల్, కోచ్ భరత్, షీతల్ తదితరులు పాల్గొన్నారు.

మోసగించిన అధికారిని తొలగించాలని డిమాండ్

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ప్రభుత్వాన్నే మోసగించిన వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్‌కుమార్‌ను వెంటనే సర్వీస్ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఏకంగా ఉద్యోగుల సర్వీస్ పుస్తకంలోనే తన పుట్టిన ఏడాదిని ఐదేళ్లు పెంచుకున్న ఘనుడని ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ సచివాలయంలో ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీని అయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు

సౌరవిద్యుత్తు ఉత్పత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

బోరబండ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సౌరవిద్యుత్తు ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని తెలంగాణ సోలార్ ఓపెన్ యాక్సెస్ డెవలపర్స్ అసోసియేషన్ (టీఎస్ఓడీఏ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఎర్రగడ్డ ప్రాంతంలోని తెలంగాణ విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) కార్యాలయంలో ఛైర్మన్ టి.రంగారావు, ఆర్థిక విభాగం సభ్యుడు కృష్ణయ్య, సాంకేతిక విభాగం సభ్యుడు మనోహర్‌రాజును శుక్రవారం కలిసి ఈ మేరకు వినతిపత్రాలను సమర్పించారు. తాము ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఫోర్‌కాస్టింగ్, డీవియేషన్ ఛార్జీలను మాఫీ చేయాలని కోరారు.

అనుచితంగా ప్రవర్తించిన 200 మందికి జరిమానా, జైలు

నారాయణగూడ: పదకొండు రోజుల గణేశ ఉత్సవాల సమయంలో ఖైరతాబాద్ బడా గణేశ్, ఇతర రద్దీ ప్రదేశాల్లో మహిళలకు తగిన రక్షణ కల్పించడానికి షీటీమ్‌లు చురుగ్గా పని చేశాయి. ఈ సందర్భంగా వినాయకుడిని దర్శించుకోవడానికి మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తుండగా 996 మందిని పట్టుకున్నారు. వీరిలో రెండు వందల మందిని న్యాయస్థానం ముందు హాజరుపర్చారు. వారిని దోషులుగా నిర్ధారిస్తూ.. న్యాయమూర్తి బీఎన్ఎస్ 292, 70 (సి),హైదరాబాద్ సిటీ పోలీసు యాక్ట్ ప్రకారం ఒకొక్కరికీ రూ.1,050 జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్షను విధించారని పోలీసులు తెలిపారు.

తెలుగు అకాడమి వద్ద గోడపత్రికల కలకలం

నారాయణగూడ: 'నిరుద్యోగులకు గమనిక: టీజీపీఎస్సీ నిర్వహిస్తున్న పోటీ పరీక్షలకు ప్రామాణికం కాని తెలుగు అకాడమి పుస్తకాలు కొనకండి. చదవకండి' అనే నినాదంతో ముద్రించిన గోడపత్రికలు హైదర్‌గూడలోని తెలుగు అకాడమి వద్ద వెలిశాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెలుగు అకాడమి పుస్తకాలు పోటీ పరీక్షలకు ప్రామాణికం కాదని న్యాయస్థానానికి చెప్పిన నేపథ్యంలో ఇవి స్థానికంగా కలకలం రేపాయి. అకాడమి ముందున్న ఓ టిఫిన్ సెంటర్ కౌంటర్‌కు, అక్కడి గోడలు, పరిసరాల్లో గుర్తు తెలియని వ్యక్తులు వీటిని అతికించారు. సమాచారం అందుకున్న నారాయణగూడ ఎస్సై షేక్ షఫీ వెంటనే తమ సిబ్బందిని పంపి జీహెచ్ఎంసీ మహిళా కార్మికులను పిలిపించి వాటిని తొలగించారు.

యశోదా ఆసుపత్రిలో మాజీ మంత్రి అనుచరుల హంగామా

ఆసుపత్రి అద్దాలు, భద్రతా సిబ్బందిపై దాడి

సోమాజిగూడ, న్యూస్‌టుడే: యశోదా ఆసుపత్రి భద్రతా సిబ్బంది, ఉద్యోగులపై మాజీ మంత్రి అనుచరులు దాడి చేసి, ఆసుపత్రి అద్దాలు ధ్వంసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమాజిగూడలోని ఆసుపత్రిలో గురువారం యూట్యూబర్ చిలుక ప్రవీణ్‌ను పరామర్శించడానికి భారాస నేత, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అనుచరులతో కలిసి వెళ్లారు. ప్రవీణ్ చెప్పే విషయాలను వీడియో చిత్రీకరించడానికి అనుచరులు ప్రయత్నించారు. దీనిపై ఆసుపత్రి భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో వీడియో తీయవద్దని అనుచరులను వారించడంతో మాటామాట పెరిగి దాడులు చేసుకునే వరకు వెళ్లింది. మాజీ మంత్రి అదుపు చేసే ప్రయత్నం చేసినా అనుచరులు ఆవేశంతో దాడులకు పాల్పడ్డారు. అక్కడ ఉన్న సిబ్బంది, రోగులు భయపడిపోయారు. ఈ దృశ్యాలన్నీ సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.



రామాలయంలో లాకర్ గది ప్రారంభం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లిలోని రామాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన లాకర్ గది, గర్భగుడి ఇత్తడి తొడుగును శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ ప్రారంభించారు. ఆలయంలో దీపాలంకరణ మంటపం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఆస్ట్రేలియాకు చెందిన మంత్రులు రిచర్డ్ రియార్డన్, బ్రాండ్‌బుట్టిన్ ఆలయాన్ని సందర్శించగా వారిని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రాధాకృష్ణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి

లోక్ అదాలత్‌లో కేపీహెచ్‌బీ ఠాణా టాప్

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: సెప్టెంబర్ నెలలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో బాలానగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ ఠాణా ప్రథమ స్థానంలో నిలిచింది. 2016-2024 మధ్యకాలంలోని 153 కేసులను పరిష్కరించారు. 2016-2020 మధ్యకాలంలోని 34 కేసులు పరిష్కారమయ్యాయి. దీంట్లో రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, కుటుంబ పంచాయితీలే ఎక్కువ. పోలీసులు ఇరు వర్గాలను పిలిపించి రాజీ చేయించి జరిమానా కట్టించారు. జూన్ మాసంలో జరిగిన లోక్ అదాలత్‌లో సైతం కేపీహెచ్‌బీ పోలీసులు 135 కేసులు పరిష్కరించి ప్రథమ స్థానంలో నిలిచారు. వరసగా ప్రథమ స్థానంలో నిలవడంతో బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు ఠాణా ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వరరావు, డీఐ మధుసూదన్, సిబ్బందిని అభినందించారు.

వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి: జడ్సీ

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: రోడ్లపై పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని జడ్సీ అపూర్వచౌహాన్ అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో పారిశుద్ధ్య అధికారులు, రాంకీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యర్థాల తరలింపు కూడా కొనసాగాలన్నారు. సమావేశంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ జోన్ డీసీ ఉదయ్, ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి, సహాయ వైద్యాధికారికి కార్తీక్, డీఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జోన్ ఇన్‌ఛార్జి ఏసీపీలుగా అదనపు బాధ్యతలు

మూసాపేట, కుత్బుల్లాపూర్ సర్కిళ్ల ఏసీపీలు మల్లేశం, సురేందర్‌రెడ్డికి కూకట్‌పల్లి జోన్ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం జడ్సీ అపూర్వచౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న ఏసీపీలు పదవి విరమణ పొందడం.. వారి స్థానంలో కొత్తవారిని నియమించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

అభ్యంతరాలుంటే చెప్పండి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గం ఓటరు జాబితా సవరణలో భాగంగా అభ్యంతరాలుంటే చెప్పాలని మూసాపేట సర్కిల్ డీసీ రమేశ్ సూచించారు. శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాబితా సవరణ, ఇటీవల జరిగిన సర్వే తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ నెలాఖరుకు ఓటరు జాబితా ముసాయిదా విడుదల చేస్తామని చెప్పారు.

పూలు పేర్చి.. గౌరమ్మను కొలిచి..

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: బతుకమ్మ సంబరాలు ఘనంగా సాగుతున్నాయి. జేఎన్‌టీయూలో ఎన్‌ఎస్‌ఎస్, వర్సిటీ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలను రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థినులు దాండియాతో అలరించారు. ఐదో రోజు కూకట్‌పల్లి గ్రామం హనుమాన్ దేవాలయం వద్ద మహిళలు సామూహికంగా ఆడి, పాడి సందడి చేశారు. దేవిస్థానా హోమ్స్‌లో చిన్నవాటితో పాటు పెద్ద, పెద్ద బతుకమ్మలతో సందడి చేశారు.



కూకట్‌పల్లి దేవిస్థానా హోమ్స్‌లో బతుకమ్మలతో మహిళా బృందం

కూకట్‌పల్లి, మూసాపేట, కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో దేవీశరన్నవరాత్రి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం రెండోరోజు ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సామూహిక కుంకుమార్చన, అభిషేకం, హోమం తదితర పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.



హనుమాన్ దేవాలయం వద్ద మహిళలు



జేఎన్‌టీయూలో అమ్మాయిల సందడి



హనుమాన్ దేవాలయం వద్ద

దసరాకు ప్రత్యేక బస్సులు

మూసాపేట: దసరా సందర్భంగా ఈనెల 5 నుంచి 12 వరకు డివిజన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుతున్నట్లు ఆర్టీసీ సనత్‌నగర్ డిప్యూటీ ఆర్ఎంఒ ఆర్. కవిత ఓ ప్రకటనలో తెలిపారు. జగద్గిరిగుట్ట నుంచి వరంగల్‌కు వరకు తెల్లవారుజామున 4.30 నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రతీ గంటకో సర్వీసు బయలుదేరుతుందన్నారు. కేపీహెచ్‌బీకాలనీ నుంచి ఏపీలోని ప్రధాన పట్టణాలకు సైతం రద్దీకి అనుగుణంగా సర్వీసులు నడుస్తాయన్నారు. అంతేగాకుండా 15 మందికిపైగా ప్రయాణికులు ప్రయాణం చేయాల్సి వస్తే సమీప డిపో అధికారులను సంప్రదిస్తే ప్రత్యేక సర్వీసును వారున్న చోటకే పంపిస్తామన్నారు.



స్వర్ణగిరి శ్రీవేంకటేశ్వరస్వామిపై గీతం

భువనగిరి, న్యూస్‌టుడే: భువనగిరి శివారులోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారిపై రాయారావు విశ్వేశ్వరరావు పాటరాసి స్వరకల్పన చేసి స్వామివారికి శుక్రవారం అంకితం చేశారు. ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ మానేపల్లి రామారావు ముఖ్య అతిథిగా హాజరై ఆడియోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హాస్య బ్రహ్మ డాక్టర్ శంకర్‌నారాయణ పాల్గొన్నారు.



సౌత్‌జోన్ కబడ్డీ జట్టు ఎంపిక

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం సౌత్‌జోన్ కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించారు. మొత్తం వివిధ కళాశాల నుంచి 300 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేశారు. ఎంపికైన జట్టు ఈనెల 30 నుంచి నవంబర్ 3 వరకు చెన్నైలో జరిగే సౌత్‌జోన్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ క్రీడా కార్యదర్శి దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్, అధ్యాపకుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వీపు తోమాలని అరిచిన భర్త తల పగులకొట్టిన భార్య

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: భర్తపై క్షణికావేశంలో భార్య దాడి చేసిన ఘటన కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సుమన్ వివరాల ప్రకారం.. నల్గొండకు చెందిన శివ గుత్తేదారు. భార్య, పిల్లలతో కేపీహెచ్‌బీ మూడో రోడ్డులో ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం శివ స్నానం చేసే సమయంలో వీపు తోమాలని భార్యపై గట్టిగా కేకలు పెట్టాడు. చుట్టుపక్కల వారు వింటే బాగుంటుందా అని ఆమె క్షణికావేశంలో చేతికందిన రాయితో భర్త తలపై కొట్టడంతో రక్తస్రావం అయ్యింది. ఆనక రక్తం కారడం చూసి బోరున ఏడ్చింది. దీనిపై శివ పోలీసులకు ఫిర్యాదు చేసి కొన్ని రోజులు ఉండొస్తానని సొంతూరుకు వెళ్లిపోయాడు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: అమీన్‌పూర్ పురపాలక పట్టణ పరిధిలోని విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ కింద పేర్కొన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. ● కేజీఆర్, సాయి విల్లాస్, గ్రీన్ విల్లాస్, ఆర్ఆర్ ఓమ్స్, ఎస్ఎస్ ఓమ్స్, భరత్ నగర్ అండ్ సురక్ష హాబిటేట్, సాయిరాం నగర్, నరేంద్రనగర్ కాలనీ, నవ్య లేక్, సహస్రనామ బీహెచ్ఈఎల్, పీఎస్ఆర్ కాలనీ, సాయి అంబికా కాలనీ, రాజరాజేశ్వరి, శాంతి శ్రీనగర్, ఐలాపూర్ తండా, భూదాన్ లక్ష్మి హోమ్స్, ఓడిఎఫ్ కాలనీ, లక్ష్మీహోమ్స్, సాయి కృప కాలనీ, బంధంకొమ్ము గ్రామం, శ్రీదాంహిల్స్, గ్రీన్ విల్లాస్, కృష్ణ బృందావన్, టీచర్స్ కాలనీ, నారాయణరెడ్డి కాలనీ, వీరారెడ్డి కాలనీ, ఎన్ బీ ఆర్ ఎంక్లేవ్, శివసాయి నగర్, భ్రమరాంబిక ఎన్‌క్లేవ్, ప్రశాంత్‌నగర్, అమీన్‌పూర్ గ్రామం, సాయి రాజేశ్వరి, చక్రపురి, శ్రీవాణి నగర్, సబ్ వే హోమ్స్, ఎంపైర్ మిడోస్, సాయి అంబికా కాలనీలు.

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

భాగ్యనగర్‌కాలనీ, ఆల్విన్ కాలనీ, న్యూస్‌టుడే: హైదర్‌నగర్ డివిజన్ పరిధి హెచ్ ఎంటీహిల్స్, రాంనరేశ్‌నగర్‌లో సీసీ రోడ్ల పనులకు శుక్రవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. రూ.75.50 లక్షల వ్యయంతో ఏర్పాటుచేయనున్న పనులో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రామ్ నరేష్ నగర్‌లో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

శేరిలింగంపల్లి: 8008573411 మాదాపూర్: 8008573414
మియాపూర్- 7569067467 ఆల్విన్‌కాలనీ -9154945201
రాయదుర్గం - 9848990352,
పటాన్‌చెరు(రూ) - 8008573228
చందానగర్ - 8008555322

పటాన్‌చెరు, చందానగర్, శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే:

? అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధి పటేల్‌గూడ గ్రామం పటాన్‌చెరు శివారు ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్లలో తెచ్చిన వ్యర్థాలు పడేస్తున్నారు. దీనిపై నిఘా ఉంచి అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి.
– గంగాధర్, పటేల్‌గూడ

✓ వ్యర్థాలు తొలగించడం నిత్య ప్రక్రియగా మారింది. సామాజిక స్పృహ లేకుండా వ్యర్థాలు రోడ్లపై పారబోయడం మంచి పద్ధతి కాదు. ఇకనుంచి కఠినంగానే వ్యవహరిస్తాం.
– జ్యోతిరెడ్డి, మున్సిపల్ కమిషనర్, అమీన్‌పూర్

? చందానగర్ కర్రీ పాయింట్స్ ఉన్న వీధిలో మురుగు పొంగిపొర్లుతోంది. – శ్రీనివాస్, వ్యాపారి చందానగర్

✓ సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం.
– రహీమ్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్, జలమండలి విభాగం

? చందానగర్ సర్కిల్ పరిధిలోని జూబ్లీ గార్డెన్స్ రోడ్ నం.3 పూర్తిగా దెబ్బతింది. పలుమార్లు అధికారులకు తెలియజేసినా చర్యలు తీసుకోలేదు. –శ్రీనివాసరావు. రోడ్ నం.3, జూబ్లీ గార్డెన్స్

✓ నిధుల సమస్యతో కొన్ని పనులు ఆగాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలో పలు పనులు పూర్తి చేశాం. మిగిలినవి పూర్తి చేస్తాం.
–ప్రశాంత్, ఏఈ, చందానగర్ సర్కిల్

? శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గోపి నగర్ ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. -మాధురి, గోపీనగర్

✓ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చి మరమ్మతులు చేయిస్తాం.
–మల్లికార్జున్, ఈ ఈ, ఎలక్ట్రికల్, శేరిలింగంపల్లి జోన్

పది నిమిషాలకోటి..

అయినా విముఖత

ఐటీ కారిడార్‌లో ఏసీ బస్సులపై అనాసక్తి

ఈనాడు, హైదరాబాద్: ఐటీ కారిడార్‌కు వేర్వేరు మార్గాల్లో గ్రేటర్ ఆర్టీసీ 350 బస్సులను నడుపుతోంది. అందులో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులే అధికం. మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చాక పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులు, ఇతర ప్రయాణికుల సౌకర్యార్థం 23 ఏసీ బస్సులను ప్రారంభించింది. అయితే ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులతో పోల్చితే ఏసీ బస్సులను ఉద్యోగులు వినియోగించుకోవడం లేదు.



క్షేత్ర స్థాయి పరిశీలన.. ఐటీ కారిడార్ మార్గంలో ఏసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ పెంచడాన్ని సవాల్‌గా తీసుకున్న అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారు. ఏసీ బస్సులు తిరుగుతున్న మార్గాల్లో ప్రయాణికుల బస్సుల ఎంపిక, వారు కోరుకుంటున్న సౌకర్యాలు తదితర అంశాలను విశ్లేషిస్తున్నారు. ఉద్యోగుల పనివేళలు, ఆ సమయానికి ఉన్న బస్సులు, ఆయా మార్గాల్లో ప్రత్యామ్నాయాల రవాణా సదుపాయాలతో పోటీ తదితర అంశాల ఆధారంగా నివేదిక రూపొందించి మార్పులు చేర్పులు చేయనున్నారు. ప్రధానంగా క్యాబ్‌లు, ఆటో రిక్షాలు, మెట్రో, బైక్ రెంటల్ ఏజెన్సీల నుంచి ఆర్టీసీ గట్టి పోటీ ఎదుర్కొంటుంది.

ఆక్యుపెన్సీ ఇలా.. (శాతాల్లో..)

ఆర్డినరీ	: 100
ఏసీ బస్సులు	: 60

ఇ-మెట్రో ఛార్జీలతో పోల్చితే రూ.5-10 తేడాతో ప్రతి పది నిమిషాలకో బస్సు ఉన్నా ప్రయాణికులు ఆసక్తి చూపడం లేదు.

రాజకీయాల్లో పెరుగుతున్న సలహాదారులు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: రాజకీయాల్లో సలహాదారుల ప్రభావం పెరుగుతోందని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం ఇంఛార్జ్ కైలాష్ కున్ని కృష్ణ అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'భారత దేశంలో ఎన్నికల ప్రచారాలు-పెరుగుతున్న రాజకీయ సలహాదారుల పాత్ర' అనే అంశంపై హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాజకీయ సలహాదారులు వ్యూహాత్మకంగా వనరులు కేటాయించడం, ఉపన్యాస మెలకువలు, సిబ్బంది నిర్వహణ వంటివి చేపడుతుంటాయని చెప్పారు. కార్యక్రమంలో సమన్వయకర్త మయాంక్ మిశ్రా, సురేష్ కుమార్, విగ్నేష్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న అధ్యాపకుడు కైలాష్ కున్ని కృష్ణన్

డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ సేవలు అభినందనీయం

మియాపూర్, న్యూస్‌టుడే: డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ పేద విద్యార్థుల కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. మియాపూర్ గోకుల్ ఫ్లాట్స్ ప్రాంతంలోని కార్మికుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు తీసుకెళ్లేందుకు సొసైటీ దాతల సహకారంతో కొన్న స్కూల్ బస్సును ఆయన ప్రారంభించారు. డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకురాలు అరుణ, ముమ్మలనేని రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ అశోక్‌గౌడ్, ఉదయ్, దేవేందర్‌రెడ్డి, సురేష్ ఉన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం సమకూరింది. హైదరాబాద్ కొండాపూర్‌కి చెందిన ఎ.వరప్రసాద్ ఆ మొత్తాన్ని ఆలయ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం.. దాతను ప్రత్యేకంగా అభినందించి స్వామి వారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రం అందజేశారు.



వివేకానందనగర్‌కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధాన్యలక్ష్మిగా..



గచ్చిబౌలి జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని స్వామి ఆలయంలో..



చందానగర్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ సాయిబాబా దేవాలయంలో..



బీహెచ్ఈఎల్ కనకదుర్గమ్మ ఆలయంలో..



రామచంద్రాపురం డివిజన్ మల్లికార్జున్ నగర్‌లో ..



ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండ కనకదుర్గ ఆలయంలో..

నవరాత్రి ఉత్సవం.. అమ్మవారి వైభవం


ఆల్విన్ కాలనీ, చందానగర్, వివేకానందనగర్‌కాలనీ, రామచంద్రాపురం రూరల్, గచ్చిబౌలి, భెల్ (శేరిలింగంపల్లి), న్యూస్‌టుడే: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రెండోరోజు అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు కొనసాగాయి.



గచ్చిబౌలి ఇందిరానగర్ వద్ద విద్యుత్ స్తంభానికి కట్టిన కేబుల్ వైర్లు



జనార్ధనా హిల్స్ రోడ్ నం.1లో కుప్పలుగా వేలాడుతూ..



గచ్చిబౌలి వంతెన వద్ద హైటెన్షన్ స్తంభం లోపల కట్టలుగా వేసిన కేబుల్ తీగలు

కేబుళ్లు.. గుండెల్లో గుబులు

శేరిలింగంపల్లి పరిధిలో పలుప్రాంతాల్లో విద్యుత్, టెలిఫోన్ స్తంభాలకు కేబుల్ వైర్లు గుట్టలుగా వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. గతంలో కేబుళ్లలో రాపిడికి గురై అగ్నిప్రమాదాలు జరిగిన సంఘటనలున్నా.. వాటి నివారణకు అధికార యంత్రాంగం దృష్టి సారించడం లేదు. గాలిదుమారానికి నిత్యం తీగలు తెగిపడుతూ ఇబ్బందిగా మారిందని స్థానికులు, వాహనదారులు వాపోయారు.

గచ్చిబౌలి గుల్షన్‌కాలనీలో తెగి పడి పాదచారులకు ఇబ్బందిగా →



తమ్మిడికుంట ఆక్రమణపై ఫిర్యాదు

మాదాపూర్: ఖానామెట్‌లోని తమ్మిడికుంట చెరువులో ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించిన సినీనటుడు అక్కినేని నాగార్జునపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ జనం కోసం సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి శుక్రవారం మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెరువులో 3 ఎకరాల 30 గుంటల స్థలంలో అక్రమంగా ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించి రూ.కోట్లు సంపాదించిన నాగార్జునపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన నాగార్జునపై కేసు నమోదు చేయాలన్నారు. తమ్మిడికుంట పునరుద్ధరణకు అయ్యే ఖర్చు మొత్తం నాగార్జున నుంచి వసూలు చేయాలన్నారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఆడపిల్లలకు ఆత్మస్థైర్యమే ఆయుధం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఆడపిల్లలు ఆత్మస్థైర్యాన్ని ఆయుధంగా చేసుకోవాలని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో జరుగుతున్న రెండు తెలుగు రాష్ట్రాల సీబీఎస్ఈ క్లస్టర్-7 వాలీబాల్, కబడ్డీ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. రెండు రాష్ట్రాల్లోని 110 పాఠశాలల నుంచి 1,200 మందికి పైగా బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు మంత్రి అనిత చేతులమీదుగా బహుమతులు అందించారు. ప్రథమ, ద్వితీయ విజేతలుగా నిలిచిన జట్లు ఇవే..

కబడ్డీ అండర్-14: శ్రీప్రకాష్ విద్యానికేతన్ (పాయకరావుపేట, అనకాపల్లి జిల్లా), న్యూడైమెన్షన్ హైస్కూల్ (భువనగిరి, తెలంగాణా)

కబడ్డీ అండర్-17: హీల్ స్కూల్ (నరసింగపాలెం, కృష్ణాజిల్లా), నికేతన్ స్కూలు(కొండాపూర్, మేడ్చల్ జిల్లా)

కబడ్డీ అండర్-19: ప్రథమస్థానం హార్వెస్ట్ పబ్లిక్ స్కూలు (ఖమ్మం), ది హార్ట్‌ఫుల్ లెర్నింగు సెంటర్ (హైదరాబాదు).

వాలీబాల్ అండర్-14: సంఘమిత్ర స్కూలు (నిజాంపేట్) ద్వితీయ స్థానంలో డీపీవీ పబ్లిక్ స్కూలు (కూకట్‌పల్లి).

గుంతల పూడ్చివేత

స్పందనకు వందనం

చందానగర్, న్యూస్‌టుడే: చందానగర్ మంజీరా రోడ్డులోని గుంతలతో వాహనాలపై వెళ్లలేని పరిస్థితి ఉందని స్థానికులు ఈనాడు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం డీఈ దుర్గాప్రసాద్, ఏఈ ప్రతాప్ దృష్టికి తీసుకెళ్లగా చందానగర్ వేంకటేశ్వర దేవాలయం వద్ద మట్టి కుప్పలు వేయించి చదును చేయించారు.

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు జేపీకాలనీ మూడోనంబరు రహదారిలో మ్యాన్‌హోల్ నుంచి మురుగు పొంగి రహదారిపైకి ప్రవహిస్తుంది. ఈ విషయాన్ని స్థానికులు స్థానికులు ఈనాడు 'మేమున్నాం..మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. ఈననాడు జలమండలి డీజీఎం శివకుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే సిబ్బందిని పంపి మ్యాన్‌హోల్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. దీనితో మురుగునీరు యథావిధిగా యుజీడీ ద్వారా వెళ్లడంతో రహదారిపైకి మురుగునీరు రావడం లేదు.

సీఎఫ్ఏ అవార్డ్స్ ప్రదానోత్సవం నవంబర్ 30 న

మాదాపూర్: ఆర్వీ వల్లభనేని స్టూడియోస్ సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 30, డిసెంబర్ 1న కాస్ట్యూమ్ అండ్ ఫ్యాషన్ అవార్డ్స్(సీఎఫ్ఏ)-2024 అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించనున్నారు. జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. మాదాపూర్‌లోని ఓ హోటల్లో ఆర్వీ వల్లభనేని స్టూడియోస్ నిర్వాహకులు వల్లభనేని గోపీచంద్, అరుణ శ్రీ మాట్లాడుతూ..టాలీవుడ్ సాంకేతిక నిపుణులు, కాస్ట్యూమ్ డిజైనర్ల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నంలో భాగంగా అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పార్కిన్‌సన్ డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ ఖాలిద్ అల్ బలూషి, ఏఏఎన్‌పిఎమ్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కబీర్ కె వి, ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయెన్సర్ శివానీ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

యోగాతో అద్భుత ఫలితాలు సాధించొచ్చు


యోగాసన పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు అర్బన్, పటాన్‌చెరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం ఒత్తిడితో కూడకున్న జీవితంలో యోగాతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు ముదిరాజ్‌భన్‌లో రాష్ట్రస్థాయి యోగాసన పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ● సాకిచెరువు కట్టపై సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు.● గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వెన్నుపూస భాగం దెబ్బ తింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రూ.3లక్షల విలువైన ఆటో అందజేశారు.

ట్రాఫిక్ ఇక్కట్లు తొలగేలా సంయుక్త కార్యాచరణ

ఈనాడు, హైదరాబాద్: మాదాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇక్కట్లు తొలగించేందుకు జలమండలి, జీహెచ్‌ఎంసీ, పోలీసుశాఖలు సంయుక్త కార్యాచరణ చేపట్టనున్నాయి. లెమన్ ట్రీ హోటల్ నుంచి ట్రిడెంట్ హోటల్ మార్గంలో 5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో సైబరాబాద్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, బల్దియా జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి శుక్రవారం ఆయా ప్రాంతాలను పర్యటించారు. అక్కడున్న ఎయిర్ వాల్వ్‌లను సమీపానికి తరలించడానికి జాయింట్ సీపీతో చర్చించారు. అవి తరలిస్తే.. రోడ్డు విస్తరణ పనులు చేపడతామని జాయింట్ సీపీ తెలిపారు. రోడ్డు విస్తరణ పనులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా తరలింపు ప్రక్రియను చేపడతామని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి చెప్పారు. అక్కడ్నుంచి మాదాపూర్ యశోదా ఆసుపత్రి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో ధ్వంసమైన సీవరేజ్ పైపులైన్లు పరిశీలించారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరిస్తామన్నారు. ఈ పనులు పూర్తయితే.. మాదాపూర్, మైండ్ స్పేస్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇక్కట్లు కొంత వరకు తొలగిపోతాయి. అనంతరం పర్వతనగర్‌లో ఔట్‌లెట్‌ను ప్రైవేట్ వ్యక్తులు ధ్వంసం చేసినట్లు గుర్తించారు. ఈ మార్గంలో మురుగుపొంగి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో శాశ్వతంగా పరిష్కరించేందుకు పర్వతనగర్ సిగ్నల్ నుంచి రోడ్ నంబర్ 45 వరకు కొత్త సీవరేజీ పైప్‌లైన్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు సంబంధిత ప్రతిపాదనల్ని సిద్ధం చేయాలని ఎండీ సూచించారు. ఇక్కడ ఉత్పన్నమయ్యే మురుగును సున్నం చెరువులోకి చేరకుండా మళ్లించి దుర్గం చెరువు ఎస్టీపీ ద్వారా శుద్ధి చేయనున్నారు. ఈ రెండు కార్యక్రమాల్ని 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా చేపట్టి పూర్తి చేయనున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి వెల్లడించారు.

అందంగా.. అధునాతనంగా


లింగంపల్లి రైల్వే స్టేషన్

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: అందమైన, అధునాతన రైల్వే స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో అనేక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. దీన్ని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మాదిరిగా మరిన్ని సదుపాయాలు కల్పించి అందంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. హఫీజ్‌పేట, హైటెక్ సిటీ స్టేషన్ల అభివృద్ధి పనులు సైతం వేగంగా సాగుతున్నాయి. ఈ పనులు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. కొన్నినెలలు ఆలస్యంగా మార్చినాటికి పూర్తిస్థాయిలో సిద్ధమై అందుబాటులోకి రానున్నాయి. గతంలో రైల్వే స్టేషన్‌కు భిన్నంగా అంచనాలకు మించి సుందరంగా మారడమే కాక కొన్ని రైళ్లకు హాల్ట్ ఇచ్చే అవకాశం ఉందని రైల్వే అధికారులు భావిస్తున్నారు. దీంతో అధునాతన రైల్వేస్టేషన్లోతో పాటు దూర ప్రాంత రైళ్ల ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఈ స్టేషన్ల అభివృద్ధితో శేరిలింగంపల్లితో పాటు, పటాన్‌చెరు, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, రాజేంద్రనగర్ తదితర నియోజకవర్గాల ప్రజానీకానికి ప్రయోజనకరంగా మారనున్నాయి.

అనేక వసతులతో రైల్వేస్టేషన్ల అభివృద్ధి

లింగంపల్లి రైల్వే స్టేషన్..


హైటెక్ సిటీ..

లింగంపల్లి రైల్వే స్టేషన్‌ను మరో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌గా మార్చాలని భావిస్తున్నారు. ఇప్పటికే అనేక రైళ్లు ఇక్కడ నుంచి ప్రారంభమవుతున్నాయి. ఆగుతున్నాయి. అన్ని ప్లాట్‌ఫామ్‌లకు లిఫ్టులు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, ఒకటి, ఆరు ప్లాట్‌ఫాంలకు ఎస్కలేటర్లు ఏర్పాటయ్యాయి. మరింత అధునాతన భవనం నిర్మించాలని భావిస్తున్నారు.

● మొదటి అంతస్తులో రెస్టారెంట్లు, విశాలమైన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, అన్ని ప్లాట్‌ఫామ్‌లకు ఎస్కలేటర్లు, విశాలమైన రోడ్డు, ఆహ్లాదకరమైన గార్డెనింగ్ ప్రాంతం, ఫౌంటెన్ ఇలా రైల్వే స్టేషన్ రీమోడలింగ్ జరగనుంది.

హైటెక్ సిటీ రైల్వే స్టేషన్


హఫీజ్‌పేట..

గతం కంటే భిన్నంగా హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ సిద్ధమవుతుంది. రూ.10 కోట్ల వ్యయంతో విశాలంగా, సుందరంగా తయారు చేస్తున్నారు. విశాలమైన హాలు ఏర్పాటు చేస్తున్నారు. వాహనాలు పార్కింగ్, ప్లాట్‌ఫామ్‌లకు షెడ్లు నిర్మిస్తున్నారు.

● ఇక్కడ నెక్లెస్ రోడ్డు రైల్వే స్టేషన్ మాదిరిగా రైల్వే కోచ్ రెస్టారెంట్ ఏర్పాటు ఆలోచన ఉంది. పనులు మార్చినాటికి పూర్తికానున్నాయి. పలు దూర ప్రాంత రైళ్లను ఆపడానికి అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు.

హఫీజ్‌పేట రైల్వే స్టేషన్

దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో విశాలంగా, సుందరమైన రైల్వే స్టేషన్‌గా మార్చుతున్నారు. మార్చికల్లా నిర్మాణాలు పూర్తికానున్నాయి. విశాలమైన హాలు, పెద్దపెద్ద ఫ్యాన్లు, ఆధునిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. పనులు పూర్తయ్యాక ఇక్కడ హాల్ట్ ఇవ్వాల్సిన దూర ప్రాంత రైళ్ల గురించి అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

నాచిరె బంజాయిరె.. దుమ్ము లేపే చూడరె



మాదాపూర్, న్యూస్‌టుడే: శిల్పారామంలో శుక్రవారం సాయంత్రం కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు చూపరులను ఆకట్టుకున్నాయి. తాండూర్ నుంచి విచ్చేసిన రమేష్ బృందం చక్కని భజనతో అలరించగా కుమార్ బృందం సంప్రదాయ లంబాడీ నృత్యంతో ఉర్రూతలూగించారు. నాట్యగురువు నల్లమోలు లక్ష్మి శిష్యబృందం కూచిపూడి నృత్యంశాలతో కనువిందు చేశారు. నవదుర్గా స్తోత్రం పేరిట వారు ప్రదర్శించిన నృత్యరూపకం నయనానందకరంగా సాగింది. ● దసరాను పురస్కరించుకొని శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఆలిండియా శారీ మేళా శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. రోజూ ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మేళా కొనసాగనుంది.

హైదరాబాద్ డిజైన్ సెంటర్‌ను త్వరలో ప్రారంభిస్తాం


ప్రదర్శనలో ఇంటీరియర్ డిజైన్లను పరిశీలిస్తున్న జయేశ్‌రంజన్, గోపిచంద్, పింకీరెడ్డి తదితరులు

మాదాపూర్, న్యూస్‌టుడే: యువ డిజైనర్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి హైదరాబాద్ డిజైన్ సెంటర్ ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్ అన్నారు. ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి యూసఫ్‌గూడలో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్‌ను ఆరు నెలల్లో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం మాదాపూర్‌లోని హైటెక్స్‌లో 'డిజైన్ డెమోక్రసీ-2024' పేరిట ఏర్పాటు చేసిన 3 రోజుల ఇంటీరియర్ డిజైన్ ఉత్పత్తుల ప్రదర్శనను జయేశ్‌రంజన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఇంటీరియర్ డిజైనింగ్ రంగంలో ఆసక్తి ఉన్న యువతకు శిక్షణతోపాటు డిజైనింగ్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న కొత్త పోకడలపై అవగాహన కల్పించేలా హైదరాబాద్ డిజైన్ సెంటర్ పనిచేయనుందన్నారు. బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్ మాట్లాడుతూ.. ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ రంగాల్లో ఉన్న యువ డిజైనర్లు తమ ఆలోచలను, డిజైన్లను ప్రదర్శించేందుకు ఇది మంచి వేదికగా నిలుస్తోందన్నారు. అలేఖ్యహోమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనాథ్ కుర్రా, క్రెడాయ్ జాతీయ కార్యదర్శి గుమ్మి రాంరెడ్డి, ఫిక్కీ ఫ్లో మాజీ ఛైర్‌పర్సన్ పింకీరెడ్డి, డిజైన్ డెమెక్రసీ వ్యవస్థాపకులు పల్లికా శ్రీవాస్తవ్, శైలజా పట్వారీ పాల్గొన్నారు.

కుటుంబ డిజిటల్ సర్వే పరిశీలన


సర్వేలో పాల్గొన్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

రామచంద్రాపురం రూరల్: ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు జారీ చేయనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. తెల్లాపూర్ ఎంఐజీ కాలనీ మూడో వార్డులో జరుగుతున్న ఇంటింటి కుటుంబ డిజిటల్ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆన్‌లైన్ విధానంలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి జారీ చేసే డిజిటల్ కార్డుపై ఒక యూనిక్ నంబర్ ఉంటుందని చెప్పారు. దాని ఆధారంగా సంక్షేమ పథకాలు అమలు చేసే పద్ధతులపై ప్రభుత్వం అధ్యయనం చేస్తుందని వివరించారు. డివిజనల్ అధికారి దేవుజ, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, పటాన్‌చెరు ఎంపీఓ హరి శంకర్‌గౌడ్ ఉన్నారు.

బీఈడీ పరీక్ష ఫలితాలు విడుదల

లాలాపేట, న్యూస్‌టుడే: ఓయూ పరిధిలోని బీఈడీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.రాములు ఒక ప్రకటనలో తెలిపారు.

PUBLIC NOTICE

The General Public is do hereby informed that our client Abdul Qaliq S/o Abdul Saleem Osman Ali Shah, A/a 31 Yrs, Occ: Business R/o H.No. 2-3-163/6, Mellath Nagar, Raipally Road, Narayan khed, Sanga Reddy District have entered into agreement of sale with 1) G.Uma Rani W/o R.Shiva Charan D/o Late G.Yadagiri, A/a 53 Yrs, Occ: Household, R/o. H.No.18-6-769/770, Balagunj, Lal Darwaza, Hyderabad. 2) G.Hari Babu S/o Late G.Yadagiri, A/a 49 Yrs, Occ: Business R/o H.No.9-4-62/21/2, MCH Colony, Tolichowki, Hyderabad 3) G. Sadanand S/o Late G.Yadagiri, A/a 47 Yrs, Occ: Business, R/o H.No.9-4-62/21/2, MCH Colony, Tolichowki, Hyderabad in respect of House Property bearing Municipal No.9-4-62/21/2, admeasuring 60 Sq.Yards or 50.16 Sq.Meters consisting of Ground and First Floor situated at MCH Colony, Tolichowki, Hyderabad, Telangana State if any Person or Persons having any claim or objection regarding the above said transaction can contact with original and authentic documents to undersigned office **within 15 days** from the date of this publication otherwise our client will proceed with registration for the same in his name or his nominees and thereafter no claim will be entertained.

Hence this Notice
M/s. MOHD ABDUL QAIYOUM
Advocates/ Associates
Address: Flat No.203, 2nd Floor, Range View Apartments, Opp: Pillar No. 35, Rethi Bowli Hyderabad, Ph: +91 9246529108

ఎట్టకేలకు మంజీరా రోడ్డు పునర్నిర్మాణ పనులు

ప్రజల అవస్థలపై 'ఈనాడు'లో వరస కథనాలు

మియాపూర్, న్యూస్‌టుడే: ఎట్టకేలకు మంజీరా రోడ్డు పునర్నిర్మాణ పనులు శనివారం ప్రారంభం కానున్నాయి. కొన్ని నెలల క్రితం ఈ రోడ్డులో మంజీరా నీటి సరఫరాకు సంబంధించి సుమారు రూ.40 కోట్ల వ్యయంతో భారీ పైపులు వేశారు. పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా..రోడ్డును తిరిగి పునఃనిర్మించకపోవడంతో స్థానికులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ఈ ఇబ్బందులపై ఈనాడులో ప్రచురితమైన వరుస కథనాలకు ప్రజాప్రతినిధులు స్పందించారు. శనివారం సుమారు రూ.4కోట్ల వ్యయంతో ఈ రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.

సామగ్రి అందజేత

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: శేరిలింగంపల్లి ప్రాథమిక వైద్య కేంద్రానికి అవసరమైన వంట సామగ్రి అందించారు. హోప్ ఫౌండేషన్ నిర్వాహకులు కొండా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వాటర్ కూలర్‌తోపాటు పలు వస్తువులు అందజేశారు.

గోల్డ్ అండ్ ఫ్యాషన్ ఎక్స్‌పో



బంజారా హిల్స్: మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 'సితారా' ఏ ఉమెన్స్ ఎగ్జిబిషన్. గోల్డ్ అండ్ ఫ్యాషన్ ఎక్స్‌పో- 2024' శుక్రవారం బంజారాహిల్స్‌లోని హోటల్ తాజ్‌డెక్కన్‌లో ప్రారంభమైంది. సంప్రదాయ, ప్రాచీన, ఆధునిక, ఫ్యాషన్, విభిన్న డిజైన్ల ఆభరణాలు ఇందులో కొలువుదీరాయి. టీవీ నటి వర్ష (ఈటీవీ జబర్దస్త్ ఫేం) ముఖ్యఅతిథిగా పాల్గొని రూపదర్శినులతో కలిసి నగల ప్రదర్శనను ప్రారంభించారు. ప్రదర్శన నిర్వాహకులు లీలా కుమార్, శ్వేతా చౌదరి, విష్ణుదత్ మాట్లాడుతూ ప్రదర్శన శనివారం రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.



పూల పండగ పరవశం

కీర్తి హోమ్స్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మహిళలు -దుండిగల్, న్యూస్‌టుడే

కుత్బుల్లాపూర్

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ నివాస కార్యాలయం వద్ద శుక్రవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటకు చెందిన వెంకటేశ్వర్లు, దూలపల్లికి చెందిన లక్ష్మీనారాయణ ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయాన్ని ఇప్పించారు. వెంకటేశ్వర్లుకు రూ.1.10 లక్షలు, లక్ష్మీనారాయణకు రూ.2.75 లక్షల ఎల్‌వోసీ మంజూరుచేయించి లబ్ధిదారుల కుటుంబసభ్యులకు శుక్రవారం అందజేశారు. మనోజ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



లబ్ధిదారుల కుటుంబసభ్యులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

గౌడ సామాజిక భవనం నిర్మాణానికి కృషి: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్ గ్రామంలో శుక్రవారం గౌడ సంఘం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కుత్బుల్లాపూర్‌లో గౌడ సంఘం సామాజిక భవనంతో పాటు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. సంఘం సంక్షేమానికి కృషిచేస్తామని ఆయన చెప్పారు. సంఘం అధ్యక్షుడు కూన రాజ్‌కుమార్ గౌడ్, శ్రీరాములుగౌడ్, జైరాజ్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, వ్యాస్‌గౌడ్, శ్రవణ్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, మధుగౌడ్, ఇతర నేతలు పాల్గొన్నారు.

కుటుంబ డిజిటల్ సర్వే షురూ

- పైలెట్ ప్రాజెక్టుగా అయోధ్యనగర్..
- ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు లక్ష్యంగా సర్వే
- రంగంలోకి 13 బృందాలు

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సవ్యంగా చేర్చేందుకు వీలుగా ఒక్కో కుటుంబానికి ఒక్కో డిజిటల్ కార్డు జారీచేయాలని నిర్ణయించింది. ఈ మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద కుటుంబ డిజిటల్ సర్వేకు కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని జీడిమెట్ల డివిజన్ అయోధ్యనగర్‌ను ఎంపిక చేసి శుక్రవారం నుంచి సర్వేకు శ్రీకారం చుట్టారు. ఒకే రాష్ట్రం, ఒకే కార్డు లక్ష్యంగా కుటుంబ డిజిటల్ కార్డు(ఒకే కుటుంబానికి చెందిన వారికి ఒకే గుర్తింపు కార్డు) సర్వే చేపడుతున్నారు.



అయోధ్యనగర్‌లో సర్వేను పరిశీలిస్తున్న డీసీ నర్సింహ

రంగంలోకి 13 ప్రత్యేక బృందాలు

కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో కలిపి 13 ప్రత్యేక బృందాల(ఒక్కో బృందంలో ఇద్దరు)ను ఏర్పాటుచేసి పకడ్బందీగా సర్వే చేపడుతున్నారు. ఆర్డీవో, జోనల్ కమిషనర్ స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఈ సర్వే ఈ నెల 8వ తేదీ వరకు కొనసాగనుంది. అయోధ్యనగర్‌లో మొత్తం 596 ఇళ్లున్నాయి. ప్రతిరోజు ప్రత్యేక బృందాల సభ్యులు ఇంటింటికి వెళ్లి 30-40 కుటుంబాలను సర్వే చేసేలా కార్యాచరణ రూపొందించుకున్నట్లు ఉప కమిషనర్ నర్సింహ తెలిపారు. ప్రభుత్వం అందజేసిన కుటుంబ వివరాల ఆధారంగా సర్వే నిర్వహిస్తున్నారు. కుటుంబ సభ్యులు అందించే వివరాలతో సవరణలు, మార్పులు, చేర్పులు కూడా చేస్తున్నారు. కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే కుటుంబ పెద్దగా గుర్తించి.. సభ్యులందరి వివరాలు సేకరిస్తున్నారు. కొత్త సభ్యుల వివరాలు కూడా నమోదుచేస్తున్నారు. మృతి చెందిన వారి పేర్లను తొలగించడంతో పాటు ప్రతి కుటుంబ సభ్యుని హెల్త్ ప్రొఫైల్‌ను నమోదు చేస్తున్నారు.

ఒక్క క్లిక్‌తో 30 శాఖల సమాచారం

సర్వే అనంతరం కుటుంబ డిజిటల్ కార్డు ద్వారా ప్రతి కుటుంబానికి ఒక గుర్తింపు సంఖ్య(ఐడీ) జారీచేస్తారు. కుటుంబ ఐడీ ఒక కుటుంబానికి చెందిన సభ్యుల సమూహానికి ఒక గుర్తింపుగా ఉంటుంది. కుటుంబ నేపథ్యం, స్థితిగతులు, ఆర్థిక స్థితి, పేద, ధనిక అనే తేడా లేకుండా రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు డిజిటల్ కార్డులను ప్రభుత్వం మంజూరుచేయనుంది. సంబంధిత కార్డులో ప్రభుత్వానికి సంబంధించిన 30 శాఖల సమాచారం కూడా ఉంటుంది. ఒక్క క్లిక్‌తో 30 శాఖల సమాచారం వచ్చేలా ఈ కార్డులను రూపొందించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆహార భద్రత కార్డు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఇతర సంక్షేమ పథకాల న్నింటికీ ఈ కార్డునే ప్రమాణంగా తీసుకోనున్నారు.



శ్రీదుర్గాఎస్టేట్స్ గుడిలో మంగళగౌరిగా..



గాయత్రిదేవిగా గాజుల రామారం చిత్తారమ్మ



మల్లంపేట గడీల మైసమ్మ గుడిలో గాయత్రీదేవిగా..



దుండిగల్‌లో పూజలో గణపతి సచ్చిదానంద స్వామి



నిజాంపేటలో మహా లక్ష్మీ అమ్మవారిగా..



సాయిఅనురాగ్ కాలనీలో బాలాత్రిపుర సుందరిగా..

అమ్మోరి వైభవం

దేవీ నవరాత్రి ఉత్సవాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారిని రెండోరోజు శుక్రవారం గాయత్రిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. గాజులరామారం చిత్తారమ్మ దేవాలయంలో అమ్మవారికి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని కుంకుమార్చన చేశారు.

కుత్బుల్లాపూర్, పేట్‌బషీరాబాద్, షాపూర్‌నగర్, దుండిగల్, నిజాంపేట -న్యూస్‌టుడే



గాంధీనగర్‌లో దుర్గమ్మవారిని దర్శించుకున్న మాలధారులు



చిత్తారమ్మ ఆలయంలో కుంకుమార్చన..



కళావతినగర్‌లో కార్పొరేటర్ సత్యనారాయణ, ఇతర నేతలు



గాజులరామారం.. అమ్మవారి పూజలో కార్పొరేటర్ శేషగిరి తదితరులు

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నిజాంపేట, న్యూస్‌టుడే:

- ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు: బాచుపల్లి ఇందిరానగర్ పరిసరాలు.
- ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు: బాచుపల్లి శ్రీనిధి, తరుణ్ ప్రాజెక్టు సముదాయ ఏరియాలు.
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు: నిజాంపేట రామభద్రా ఎన్‌క్లేవ్, నయారా పెట్రోల్ పంపు ఏరియా, హైరైస్ ఫేజ్-1, భవ్యాస్ ఆనందం, వెంకట సాయి ఎన్‌క్లేవ్, బాటా షోరూం ఏరియా, ఈశ్వర్ విల్లాస్, హెరిటేజ్ పరిసరాలు, పాలంపల్లి విల్లాలు, బాలాజీ పార్కుటౌన్ ఏరియా.

దుండిగల్, న్యూస్‌టుడే:

- ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు: బౌరంపేట గ్రామం, ఆర్‌కె టౌన్‌షిప్, శిఖరా స్కూల్‌రోడ్డు.
- ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2:30 వరకు: డీఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల, కేఎల్‌వర్సిటీ, డాలర్ డ్రీమ్స్, సింహపురికాలనీ, గోకుల్ బృందావనం, నెస్ట్ విల్లాస్, ఎస్‌బీఐకాలనీ.
- మధ్యాహ్నం 12 నుంచి 12:30 వరకు: లక్ష్మీనగర్, సూరారం గ్రామం, విశ్వకర్మకాలనీ, అయ్యప్పకాలనీ.
- మధ్యాహ్నం 1:30 నుంచి 2 గంటల వరకు: బాలాజీ ఎన్‌క్లేవ్, ఖాజీపల్లి రోడ్డు, ప్రణీత్ జెమ్స్.

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే:

- ఉదయం 11 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు: భగత్‌సింగ్‌నగర్, చంద్రానగర్, దుర్గానగర్, స్ఫూర్తినగర్.

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే:

- ఉదయం 10 నుంచి 11.30 వరకు: కొంపల్లి, పోచమ్మగడ్డ, డోలారీ ధని సర్వీస్ రోడ్డు, బొల్లారం కూడలి, ఎన్సీఎల్‌కాలనీ సౌత్, కాంటన్‌పార్కు కాలనీ, శ్రీని ఎవెన్యూ-1, 2, 3, పేట్‌బషీరాబాద్, హైటెన్షన్ రోడ్డు.
- ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు: పేట్‌బషీరాబాద్ పైపులైను రోడ్డు, జీడిమెట్ల గ్రామం, హరిజనబస్తీ, ఏ జడ్ అపార్టుమెంట్స్, జడ్‌ఆర్ అపార్టుమెంట్స్, శ్వేత ఆర్యన్ అపార్టుమెంట్స్, ఆమ్స్ బర్గ్ అపార్టుమెంట్స్, సాయిబాబానగర్, బాల్‌రెడ్డినగర్, బాపూనగర్, దత్తాత్రేయనగర్, వాజ్‌పేయీనగర్, ఎం.ఎన్.రెడ్డినగర్, పద్మానగర్ ఫేస్-2, సంజీవయ్యనగర్, దూలపల్లి పారిశ్రామికవాడ పరిసర ప్రాంతాలు.

డీఎస్సీ నియామకాలను వ్యతిరేకిస్తూ 9న ప్రదర్శన

అల్వాల్, న్యూస్‌టుడే: డీఎస్సీ నియామకాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 9న చేపట్టే నల్లజెండాల ప్రదర్శనను విజయవంతం చేయాలని మాదిగ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శివకుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం అల్వాల్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్, విద్యార్థి విభాగాల జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం మాదిగల ఆకాంక్షలను విస్మరించడమే అవుతుందన్నారు. సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుమతిచ్చినా రాష్ట్రప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ప్రణయ్, చిరంజీవి, బచ్చలకూర స్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో నినదిస్తున్న ఎమ్మార్పీఎస్, విద్యార్థి నేతలు

లోక్ అదాలత్‌లో కేపీహెచ్‌బీ ఠాణా టాప్

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: సెప్టెంబర్ నెలలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో బాలానగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ ఠాణా ప్రథమ స్థానంలో నిలిచింది. 2016-2024 మధ్యకాలంలోని 153 కేసులను పరిష్కరించారు. 2016-2020 మధ్యకాలంలోని 34 కేసులు పరిష్కారమయ్యాయి. దీంట్లో రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, కుటుంబ పంచాయితీలే ఎక్కువ. జూన్‌లో జరిగిన లోక్ అదాలత్‌లో సైతం కేపీహెచ్‌బీ పోలీసులు 135 కేసులు పరిష్కరించి ప్రథమ స్థానంలో నిలిచారు. బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు ఠాణా ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వరరావు, డీఐ మధుసూదన్, సిబ్బందిని అభినందించారు.

కౌన్సిలర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

దుండిగల్, న్యూస్‌టుడే: దుండిగల్ పురపాలిక పరిధి 27వ వార్డు కౌన్సిలర్ శంకర్‌నాయక్ తల్లి లక్ష్మీభాయి ఇటీవల మరణించారు. ఈ క్రమంలోనే గాగిల్లాపూర్‌లోని వారి ఇంటికి శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కౌన్సిలర్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కుత్బుల్లాపూర్

స్వర్ణగిరి శ్రీవేంకటేశ్వరస్వామిపై గీతం

భువనగిరి, న్యూస్‌టుడే: భువనగిరి శివారులోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారిపై రాయారావు విశ్వేశ్వరరావు పాటరాసి స్వరకల్పన చేసి స్వామివారికి శుక్రవారం అంకితం చేశారు. ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ మానేపల్లి రామారావు హాజరై ఆడియోను ఆవిష్కరించారు. హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్‌నారాయణ పాల్గొన్నారు.

దసరాకు ప్రత్యేక బస్సులు

మూసాపేట: దసరా సందర్భంగా ఈనెల 5 నుంచి డివిజన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాలనుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుతున్నట్లు ఆర్టీసీ సనత్‌నగర్ డిప్యూటీ ఆర్ ఎంఓ ఆర్.కవిత ఓ ప్రకటనలో తెలిపారు. జగద్గిరిగుట్ట నుంచి వరంగల్‌కు తెల్లవారుజామున 4.30 నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రతీ గంటకో సర్వీసు బయలుదేరుతుందన్నారు. కేపీహెచ్‌బీనుంచి ఏపీలోని ప్రధాన పట్టణాలకు సైతం రద్దీకనుగుణంగా సర్వీసులు నడుస్తాయన్నారు.

'ఎస్సీ ఉద్యోగాల భర్తీపై ముఖ్యమంత్రికి సాష్టాంగ నమస్కారం'

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఎస్సీ రిజర్వేషన్‌ను ఉప వర్గీకరణ చేసి ఎస్సీలకు కేటాయించిన ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి సమీపంలో తెలంగాణ మాదిగ దండోరా నేతలు శుక్రవారం సీఎంకు సాష్టాంగ నమస్కారం దండోరా పేరుతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి దేవని సతీష్ మాదిగ ఆధ్వర్యంలో సీఎం ఇంటి వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో నేతలంతా అక్కడే రోడ్డుపై సాష్టాంగ నమస్కారం పెడుతూ ఆందోళన నిర్వహించారు. అక్టోబరు 9న ఎల్బీ స్టేడియంలో జరిగే డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకంలో ఎస్సీల వాటా 15 శాతం పక్కకు పెట్టాలన్నారు. తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షుడు శ్యాంసుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మోజెస్ మాదిగ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కొంపల్లిలో భాజపా ఆధ్వర్యంలో కార్యకర్తలు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఇకనైనా బాష మార్చుకోవాలని, ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలను గౌరవించాలని కోరారు. ఎంపీగా ఈటల.. నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలపై పోరాటం చేస్తున్నారన్నారు. అనంతరం ఆందోళన చేసిన భాజపా కార్యకర్తలను పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్టుచేసి సాయంత్రం విడుదల చేశారు. భాజపా నాయకులు రాజిరెడ్డి, శివాజిరాజు, సరితారావు, సతీష్‌సాగర్, జనార్దన్‌రెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

బతికుండానే.. చనిపోయినట్లు ధ్రువపత్రం

- రూ.కోటి విలువైన స్థలం రిజిస్ట్రేషన్
- భారాస మహిళా నేత, ఐదుగురి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ కె.సురేశ్‌కుమార్, పక్కన అదనపు డీసీపీ సత్యనారాయణ

జీడిమెట్ల, న్యూస్‌టుడే: ఓ ఖాళీ స్థలపై కన్నేసిన కొందరు.. ఏకంగా ఆ స్థల యజమాని మృతి చెందినట్లు నకిలీ ధ్రువపత్రాన్ని సృష్టించారు. సబ్ రిజిస్ట్రార్ సాయంతో రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. ఇందులో కీలక సూత్రధారిగా ఉన్న బారాస మహిళా నేత, మరో ఐదుగురిని అరెస్టు చేశారు. షాపూర్‌నగర్‌లోని బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు డీసీపీ సత్యనారాయణ, బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌తో కలిసి డీసీపీ కె.సురేశ్‌కుమార్ వివరాలను వెల్లడించారు. ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేశ్‌కు సుభాష్‌నగర్-వెంకట్రాద్రినగర్‌లో 200 గజాల స్థలం ఉంది. ఆ స్థలం ఖాళీగా ఉన్నట్లు సుభాష్‌నగర్‌కు చెందిన భారాస మహిళా నేత పద్మజారెడ్డి, అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క(32) గుర్తించింది. హయత్‌నగర్‌కు చెందిన రేపాక కరుణాకర్(34)ను సంప్రదించింది. రూ. 3.50 లక్షలు చెల్లించి నకిలీపత్రాల తయారీకి ఒప్పందం చేసుకుంది. ఇంటి యజమాని 1992లోనే మృతిచెందినట్లు మరణ ధ్రువపత్రం సృష్టించారు. రవిశంకర్ అనే వ్యక్తిని అతడి కుమారుడిగా సృష్టించారు. ఆధార్ కేంద్రం ఆపరేటర్‌గా గగనం నరేంద్ర(25) సహకారంతో హరీశ్ అనే వ్యక్తిని రవిశంకర్‌గా చూపించేందుకు నకిలీ పాన్‌కార్డు తయారు చేయించారు. దాంతో ఆధార్‌లో పేరు మార్పులు చేశారు. 2023 ఫిబ్రవరిలో కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అప్పటి అధికారిణి జ్యోతి సాయంతో పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమలకుమారికి ఈ స్థలాన్ని రవిశంకర్ విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ పూర్తి చేయించారు. నిందితుల వద్ద పోలీసులు నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, స్కానర్ తదితర పరకరాలను స్వాధీనం చేసుకున్నారు. అశోక్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు.

నిన్న మరమ్మతులు.. నేడు మళ్లీ లీకేజీ!



గురువారం మరమ్మతులు..



శుక్రవారం.. సమస్య పునరావృతం

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: గాజులరామారం ప్రధాన రహదారిలో గురువారం లీకేజీలకు మరమ్మతులు చేయగా శుక్రవారం తిరిగి అదే ప్రాంతంలో లీకేజీలు ప్రారంభమై వందలాది లీటర్ల తాగునీరు రోడ్డుపాలవుతోంది. గాజులరామారం ప్రధాన రహదారిలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో పైప్‌లైన్ లీకేజీ ఏర్పడి విలువైన తాగునీరు వృథాగా పోవడం పరిపాటి. అధికారుల పర్యవేక్షణ లోపం, గుత్తేదార్ల నిర్లక్ష్యం కారణంగా లీకేజీల మరమ్మతుల పేరుతో రూ.లక్షల్లో ప్రజాధనం వృథా అవుతోంది. ఈ పరిస్థితిపై ఈనెల 3న 'తరచూ లీకేజీ...తాగునీరు కలుషితం' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మూడు ప్రాంతాల్లో పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేయించారు. అందుకు ప్రతిచోట రూ.లక్ష ఖర్చు అయింది. గుత్తేదారు నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో తిరిగి శుక్రవారం అదే ప్రాంతంలో 24 గంటలు గడవకముందే లీకేజీ ఏర్పడటం గమనార్హం. అధికారులు స్పందించి పకడ్బందీగా మరమ్మతులు చేయించి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

లౌడ్ స్పీకర్లకు ఏసీపీల అనుమతి తప్పనిసరి

రాయదుర్గం, న్యూస్‌టుడే: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శుభకార్యాలు, సభలు, సమావేశాల్లో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయాలనుకునే వారు సంబంధిత ఏసీపీల నుంచి తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని కమిషనర్ అవినాశ్ మహంతి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కార్యక్రమాలను మూడు కేటగిరీలుగా విభజించారు. 1963 లైసెన్సింగ్, వినియోగ చట్టం కింద ఈ నిబంధనలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, వాయిస్ పొల్యూషన్ కంట్రోల్ చట్టం-2000 ప్రకారం చర్యలకు ఉపక్రమించినట్లు వెల్లడించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో డీసీపీ నుంచి లైసెన్స్ లేకుండా సౌండ్ సిస్టమ్స్ నిర్వాహకులు (వ్యాపారులు) సభలు, సమావేశాల్లో లౌడ్ స్పీకర్లను ఏర్పాటు చేయకూడదని కమిషనర్ అవినాశ్ మహంతి స్పష్టం చేశారు. డీసీపీకి దరఖాస్తు పెట్టుకుని లైసెన్స్ పొందాలని సూచించారు.

ప్రాణం తీసిన చిన్ననాటి స్నేహం



మనోజ్ కుమార్, స్పందన

మియాపూర్, న్యూస్‌టుడే: మియాపూర్ ఠాణా పరిధిలో గత నెల 30న సంచలనం సృష్టించిన యువతి స్పందన హత్య కేసులో మిస్టరీని పోలీసులు ఛేదించారు. చిన్ననాటి స్నేహితుడే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ వివరాలను మియాపూర్ సీఐ దుర్గా రామలింగ ప్రసాద్ వెల్లడించారు. మియాపూర్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ కాలనీ సీబీఆర్ ఎస్టేట్స్‌లో ఉండే స్పందన గతంలో ఓ ప్రైవేటు బ్యాంకులో పని చేసి మానేసింది. భర్తతో మనస్పర్థలు రావడంతో ప్రస్తుతం తల్లితో కలిసి ఇంటి వద్దే ఉంటోంది.

ప్రేమ పేరుతో వేధింపులు.. ఒంటరిగా ఉంటున్న ఆమెకు దగ్గరయ్యేందుకు చిన్ననాటి స్నేహితుడు ఏలూరుకు చెందిన మనోజ్ కుమార్ అలియాస్ బాలు ప్రయత్నాలు ప్రారంభించాడు. ప్రేమిస్తున్నానంటూ కొంతకాలంగా ఆమె వెంటపడుతున్నాడు. మనోజ్ కుమార్ ప్రేమ ప్రతిపాదనకు ఆమె అంగీకరించకపోవడంతో హత్య చేయాలని పథకం పన్నాడు. గతనెల 30న స్పందన తల్లి విధుల నిమిత్తం పాఠశాలకు వెళ్లగా ఆమె ఒంటరిగా ఉందని ఇంటికి వచ్చాడు. తన వెంట తెచ్చుకున్న గ్రానైట్ రాయితో ఆమె తలపై మోది స్క్రూడ్రైవర్‌తో మొహంపై దాడి చేసి హత్య చేశాడు. తరువాత కొన్ని వివరాలను స్నేహితుడి మాదిరిగా పోలీసులకు అందించే యత్నం చేశాడు. హత్య చేయడంతో పాటు ఎటువంటి బెరుకు లేకుండా తాపీగా తిరిగి స్పందన ఇంటికి చేరుకుని అందరితో కలివిడిగా ఉంటూ అనుమానం రాకుండా నటించాడు. సీసీ కెమెరాల దృశ్యాలు, సెల్‌ఫోన్ లోకేషన్ ఆధారంగా పలు కోణాల్లో విచారించడంతో ఈ హత్య వ్యవహారం వెలుగు చూసింది.

పది నిముషాలకోటి..

అయినా విముఖత

ఐటీ కారిడార్‌లో ఏసీ బస్సులపై అనాసక్తి

ఈనాడు, హైదరాబాద్: ఐటీ కారిడార్‌కు వేర్వేరు మార్గాల్లో గ్రేటర్ ఆర్టీసీ 350 బస్సులను నడుపుతోంది. అందులో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులే అధికం. మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చాక పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులు, ఇతర ప్రయాణికుల సౌకర్యార్థం 23 ఏసీ బస్సులను ప్రారంభించింది. అయితే ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులతో పోల్చితే ఏసీ బస్సులను ఉద్యోగులు వినియోగించుకోవడం లేదు.

క్షేత్ర స్థాయి పరిశీలన.. ఐటీ కారిడార్ మార్గంలో ఏసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ పెంచడాన్ని సవాల్‌గా తీసుకున్న అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారు. ఏసీ బస్సులు తిరుగుతున్న మార్గాల్లో ప్రయాణికుల బస్సుల ఎంపిక, వారు కోరుకుంటున్న సౌకర్యాలు తదితర అంశాలను విశ్లేషిస్తున్నారు. ఉద్యోగుల పనివేళలు, ఆ సమయానికి ఉన్న బస్సులు, ఆయా మార్గాల్లో ప్రత్యామ్నాయాల రవాణా సదుపాయాలతో పోటీ తదితర అంశాల ఆధారంగా నివేదిక రూపొందించి మార్పులు చేర్పులు చేయనున్నారు. ప్రధానంగా క్యాబ్‌లు, ఆటో రిక్షాలు, మెట్రో, బైక్ రెంటల్ ఏజెన్సీల నుంచి ఆర్టీసీ గట్టి పోటీ ఎదుర్కొంటుంది.



ఆక్యుపెన్సీ ఇలా.. (శాతాల్లో..)

ఆర్డినరీ	: 100
ఏసీ బస్సులు	: 60

ఇ-మెట్రో ఛార్జీలతో పోల్చితే రూ.5-10 తేడాతో ప్రతి పది నిమిషాలకో బస్సు ఉన్నా ప్రయాణికులు ఆసక్తి చూపడం లేదు.

హుస్సేన్ సాగర్‌లో కాలుష్యం పైపైకి!

ఈనాడు, హైదరాబాద్



● నిమజ్జనాల అనంతరం పీసీబీ అధ్యయనం

గణేష్ విగ్రహాల నిమజ్జన సమయంలో హుస్సేన్ సాగర్‌లో విపరీతమైన జల కాలుష్యం నమోదైందని కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) వెల్లడించింది. లేపాక్షి హ్యాండిక్రాఫ్ట్స్ వైపు ఐదు చోట్ల క్రోమియం అధిక మోతాదులో ఉన్నట్టు నిర్ధారించింది. విగ్రహాల నిమజ్జనానికి ముందు, తర్వాత జలాశయం చుట్టుపక్కల ఆరు ప్రాంతాల్లో నీటి నాణ్యత పరీక్షించిన పీసీబీ తాజాగా ఫలితాలను వెల్లడించింది. ఎన్టీఆర్ పార్కు వద్ద రెండు చోట్ల, లుంబినీ పార్కు సమీపంలో, నెక్లెస్‌రోడ్, లేపాక్షి హ్యాండిక్రాఫ్ట్స్, బుద్ధ విగ్రహం వద్ద అనేక శాంపిళ్లను సేకరించిన అధికారులు ల్యాబ్‌కు పంపారు. నీటిలోని టీఎస్ఎస్(టోటల్ సస్పెండెడ్ సాలిడ్స్), టీడీఎస్(టోటల్ డిజాల్వ్‌డ్ సాలిడ్స్), డీవో(డిజాల్వ్‌డ్ ఆక్సిజన్), సీవోడీ(కెమికల్ ఆక్సిజన్ డిమాండ్), బీవోడీ(బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్), టోటల్ కొలిఫామ్, ఫీకల్ కొలిఫామ్ స్థాయులు ఎలా ఉన్నాయో వెల్లడించారు.

నిర్ధారించింది ఇదీ.. ● విగ్రహాల నిమజ్జనం వేళ అన్ని చోట్ల టీఎస్ఎస్(టోటల్ సస్పెండెడ్ సాలిడ్స్-నీటి అడుగున చేరే మలినాలు), టర్బిడిటీ ఎక్కువ మోతాదులో ఉంది. తర్వాత తగ్గినా, నిమజ్జనం ముందున్న స్థాయికి మాత్రం చేరుకోలేదు. ● ఎన్టీఆర్ పార్కు, బుద్ధ విగ్రహం, లుంబినీ పార్కు వద్ద అత్యధిక మోతాదులో టీడీఎస్(టోటల్ డిజాల్వ్‌డ్ సాలిడ్స్) నమోదైంది. దీంతో చర్మంపై దుద్దుర్ల సమస్యలు ఉత్పన్నమవుతాయి. ● కెమికల్ ఆక్సిజన్ డిమాండ్(సీవోడీ), బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్(బీవోడీ) స్థాయిలు పెరిగిపోయాయి. బీవోడీ పెరిగితే కాలుష్యం పెరిగినట్టే అని నిపుణులు చెబుతున్నారు. లీటరు నీటిలో 3 ఎంజీల కంటే ఎక్కువ నమోదుకాకూడదు. అన్ని ప్రాంతాల్లో అంతకు మించి నమోదైంది. ● జలచరాల మనుగడకు అవసరమైన డిజాల్వ్‌డ్ ఆక్సిజన్(డీవో) లీటరు నీటిలో 4ఎంజీల కంటే తక్కువగా ఉండకూడదు. చాలా చోట్ల 2.5-4 మధ్య నమోదైంది. ● గతేడాదితో పోలిస్తే ఎన్టీఆర్ పార్కు ప్రాంతం మినహా ఇతర ప్రాంతాల్లో టీడీఎస్ స్థాయులు ఒకేలా ఉన్నాయి. ఎన్టీఆర్ పార్కు, లుంబినీ పార్కు, నెక్లెస్‌రోడ్ ప్రాంతాల్లో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ తక్కువగా నమోదైంది.



ఆలయంలో చండీహోమం నిర్వహిస్తున్న పండితులు



గజలక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన ఉజ్జయిని మహాకాళి

ఉజ్జయిని.. వరప్రదాయిని

బన్సీలాల్‌పేట్, రాణిగంజ్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం గజలక్ష్మీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈఓ జి.మనోహర్ రెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మహామండపంలో విద్యాపండితులు వేణుమాధవ శర్మ నేతృత్వంలో చండీహోమం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

పెద్దమ్మతల్లి.. భక్తుల కల్పవల్లి



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు పెద్దమ్మతల్లి గజలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. కమలం మీద పద్మాసన భంగిమలో కూర్చొని ఉన్న అమ్మవారు ఒక చేతిలో కమలాలను పట్టుకొని ఉండగా మిగిలినవి అభయహస్తం, వరదముద్ర చేతులుగా దర్శనమిచ్చాయి. చుట్టూ ఉన్న ఏనుగులు తొండాలతో నీటిని చల్లుతుండగా గులాబి రంగు చీరలో అమ్మవారు భక్తులకు సాక్షాత్కరించారు. భక్తులు ఉదయం నుంచే పెద్దఎత్తున తరలివచ్చారు. వేడుకల్లో భాగంగా ఆలయ వ్యవస్థాపక సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. వారాంతం కావడంతో ఆలయ దారుల్లో ట్రాఫిక్ సమస్యలు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఆలయంలో అమ్మవారిని రోజూ ఉదయం నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులు దర్శించుకోవచ్చు. ఆలయంలో మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

ఎల్లమ్మ దర్శనం.. ఎల్లెడలా పరవశం




మహాలక్ష్మీదేవి అలంకరణలో



ఎల్లమ్మ దేవస్థానంలో జరిగిన సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ రకాల పూజల్లో ప్రముఖులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

- బల్కంపేట ఎల్లమ్మ మహాలక్ష్మీదేవి అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మూలవిరాట్‌ను పలువురు భక్తులు తీసుకొచ్చిన రూ.51 లక్షల విలువైన నోట్లతో అలంకరించారు. దేవస్థానంలో సామూహిక లక్ష్మీ కుంకుమార్చన నిర్వహించారు.



రూ.51 లక్షలతో అలంకరించిన ఎల్లమ్మ మూలవిరాట్

నాలుగు గంటలు.. నరకం

మెహిదీపట్నం- అత్తాపూర్ మార్గంలో ట్రాఫిక్ జాం

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: ప్రధాన రహదారిలో దారి పొడవునా ఇసుక లారీలు, నిబంధనలు విరుద్ధంగా సాయంత్రానికే వరుసకట్టే ప్రయివేటు బస్సులు... ఆస్పత్రులు మొదలైన వర్షంతో సమస్య తీవ్రంగా మారింది. అరకిలోమీటరు దూరం ప్రయాణించేందుకు 2 గంటల సమయం పట్టింది. ఇదీ శుక్రవారం సాయంత్రం మెహిదీపట్నం- అత్తాపూర్ మార్గంలో వాహనదారులు నరకం చవిచూశారు. నగరంలో ట్రాఫిక్ పోలీసులు నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది. కీలక సమయంలో హోంగార్డులకు నియంత్రణ భారం వదిలేసిన ఫలితం తీవ్ర ప్రభావం చూపింది. మెహిదీపట్నం నుంచి శంషాబాద్, పటాన్‌చెరు వైపు వెళ్లే ప్రధాన మార్గంలో సాధారణ సమయంలోనే మాసబ్‌ట్యాంక్ నుంచి రేతిబౌలి వరకూ రాకపోకలు సాగించటం ఇబ్బందిగా ఉంటోంది. శుక్రవారం సాయంత్రం వర్షం పడటంతో పిల్లర్ నంబరు 101 వద్ద వరద చేరింది. రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో కావటంతో గమ్యం చేరేందుకు వాహనదారులు గల్లీలకే వాహనాలను మళ్లించారు. దాంతో ఆసిఫ్‌నగర్, గుడిమల్కాపూర్, టోలిచౌకి, రేతిబౌలి, లంగర్‌హౌస్ ప్రాంతాల్లోని వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. మెహిదీపట్నం నుంచి శంషాబాద్ వైపు వెళ్లేందుకు పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవేపై నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలను అనుమతించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. రేతిబౌలి నుంచి పిల్లర్ నంబరు 80 వరకూ ప్రయివేటు బస్సులు, హోటళ్లు, ఫుట్‌పాత్ మార్గాల వెంబడి కార్లు, ద్విచక్రవాహనాలు నిలపటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చింది.



భక్తితో కొలిచి.. నిమజ్జనంతో నిర్జీవమై

నిరుపేదల కుటుంబాల్లో విషాదం



రోదిస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

శామీర్‌పేట, న్యూస్‌టుడే: పండగ పూట దేవుడిని ఇష్టమని గణేశుడిని కొలిచారు. ఆ దేవుడి నిమజ్జనమే వారి పాలిట మృత్యుపాశం అవుతుందని ఊహించలేదు. ఆటవిడుపు కాస్త ఆ ముగ్గురు చిన్నారుల ఇంట పండగపూట శుక్రవారం విషాదం నింపింది. ఆ కుటుంబాల్లో ఒక్కొక్కరిది ఓ వ్యథ. గ్రామానికి చెందిన వారు ఒకరైతే మరో రెండు కుటుంబాలు పొట్ట చేతపట్టుకుని బతుకు దెరువుకు వలస వచ్చారు.

● మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మనోహర్ గ్రామానికి చెందిన అవులు అలియాస్ వీరబోయిన స్వామి-శోభ దంపతులు 15ఏళ్ల క్రితం కొల్తూరు గ్రామానికి వచ్చారు. ఈ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు, ఓ కుమారుడు. 2021లో స్వామి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. పిల్లల పోషణ భారమంతా శోభ మోస్తోంది. ఒక్కగానొక్క కుమారుడు మనోజ్(9) చనిపోవడంతో కన్నీరుమున్నీరు అవుతోంది.

● కరీంనగర్ స్పెషల్-సంగీత దంపతులు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రం. వీరు కొల్తూరుకు వలస వచ్చారు. అద్దె ఇంట్లో ఉంటూ ఇద్దరు కుమారులను పోషించుకుంటున్నారు. పెద్ద కుమారుడు మణికంఠ(13) చెరువులో పడి మృతి చెందడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోయింది. ● కొల్తూరు గ్రామానికి చెందిన సలెంద్రకరుణాకర్ యాదవ్-లావణ్య దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వీరిలో చిన్నవాడైన హర్షవర్ధన్‌యాదవ్(11) పండగపూట చెరువులో పడి చనిపోవడంతో జీర్ణించుకోలేకపోతున్నారు.

మున్నేరులో రసాయన వ్యర్థాలను కలిపే యత్నం

లారీని అడ్డుకున్న స్థానికులు

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: హైదరాబాద్ పరిధిలోని పలు రసాయన పరిశ్రమల నుంచి విడుదలైన వ్యర్థాలను లారీ ట్యాంకర్‌లో తీసుకొచ్చి మున్నేరులో కలిపేందుకు యత్నిస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఖమ్మం గ్రామీణ మండలం గుదిమళ్ల పంచాయతీ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. మున్నేరులో వ్యర్థాలను పోసేందుకు ఓ ట్యాంకర్ రాగా దాన్ని స్థానికులు అనుసరించి అడ్డుకున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్యాంకర్‌ను ఠాణాకు తీసుకెళ్లేందుకు యత్నించగా స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో ఇలా రసాయన వ్యర్థాలతో వచ్చిన వాహనాన్ని పట్టుకుని అప్పగిస్తే వెంటనే వదిలేశారని, అవే ట్యాంకర్లు మళ్లీ వస్తున్నాయని ఆరోపించారు. కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్లాలని పట్టుబట్టారు. చివరకు ట్యాంకర్‌ను ఠాణాకు తరలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు హైదరాబాద్‌కు చెందిన లారీ డ్రైవర్ కృష్ణ, యజమాని మధుసూదన్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపారు.

పదిలో నాలుగు కంపెనీలు ఇక్కడే

ఐటీ, ఫార్మాలకు మించి ఉపాధి కల్పిస్తున్న ఎంఎస్ఎంఈ రంగం



ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ అనగానే ఐటీ, ఫార్మా రంగాలే గుర్తుకొస్తాయి. ఈ రెండింటికి మించిన ఉపాధి కల్పిస్తున్న మరో రంగముంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈలు). తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఎంఈలలో 40 శాతం రాజధాని పరిధిలోని 3 జిల్లాల్లోనే ఉన్నాయి. గుండు సూదులు మొదలు క్షిపణులు, రాకెట్లలో ఉపయోగించే విడిభాగాల వరకు నగరంలోనే ఉత్పత్తి అవుతాయి. డీఆర్‌డీవో చేపట్టే ప్రయోగాల్లో ఉపయోగించే పరికరాలను రూపొందించే సంస్థలే 2వేల దాకా ఉంటాయి. కేంద్రం తీసుకొచ్చిన ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో తెలంగాణ నుంచి 8.93 లక్షల ఎంఎస్ఎంఈలు నమోదైతే.. నగరంలోని మూడు జిల్లాల్లోనే 3.58 లక్షలు ఉన్నాయి. సేవల రంగం, ఆహార ప్రాసెసింగ్, ఇంజినీరింగ్, వస్త్ర, ఆటో కంపోనెంట్స్, ఆరోగ్య, జీవశాస్త్రాలు, ప్లాస్టిక్, పాలిమర్స్, ఎలక్ట్రానిక్స్, ఐటీ హార్డ్‌వేర్, ఆభరణాల వరకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో తయారు చేస్తుండటంతో లక్షల మంది ఉపాధి పొందుతున్నారు.

మహిళలే ఔత్సాహికవేత్తలుగా..

ఎంఎస్ఎంఈ రంగంలో మహిళా ఔత్సాహికవేత్తలు పెరుగుతున్నారు. రాష్ట్రంలో ప్రతి వెయ్యి మంది మహిళల్లో ఒకరు ఎంఎస్ఎంఈ సంస్థను నడుపుతున్నారు. 58,644 మంది మహిళా ఔత్సాహికవేత్తలు వేర్వేరు రంగాల్లో సంస్థలను ఏర్పాటు చేశారు. రూ.వేల కోట్ల వ్యాపారం చేస్తున్నారు. మహిళల పేరుతోనే పారిశ్రామిక వాడలు ఉన్నాయి. వీరి భాగస్వామ్యం మరింత పెంచేదిశగా సర్కారు చొరవ చూపుతోంది.

ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రకారం ఎంఎస్ఎంఈలు

తెలంగాణ వ్యాప్తంగా **8,93,790**

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో **3,58,563**

తెలంగాణలో నగరం వాటా **40%**

మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో ఎంఎస్ఎంఈలు **25,000** (ఉత్పత్తి, సేవల రంగంలో)

గృహిణులకు శిక్షణతో...

ఎంఎస్ఎంఈలలో చాలా మార్పులొస్తున్నాయి. అందుకు తగ్గ నైపుణ్యం కలిగిన మానవవనరుల కొరత ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఇంతకుముందు పనిలో చేరాక నైపుణ్యాలు అలవర్చుకున్న వారే అధికం. ఆటోమేషన్, రోబోటిక్స్ వంటి సాంకేతికతల నేపథ్యంలో అందుకు తగ్గ నైపుణ్యాలు అవసరం అంటున్నాయి పరిశ్రమలు. కొత్తగా తెచ్చిన పాలసీతో నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పట్టణాల్లో మిగతా వర్గాలతో పోలిస్తే మహిళలకు ఎంఎస్ఎంఈలు అనుకున్న స్థాయిలో పని కల్పించలేకపోయాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ వర్గం లక్ష్యంగా నైపుణ్యాలు నేర్పిస్తే ఎంఎస్ఎంఈ రంగం మరింతగా విస్తరించేందుకు అవకాశం ఉంటుందంటున్నారు.

జంతువులతో వచ్చే వైరస్‌లే తీవ్ర ప్రమాదకరం

'ఈనాడు'తో ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ రంగారెడ్డి బుర్రి



ఈనాడు, హైదరాబాద్: "భవిష్యత్తులో జంతువుల ద్వారా వచ్చే వైరస్‌లే ప్రమాదకరంగా పరిణమించనున్నాయి. సాధారణ ఫ్లూ జ్వరాలను తొందరగా తగ్గించుకునేందుకు అపరిమితంగా యాంటీ బయాటిక్స్ మందులు వినియోగించడంతో మన శరీరాలకు యాంటీ బయాటిక్స్ మోతాదు పనిచేయక యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పెరిగింది. శాశ్వత మహమ్మారిగా మారిన దీన్ని నియంత్రించేందుకు ప్రభుత్వంతో పాటు విశ్వవిద్యాలయాలు, ఫార్మా, వైద్య రంగాల నిపుణులతో కలిసి టాస్క్‌ఫోర్స్ ప్రారంభించనున్నామ"ని ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ బుర్రి రంగారెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో గ్లోబల్ సౌత్ కాన్ఫరెన్స్ సదస్సును నిర్వహిస్తున్న ఆయన 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. యాంటీ మైక్రోబియల్ కారణంగా గతేడాది ప్రపంచవ్యాప్తంగా యాభై లక్షల మంది మృతిచెందారని తెలిపారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే...

అడవి జంతువులకు వచ్చే జబ్బులు మనుషుల్లోకి ..

అడవి జంతువుల్లో వస్తున్న జబ్బులు వైరస్‌లుగా మారి ఉత్పరివర్తనాలు చెంది మనుషుల శరీరాల్లోకి వెళుతున్నాయి. గబ్బిలాల ద్వారా వచ్చిన వైరసే కొవిడ్... తాజాగా ఎం-పాక్స్, కొద్దినెలల కిందట నిపా వైరస్‌లు ఈ కోవకు చెందినవే. అందుకే అటవీ ప్రాంతాల్లో జంతువుల పరిరక్షణ చాలా కీలకం. భవిష్యత్తులో కొవిడ్-19 తరహా వైరస్‌లు మరిన్ని సోకే ప్రమాదం పొంచిఉందని వైద్యరంగ నిపుణులు చెబుతున్నారు. ఆఫ్రికా దేశాలు, మధ్య ప్రాచ్య దేశాలు, చైనాలో ఈ తరహా వైరస్‌లు పెరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇక మన ఇళ్లలో ఉండే పెంపుడు జంతువుల కారణంగా కూడా వైరస్‌లు సోకే అవకాశాలున్నాయి. అందుకే ముందు జాగ్రత్త చర్యగా వాటికి టీకాలు వేయించాలి. కుక్కలను పెంచుకునేవారు మరిన్ని జాగ్రత్తలు పాటించాలి.

ప్రత్యేక టాస్క్‌ఫోర్స్.. కార్యాచరణ.. శ్వేతపత్రాలు

రోజురోజుకు పెరుగుతున్న యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్సీ తీవ్రతను తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్రాల తరపున చేపట్టిన చర్యలు మరింత ప్రణాళికాబద్ధంగా ఉండేందుకు.. విశ్వవిద్యాలయాల్లోని పరిశోధకులు, వైద్యరంగ నిపుణులు, ఫార్మా సంస్థల ప్రతినిధులతో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేయనున్నాం. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్సీ(ఏఎంఆర్)ను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కార్యాచరణను ఈ టాస్క్‌ఫోర్స్ బృందం ముందుకు తీసుకెళ్లనుంది. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో క్లినిక్‌లు, ఆసుపత్రులు నిర్వహిస్తున్న ప్రైవేటు వైద్యులు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు.. వారి వద్దకు వచ్చే ప్రజలు, రోగులకు అనవసరంగా యాంటీ బయాటిక్స్ మందులు సూచించవద్దని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెళ్లేలా టాస్క్‌ఫోర్స్ బృందం చర్యలు చేపట్టనుంది.

వెలుగుతూ..ఆరిపోతూ!

- పీవీఎన్ఆర్ దారిలో చిమ్మచీకట్లు
- నిర్వహణ పట్టించుకోని హెచ్ఎండీఏ

ఈనాడు, హైదరాబాద్: అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుతో అనుసంధానమైన కీలక రహదారి పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే నిర్వహణను మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) గాలికొదిలేసింది. వెలుగుతూ... ఆరిపోతున్న విద్యుత్తు దీపాలతోపాటు... రోడ్డుపై గుంతలతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రహదారి కింద నుంచి కూడా భారీ సంఖ్యలో వాహనాలు ఎయిర్‌పోర్టు ఇతర ప్రాంతాలకు వెళ్లి వస్తుంటాయి. ఫ్లైఓవర్ కింద వైపు దీపాలు అమర్చడం వల్ల ఆ కాంతి నేరుగా రహదారిపై పడి వాహనాల రాకపోకలకు సులువుగా ఉంటోంది. కొంతకాలంగా అవి సక్రమంగా వెలగడం లేదు. రేతిబౌలి జంక్షన్ నుంచి అత్తాపూర్ వరకు.. కొంతసేపు వెలుగుతూ.. మరికొంతసేపు ఆరిపోతున్నాయి.



లైట్లు వెలిగినప్పుడు ఇలా..

వర్షం పడితే జలపాతాలే...

భారీ వర్షం పడితే ఫ్లైఓవర్ కింద నుంచి వెళ్లడం ద్విచక్ర వాహనదారులకు సాహసమే. వంతెనపై నుంచి వరద కిందకు వచ్చేలా ఉన్న వ్యవస్థ పలు ప్రాంతాల్లో దెబ్బతింది. గడ్డిఅన్నారం, అత్తాపూర్ తదితర ప్రాంతాల్లో ఫ్లైఓవర్ నుంచి వరద జలపాతాన్ని తలపిస్తోంది. కింద నుంచి వెళ్లే వాహనదారులు తడిసి ముద్ద అవుతున్నారు. మొత్తం 11.5 కిలోమీటర్ల రహదారి పక్కన ఇంకుడు గుంతలు నిర్మించి వరదను వాటిలోకి మళ్లిస్తే ఏటా కొన్ని లక్షల లీటర్ల నీటిని భూగర్భంలోకి పంపే అవకాశం ఉంది.

వాన నీరు ఆగడంతో...

ఫ్లైఓవర్‌పైనా పలు ప్రాంతాల్లో గుంతలు దర్శనమిస్తున్నాయి. గడ్డిఅన్నారం వద్ద పైకి వెళ్లే ర్యాంపు మొదట్లో గుంత మాదిరి ఏర్పడి వర్షపు నీరు భారీ ఎత్తున ఆగుతోంది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు.

ప్రజారోగ్య పటిష్టతకు టీఎంసీ కృషి భేష్



డా.క్రిస్టినా చోంగ్తూకు జ్ఞాపిక అందజేస్తున్న టీఎంసీ ఛైర్మన్ డా.కె.మహేష్‌కుమార్, డా.జి.శ్రీనివాస్

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: ప్రజారోగ్యాన్ని పటిష్టం చేయడంలో తెలంగాణ వైద్య మండలి(టీఎంసీ) చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి డా.క్రిస్టినా చోంగ్తూ పేర్కొన్నారు. కోఠి డీఎంహెచ్ఎస్ ఆవరణలో అన్ని హంగులతో నూతన భవన సముదాయంలోకి తరలించిన టీఎంసీ కార్యాలయాన్ని కౌన్సిల్ ఛైర్మన్ డా.మహేష్‌కుమార్, వైస్‌ఛైర్మన్ డా.జి.శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా.లాలయ్య, టీవీవీపీ కమిషనర్ డా.అజయ్‌కుమార్ తదితరులతో కలిసి ప్రారంభించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన టీఎంసీ బృందం అనేక సంస్కరణలతో ముందుకు సాగుతుందన్నారు. టీఎంసీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ మాట్లాడుతూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్న అర్హత లేని(నకిలీ) వైద్యులను కట్టడి చేస్తూ.. వైద్యవిద్యను బలోపేతం చేస్తూ.. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు.

ఉద్యానాల్లో చిన్నారులకు చోటేది?

'కోటి మంది నివసించే రాజధానిలో పిల్లలు ఆడుకునేందుకు సరైన పార్కులు లేవు. చెట్లు, కుర్చీలు, చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు మాత్రమే అనే అభిప్రాయానికి అతుక్కుపోయారు. దాన్నుంచి జీహెచ్‌ఎంసీ బయటపడాలి. చిన్నారుల జీవితంలో ఆటపాటలు భాగం కావాలి. అందుకు బల్దియా బాధ్యత తీసుకోవాలి. ఎకరం, అంతకు మించి విస్తీర్ణమున్న అన్ని పార్కుల్లో పిల్లలు ఆడుకునేందుకు వసతులు ఏర్పాటు చేయాలి.' **- రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి (ఇటీవల ఓ సమావేశంలో అధికారులకు చేసిన దిశానిర్దేశం ఇది.)**

ముఖ్యమంత్రి సూచనలతో పార్కుల అభివృద్ధికి జీహెచ్ఎంసీ పార్కుల విభాగం చర్యలకు శ్రీకారం చుట్టింది. త్వరలోనే క్రీడా వసతులను ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు. కేబీహెచ్‌బీ రోడ్డు నం.1, యూసఫ్‌గూడ, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ పార్కు స్థలాలు క్రీడా ప్రాంగణాలుగా మారాయి.

- అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- చిన్నారులకు ఆడుకునే వసతులు కల్పించాలని సూచన



జీహెచ్‌ఎంసీనే అక్కడ క్రీడా వసతులను అభివృద్ధి చేసి నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించింది. అదే అదనుగా కొందరు అధిక రుసుం వసూలు చేస్తున్నారు. ఇటీవల కావూరి హిల్స్ పార్కు స్థలాన్ని కాలనీ సంఘమే ప్రైవేటు వ్యక్తులకు 25ఏళ్లపాటు లీజుకిచ్చిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. లీజుకు తీసుకున్న ప్రైవేటు వ్యక్తి పార్కులో టెన్నిస్, వాలీబాల్, ఇతరత్రా క్రీడా వసతులను అభివృద్ధి చేసి అధిక రుసుములను వసూలు చేయడం ప్రారంభించారు. స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి పార్కును రక్షించింది.

919 కాలనీ పార్కులు..

● బంజారా చెరువు వద్దనున్న ఎమరాల్డ్ మిఠాయి దుకాణం ఎదురుగా త్రిభుజాకారంలో చిన్న పార్కు ఉంటుంది. అందులో మొక్కలు నాటి, రెండు బెంచీలను వేసి జీహెచ్‌ఎంసీ చేతులు దులిపేసుకుంది. ఖైరతాబాద్ సర్కిల్‌లోని నవీన్‌నగర్ ప్రధాన రహదారిపై చిన్నపాటి త్రిభుజాకార ఖాళీ స్థలం చెత్త కుప్పగా మారింది. ఆనంద్‌నగర్‌కాలనీ, వెంకటరమణకాలనీ, పద్మకాలనీల్లోని పార్కులన్నీ ఉదయం, సాయంత్రం నడకకు ఉపయోగపడుతున్నాయి.

● బంజారాహిల్స్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ వద్ద బటర్‌ఫ్లై పార్కుకు ఇటీవలి వరకు ఉదయం 10గంటలకే తాళం వేసేవారు. పక్కనున్న ఓబుల్ రెడ్డి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదు చేయడంతో సిబ్బంది పగటి పూట తాళం వేయట్లేదు.

- ఈనాడు, హైదరాబాద్



బంతిపూల తోట.. బతుకమ్మల వేళ

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండగ వేళ.. ఓ రైతు సాగు చేసిన బంతిపూల తోట ఎరుపు, పసుపు రంగుల పువ్వులతో విరబూసింది. నగర శివారు కందుకూరు మండలంలో కొత్తగూడ నుంచి పులిమామిడి దారిలోని పొలంలో ఈ తోట వాహనదారులను ఆకట్టుకుంటోంది. -న్యూస్‌టుడే, కందుకూరు

ముదిరాజ్ వధూవరుల రిజిస్ట్రేషన్ నేడు, రేపు



సోమాజిగూడ, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన ఈనాడు పెళ్లిపందిరి ఆధ్వర్యంలో ముదిరాజ్ సామాజిక వర్గ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోందని నిర్వాహకులు తెలిపారు. సోమాజిగూడలోని ఈనాడు కార్యాలయంలో ఈనెల 5, 6వ తేదీల్లో (శని, ఆదివారాల్లో) ఈ కార్యక్రమం జరగనుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, వారి కుటుంబ సభ్యులు ఈ రెండు రోజుల్లోనూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పాల్గొని ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం 91543 40820, 91549 92572 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారానూ చేసుకోవచ్చని, అలాంటి వారు వధూవరుల ఫోటోలు, బయోడేటా పైన సూచించిన నంబర్లకు వాట్సప్‌లో పంపాలని తెలిపారు.

ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్న మాజీ హోం గార్డుకు రిమాండ్

సికింద్రాబాద్ : ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న మాజీ హోంగార్డును పోలీసులు రిమాండుకు తరలించారు. శుక్రవారం చిలకలగూడ ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తూర్పు మండల అదనపు డీసీపీ నరసయ్య, ఏసీపీ జైపాల్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డీఐ రమేష్ గౌడ్ వివరాలు వెల్లడించారు. చిలకలగూడలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఉన్న అబ్రహం జాన్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. గాంధీ ఆసుపత్రి, మెట్రో పార్కింగ్ ప్రదేశంలో నిలిపి ఉన్న వాహనాలను అపహరిస్తున్నట్లు జాన్ తెలిపాడని పేర్కొన్నారు. నిందితుడి నుంచి 8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. జాన్ గతంలో హోంగార్డుగా పని చేసి మానేశాడు. ఆర్థిక సమస్యలు తలెత్తడం, మత్తు పదార్థాలకు కూడా బానిసవడంతో దొంగతనాల బాట పట్టినట్లు పోలీసులు తెలిపారు.

దొంగతనం నింద తట్టుకోలేక ఒకరి ఆత్మహత్య

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: ఫోన్లు పోయాయని.. నీవే తీశావని నింద వేయడంతో మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పటాన్‌చెరు ఎస్సై అంబర్య తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామానికి శ్యామ్‌ప్రసాద్(26) అనే వ్యక్తి ఐనోల్ గ్రామం టీఆర్‌ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరంలో వైద్యసేవలు పొందేందుకు రెండు రోజుల నుంచి అక్కడే ఉంటున్నాడు. శిబిరంలో పక్కన ఉన్నవారి ఫోన్లు చోరీకావడంతో శ్యామ్‌ప్రసాద్‌ను అనుమానించారు. దీంతో మనస్తాపం చెందిన అతను గురువారం రాత్రి నాలుగో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య యత్నం చేసుకోబోయాడు. కిందపడి కాళ్లు విరిగి తీవ్రంగా గాయాలవ్వడంతో అతన్ని బీరంగూడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దాదాపు అర్ధరాత్రి సమయంలో మృతి చెందాడు. మృతుని సోదరుడు ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పలు ప్రాంతాల్లో భారీ వర్షం

మెహిదీపట్నంలో 5 సెం.మీ.

ఈనాడు, హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆసిఫ్‌నగర్, బండ్లగూడ, గోల్కొండ ప్రాంతాల్లో అరగంట నుంచి గంట పాటూ జోరుగా కురిసింది. రహదారి లోతట్టు ప్రాంతాల్లో అడుగు లోతు వరద పారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. మెహిదీపట్నంలో 50.5 మి.మీ. అత్యధిక వర్షపాతం నమోదైంది. కంచన్‌బాగ్‌లో 48.3 మి.మీ., ఆసిఫ్‌నగర్‌లో 46.5 మి.మీ, కందికల్‌గేటు వద్ద 39.5 మి.మీ. వర్షం కురిసింది. లంగర్‌హౌస్‌లో 35.3, చాంద్రాయణగుట్టలో 30.5, డీఎంఆర్‌ఎల్‌లో 23.5, నాగోల్‌లో 19.8, జూపార్కు వద్ద 15.8 మి.మీ. వర్షపాతం నమోదైంది.

స్వరాష్ట్రాల్లో తెలుగుకు నిరాదరణ



పురస్కార గ్రహీతలతో తనికెళ్ల భరణి, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డా.జుర్రు చెన్నయ్య, డా.వసుంధరారెడ్డి, సుమతీనరేంద్ర తదితరులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: తేనెకన్న తీయనైన తెలుగు భాషకు స్వరాష్ట్రాల్లోనే నిరాదరణకు గురవ్వడం బాధాకరమని ప్రముఖ సినీనటుడు, దర్శకుడు తనికెళ్ల భరణి అన్నారు. శుక్రవారం రాత్రి బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో 2024 ఏడాదికిగాను ఎనిమిది మంది సాహితీవేత్తలకు పురస్కారాలను ప్రదానం చేశారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జుర్రు చెన్నయ్య స్వాగతం పలికారు. ఆచార్య కాత్యాయని విద్మహే, డా.పి.భాస్కరయోగి, మోతుకూరి నరహరి, ఆచార్య ఎస్.భక్తవత్సలరెడ్డి, నాగవరం బలరామ్, డా.వెలుదండ సత్యనారాయణ, రేడియం, డా.తిరుమల శ్రీనివాసాచార్యల పురస్కార పత్రాలు, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. సభలో సాహితీవేత్తలు డా.వసుంధరారెడ్డి, ఆచార్య సుమతీనరేంద్ర, డా.సి.లక్ష్మీ రెడ్డి పాల్గొన్నారు.





రహదారి.. దాటాలంటే దడే

విజయవాడ మార్గాన్ని ఎక్స్‌ప్రెస్ వేగా విస్తరిస్తున్న నేపథ్యంలో అటూఇటూ రాకపోకలు సాగించేందుకు స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిని దాటేందుకు చాలా దూరం ప్రయాణించాల్సి రావడంతో అడ్డదారులు వెతుక్కుని ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు.

బతికుండానే.. చనిపోయినట్లు ధ్రువపత్రం

- రూ.కోటి విలువైన స్థలం రిజిస్ట్రేషన్
- భారాస మహిళా నేత, ఐదుగురి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ కె.సురేశ్‌కుమార్, పక్కన అదనపు డీసీపీ సత్యనారాయణ

జీడిమెట్ల, న్యూస్‌టుడే: ఓ ఖాళీ స్థలంపై కన్నేసిన కొందరు.. ఏకంగా ఆ స్థల యజమాని మృతి చెందినట్లు నకిలీ ధ్రువపత్రాన్ని సృష్టించారు. సబ్ రిజిస్ట్రార్ సాయంతో రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. ఇందులో కీలక సూత్రధారిగా ఉన్న భారాస మహిళా నేత, మరో ఐదుగురిని అరెస్టుచేశారు. షాపూర్‌నగర్‌లోని బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు డీసీపీ సత్యనారాయణ, బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌తో కలిసి డీసీపీ కె.సురేశ్‌కుమార్ వివరాలను వెల్లడించారు. ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేశ్‌కు సుభాష్‌నగర్-వెంకటాద్రినగర్‌లో 200 గజాల స్థలం ఉంది. ఆ స్థలం ఖాళీగా ఉన్నట్లు సుభాష్‌నగర్‌కు చెందిన భారాస మహిళా నేత పద్మజారెడ్డి, అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క(32) గుర్తించింది. హయత్‌నగర్‌కు చెందిన రేపాక కరుణాకర్(34)ను సంప్రదించింది. రూ.3.50 లక్షలు చెల్లించి నకిలీపత్రాల తయారీకి ఒప్పందం చేసుకుంది. ఇంటి యజమాని 1992లోనే మృతి చెందినట్లు మరణ ధ్రువపత్రం సృష్టించారు. రవిశంకర్ అనే వ్యక్తిని అతడి కుమారుడిగా సృష్టించారు. ఆధార్ కేంద్రం ఆపరేటర్‌గా గగనం నరేంద్ర(25) సహకారంతో హరీశ్ అనే వ్యక్తిని రవిశంకర్‌గా చూపించేందుకు నకిలీ పాన్‌కార్డు తయారు చేయించారు. దాంతో ఆధార్‌లో పేరు మార్పులు చేశారు. 2023 ఫిబ్రవరిలో కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అప్పటి అధికారిణి జ్యోతి సాయంతో పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమలకుమారికి ఈ స్థలాన్ని రవిశంకర్ విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ పూర్తి చేయించారు. నిందితుల వద్ద పోలీసులు నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, స్కానర్ తదితర పరకరాలను స్వాధీనం చేసుకున్నారు. అశోక్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు.

'ఎస్సీ ఉద్యోగాల భర్తీపై సీఎంకు సాష్టాంగ నమస్కారం'



సాష్టాంగ నమస్కారం చేస్తున్న దండోరా నాయకులు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఎస్సీ రిజర్వేషన్‌ను ఉప వర్గీకరణ చేసి ఎస్సీలకు కేటాయించిన ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి సమీపంలో తెలంగాణ మాదిగ దండోరా నేతలు శుక్రవారం సీఎంకు సాష్టాంగ నమస్కారం దండోరా పేరుతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి దేవని సతీష్ మాదిగ ఆధ్వర్యంలో సీఎం ఇంటి వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో నేతలంతా అక్కడే రోడ్డుపై సాష్టాంగ నమస్కారం పెడుతూ ఆందోళన నిర్వహించారు. అక్టోబరు 9న ఎల్బీ స్టేడియంలో జరిగే డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకంలో ఎస్సీల వాటా 15 శాతం పక్కకు పెట్టాలనీ.. చెరువులను, కుంటలను హైడ్రా పేరుతో కాపాడినట్లు మాదిగల ఉద్యోగాలను కబ్జా చేస్తున్న వారి నుంచి కాపాడాలన్నారు. తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షుడు శ్యాంసుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మోజెస్ మాదిగ పాల్గొన్నారు.

చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

ఈనాడు డిజిటల్, హైదరాబాద్ : హైదరాబాద్‌ను చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ అధికారులను ఆదేశించారు. అడిషనల్, జోనల్ కమిషనర్లతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆమ్రపాలి మాట్లాడుతూ.. జోనల్ కమిషనర్లు, ఎస్.ఎస్. డబ్ల్యూ ఇంజినీర్లతో చర్చించి తుది నివేదికను రెండు రోజుల్లో అందజేయాలని శానిటేషన్ ఏసీని కోరారు. స్వచ్ఛ ఆటో వాహనాలకు జీపీఎస్ లింక్ ఇచ్చినందున రూట్ మ్యాప్ తయారు చేసి ఆ మ్యాప్ ప్రకారం ఇంటింటికీ చెత్త సేకరణ పూర్తి స్థాయిలో చేసే విధంగా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు.

లౌడ్ స్పీకర్లకు ఏసీపీల అనుమతి తప్పనిసరి

రాయదుర్గం, న్యూస్‌టుడే: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శుభకార్యాలు, సభలు, సమావేశాల్లో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయాలనుకునే వారు సంబంధిత ఏసీపీల నుంచి తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని కమిషనర్ అవినాశ్ మహంతి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కార్యక్రమాలను మూడు కేటగిరీలుగా విభజించారు. 1963 లైసెన్సింగ్, వినియోగ చట్టం కింద ఈ నిబంధనలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, వాయిస్ పొల్యూషన్ కంట్రోల్ చట్టం-2000 ప్రకారం చర్యలకు ఉపక్రమించినట్లు వెల్లడించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో డీసీపీ నుంచి లైసెన్స్ లేకుండా సౌండ్ సిస్టమ్స్ నిర్వాహకులు (వ్యాపారులు) సభలు, సమావేశాల్లో లౌడ్ స్పీకర్లను ఏర్పాటు చేయకూడదని కమిషనర్ అవినాశ్ మహంతి స్పష్టం చేశారు.

శంకర్‌పల్లిలో రామ్‌రాజ్ షోరూం ప్రారంభం



షోరూం ప్రారంభిస్తున్న రామచంద్రయ్య

చేవెళ్ల, న్యూస్‌టుడే: శంకర్‌పల్లి పట్టణంలో రామ్‌రాజ్ నూతన షోరూంను వనవాసి కల్యాణ్ ఆశ్రమ సీనియర్ ప్రచారక్ కోరిగింజ రామచంద్రయ్య శుక్రవారం ప్రారంభించారు. అన్ని వసతులతో వినియోగదారులను ఆకట్టుకునేలా షోరూం ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, లావణ్య, ప్రవీణ్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్ సాగర్‌లో కాలుష్యం పైపైకి!

ఈనాడు, హైదరాబాద్



గణేష్ విగ్రహాల నిమజ్జన సమయంలో హుస్సేన్ సాగర్‌లో విపరీతమైన జల కాలుష్యం నమోదైందని కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) వెల్లడించింది. లేపాక్షి హ్యాండిక్రాఫ్ట్స్ వైపు ఐదు చోట్ల క్రోమియం అధిక మోతాదులో ఉన్నట్టు నిర్ధారించింది. విగ్రహాల నిమజ్జనానికి ముందు, తర్వాత జలాశయం చుట్టు పక్కల ఆరు ప్రాంతాల్లో నీటి నాణ్యత పరీక్షించిన పీసీబీ తాజాగా ఫలితాలను వెల్లడించింది. ఎన్టీఆర్ పార్కు వద్ద రెండు చోట్ల, లుంబినీ పార్కు సమీపంలో, నెక్లెస్‌రోడ్, లేపాక్షి హ్యాండిక్రాఫ్ట్స్, బుద్ధ విగ్రహం వద్ద అనేక శాంపిళ్లను సేకరించిన అధికారులు ల్యాబ్‌కు పంపారు. నీటిలోని టీఎస్ఎస్(టోటల్ సస్పెండెడ్ సాలిడ్స్), టీడీఎస్(టోటల్ డిజాల్వుడ్ సాలిడ్స్), డీవో(డిజాల్వుడ్ ఆక్సిజన్), సీవోడీ(కెమికల్ ఆక్సిజన్ డిమాండ్), బీవోడీ(బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్), టోటల్ కొలిఫామ్, ఫీకల్ కొలిఫామ్ స్థాయులు ఎలా ఉన్నాయో వెల్లడించారు.

- నిమజ్జనాల అనంతరం పీసీబీ అధ్యయనం
- గతేడాదితో పోలిస్తే మారని తీరు

నిర్ధారించింది ఇదీ.. ● విగ్రహాల నిమజ్జనం వేళ అన్ని చోట్ల టీఎస్ఎస్(టోటల్ సస్పెండెడ్ సాలిడ్స్- నీటి అడుగున చేరే మలినాలు), టర్బిడిటీ ఎక్కువ మోతాదులో ఉంది. తర్వాత తగ్గినా, నిమజ్జనం ముందున్న స్థాయికి మాత్రం చేరుకోలేదు. ● ఎన్టీఆర్ పార్కు, బుద్ధ విగ్రహం, లుంబినీ పార్కు వద్ద అత్యధిక మోతాదులో టీడీఎస్(టోటల్ డిజాల్వుడ్ సాలిడ్స్) నమోదైంది. దీంతో చర్మంపై దుద్దుర్ల సమస్యలు ఉత్పన్నమవుతాయి. ● కెమికల్ ఆక్సిజన్ డిమాండ్(సీవోడీ), బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్(బీవోడీ) స్థాయిలు పెరిగిపోయాయి. బీవోడీ పెరిగితే కాలుష్యం పెరిగినట్టే అని నిపుణులు చెబుతున్నారు. లీటరు నీటిలో 3 ఎంజీల కంటే ఎక్కువ నమోదు కాకూడదు. అన్ని ప్రాంతాల్లో అంతకు మించి నమోదైంది. ● జలచరాల మనుగడకు అవసరమైన డిజాల్వుడ్ ఆక్సిజన్(డీవో) లీటరు నీటిలో 4ఎంజీల కంటే తక్కువగా ఉండకూడదు. చాలా చోట్ల 2.5-4 మధ్య నమోదైంది. ● గతేడాదితో పోలిస్తే ఎన్టీఆర్ పార్కు ప్రాంతం మినహా ఇతర ప్రాంతాల్లో టీడీఎస్ స్థాయులు ఒకేలా ఉన్నాయి. ఎన్టీఆర్ పార్కు, లుంబినీ పార్కు, నెక్లెస్‌రోడ్ ప్రాంతాల్లో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ తక్కువగా నమోదైంది.

ప్రాణం తీసిన చిన్ననాటి స్నేహం



మనోజ్ కుమార్, స్పందన

మియాపూర్, న్యూస్‌టుడే: మియాపూర్ ఠాణా పరిధిలో గతనెల 30న సంచలనం సృష్టించిన యువతి స్పందన హత్య కేసులో మిస్టరీని పోలీసులు ఛేదించారు. చిన్ననాటి స్నేహితుడే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ వివరాలను మియాపూర్ సీఐ దుర్గా రామలింగ ప్రసాద్ వెల్లడించారు. మియాపూర్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ కాలనీ సీబీఆర్ ఎస్టేట్స్‌లో ఉండే స్పందన గతంలో ఓ ప్రైవేటు బ్యాంకులో పని చేసి మానేసింది. భర్తతో మనస్పర్థలు రావడంతో ప్రస్తుతం తల్లితో కలిసి ఇంటి వద్దే ఉంటోంది.

ప్రేమ పేరుతో వేధింపులు.. ఒంటరిగా ఉంటున్న ఆమెకు దగ్గరయ్యేందుకు చిన్ననాటి స్నేహితుడు ఏలూరుకు చెందిన మనోజ్ కుమార్ అలియాస్ బాలు ప్రయత్నాలు ప్రారంభించాడు. ప్రేమిస్తున్నానంటూ కొంతకాలంగా ఆమె వెంట పడుతున్నాడు. మనోజ్ కుమార్ ప్రేమ ప్రతిపాదనకు ఆమె అంగీకరించకపోవడంతో హత్య చేయాలని పథకం పన్నాడు. గతనెల 30న స్పందన తల్లి విధుల నిమిత్తం పాఠశాలకు వెళ్లగా ఆమె ఒంటరిగా ఉందని ఇంటికి వచ్చాడు. తన వెంట తెచ్చుకున్న గ్రానైట్ రాయితో ఆమె తలపై మోది స్క్రూడ్రైవర్‌తో మొహంపై దాడి చేసి హత్య చేశాడు. తరువాత కొన్ని వివరాలను స్నేహితుడి మాదిరిగా పోలీసులకు అందించే యత్నం చేశాడు. హత్య చేయడంతో పాటు ఎటువంటి బెరుకు లేకుండా తాపీగా తిరిగి స్పందన ఇంటికి చేరుకుని అందరితో కలివిడిగా ఉంటూ అనుమానం రాకుండా నటించాడు. సీసీ కెమెరాల దృశ్యాలు, సెల్‌ఫోన్ లోకేషన్ ఆధారంగా పలు కోణాల్లో విచారించడంతో ఈ హత్య వ్యవహారం వెలుగు చూసింది.

ఐటీ కారిడార్‌లో ఇన్‌స్పెక్టర్ల బదిలీ

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి ఠాణా, మాదాపూర్ ట్రాఫిక్ ఠాణాలో పనిచేస్తున్న ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ శుక్రవారం సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ● గచ్చిబౌలి ఠాణా ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.ఆంజనేయులు సైబరాబాద్ ఈఓడబ్ల్యూ విభాగానికి బదిలీ అయ్యారు. ● గచ్చిబౌలి డీఐగా పనిచేస్తున్న కె.శ్రీనివాస్‌గౌడ్ శంకర్‌పల్లి ఎస్‌హెచ్‌ఓగా బదిలీపై వెళ్తున్నారు. ● శంకర్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న మహ్మద్ హబీబుల్లా ఖాన్ గచ్చిబౌలి ఠాణా ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు. ● మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జి.నర్సయ్య షాద్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వెళ్తున్నారు ● షాద్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బి.సత్యనారాయణ మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు.

సహాయ టీపీఓకు ముందస్తు బెయిలు

ఈనాడు, హైదరాబాద్: నిజాంపేట ప్రగతి నగర్‌లోని ఎర్రకుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలకు అనుమతించారన్న కారణంగా హైడ్రా ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో హెచ్‌ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి ఎం.సుధీర్‌కుమార్‌కు హైకోర్టు శుక్రవారం ముందస్తు బెయిలు మంజూరు చేసింది. సుధీర్‌కుమార్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జువ్వాడి శ్రీదేవి షరతులతో ముందస్తు బెయిలు మంజూరు చేశారు. హైడ్రా ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో నిందితుడిగా చందానగర్‌కు చెందిన జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఎన్.సుదాంశ్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి విచారణను ఈ నెల 22కు వాయిదా వేశారు.

చికెన్ ధరలు

ఫాంరేటు	114-00
రిటైల్	136-00
డ్రెస్డ్	197-00
స్కిన్‌లెస్	224-00

స్నాప్‌చాట్.. నేరగాళ్ల స్పాట్

ఈనాడు, హైదరాబాద్

● గతేడాది సెప్టెంబరులో బెంగళూరులోని నైజీరియన్ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న లింకును టీజీన్యాబ్ ఛేదించింది. సినీ ప్రముఖులూ నిందితుల దగ్గర డ్రగ్స్ కొంటున్నట్లు గుర్తించారు. డ్రగ్స్ ముఠాను విని యోగదారులు ఎలా సంప్రదిస్తున్నారని ఆరా తీయగా స్నాప్‌చాట్ అని తేలింది. సందేశాలు అవతలి వ్యక్తులు ఎప్పటికప్పుడు అదృశ్యమవ్వడంతో దీని ద్వారా సంప్రదింపులు జరిపేవారని తేలింది.

● తన కుమార్తె నగ్నచిత్రాలు సేకరించి ఓ వ్యక్తి వేధిస్తున్నాడని నగర సైబర్‌క్రైమ్ పోలీసులకు తండ్రి నుంచి ఫిర్యాదు అందింది. పోలీసులు దాదాపు 15 రోజులు దర్యాప్తు చేసి యువకుణ్ని అరెస్టు చేశారు. నిందితుడు స్నాప్‌చాట్‌లో బాలిక నగ్నచిత్రాలు సేకరించి.. ఇతరులకు షేర్ చేస్తున్నట్లు గుర్తించారు. యాప్‌లోని సౌలభ్యాల దృష్ట్యా ఈ మాధ్యమం ఉపయోగిస్తున్నట్లు తేలింది.



సందేశం.. ఫొటో ఏదైనా పంపించాక అవతలి వ్యక్తి చూడగానే వెంటనే అదృశ్యమవుతాయి. స్నేహితుడి జాబితాలో ఉంటే చాలు వాళ్లు ఎప్పుడు ఎక్కడున్నారో ప్రాంతంతో సహా ఇట్టే తెలుసుకోవచ్చు.. ఫొటోలు, వీడియోలు, క్విజ్, గేమ్స్ తదితర ఆకర్షణీయ ఫీచర్లు ఎన్నో ఉన్న ప్రముఖ సామాజిక మాధ్యమం స్నాప్‌చాట్ నేరగాళ్లకు అడ్డాగా మారుతోంది. కత్తికి రెండువైపులా పదును ఉన్నట్లు ఇందులోని ఫీచర్లకు ఆకర్షితులై యువత ఎక్కువగా యాప్‌ను వినియోగిస్తుంటే.. మోసగాళ్లు అంతే అనువుగా మార్చుకుంటున్నారు. లైంగిక వేధింపులు, అశ్లీల చిత్రాల షేరింగ్, డ్రగ్స్ విక్రయాలు, సైబర్ నేరాలు తదితర అనేక అసాంఘిక కార్యకలాపాల కోసం యాప్‌ను వినియోగిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడవుతోంది. ఇటీవల కళాశాల యువత డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల్ని వినియోగిస్తూ పోలీసులకు పట్టుబడుతున్నారు. వీరంతా వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ప్రత్యేక గ్రూపుల ద్వారా సంభాషణలు జరుపుతున్నట్లు గుర్తించారు. దీనిపై నిఘా పెంచి డ్రగ్స్ సరఫదారుల్ని కటకటాలు లెక్కించడంతో నేరగాళ్లు స్నాప్‌చాట్‌వైపు మళ్లుతున్నారు.

స్పందన ఆలస్యం.. దర్యాప్తునకు ఆటంకం

సైబర్, సెక్స్‌టార్షన్ వంటి నేరాల్లో అవతలి వ్యక్తుల సమాచారం బాధితులు తెలుసుకోలేరు. గుర్తుతెలియని నెంబర్ల నుంచి వీడియోలు, మార్ఫింగ్ ఫొటోలు పంపి వేధిస్తుంటారు. బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు స్నాప్‌చాట్ యూజర్ డేటా పొందడంలో ఆలస్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. ఫలానా యూజర్ ఐడీ వినియోగిస్తున్న వ్యక్తి డేటా కావాలని యాప్ నోడల్ అధికారుల్ని కోరినప్పుడు స్పందన ఆలస్యంగా ఉంటోందంటున్నారు. దీనివల్ల దర్యాప్తు ఆలస్యం తోపాటు నేరగాళ్లు తప్పించుకోవడానికి కొత్త మార్గాలు ఉపయోగిస్తున్నారు.

మున్నూరు కాపుల బతుకమ్మ సంబరాలు 6న



బ్రోచర్‌తో మంత్రి సురేఖ, మణికొండ వెంకటేశ్వర్‌రావు

అంబర్‌పేట, న్యూస్‌టుడే: మున్నూరుకాపుల బతుకమ్మ సంబరాలను ఈ నెల 6న కాచిగూడలోని మున్నూరు కాపు సంఘంలో నిర్వహించనున్నట్లు తెలంగాణ మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం కట్టెల సుభాష్, ప్రతినిధులు ప్రహ్లాద్, గోవింద్, బాలరాజు, మహిళా అధ్యక్షురాలు ప్రీతి, కల్పన, సుజాత తదితరులు మంత్రి కొండా సురేఖతో బ్రోచర్లు విడుదల చేయించారు.

ఒకేసారి నాలుగు విదేశీ వర్సిటీల్లో ప్రవేశాలు



లక్కినేని శర్మిష్ట

ఈనాడు, హైదరాబాద్: అర్థశాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చదవాలన్న లక్ష్యంతో నాలుగు ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు చేసుకున్న లక్కినేని శర్మిష్ట అరుదైన అవకాశాన్ని పొందారు. ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకూ ఆమె యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకానమిక్స్, యూనివర్సిటీ బొక్కోని, యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్‌లకు దరఖాస్తు చేసుకోగా అన్నింటి లోనూ ప్రవేశాలు లభించాయి.


పూజల్లో పాల్గొన్న భక్తులు, ఆలయ ప్రతినిధులు

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని రెడ్ వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కనులపండువగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శుక్రవారం శ్రీవారికి క్షీరాభిషేకం, కల్యాణ మహోత్సవం, అన్న ప్రసాద వితరణ, శేష వాహనంపై తిరువీధి ఉత్సవం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన కార్యక్రమాలు జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

ఎల్.బి.నగర్

•ఎల్.బి.నగర్ • మలక్‌పేట

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

సైదాబాద్: నిర్వహణ పనుల దృష్ట్యా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు ఉంటాయని ఆస్మాన్‌గఢ్ (సిటీ-8) అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉ. 10 గంటల నుంచి 11.30 వరకు.. ఛావునీ, 82 బస్టాప్, బాగే జహేరా, యాఖుత్‌పురా నాలా పరిసరాలు, ఫైర్ స్టేషన్, ఆర్య సమాజ్, అమీర్ ఫాతిమా మసీదు, రామాలయం టెంపుల్, అక్బర్‌బాగ్ క్రాస్‌రోడ్, దయానంద్‌నగర్. ● మ.3 నుంచి సా. 4.30 వరకు.. అక్బర్‌బాగ్, పల్టాన్ చౌరస్తా, దయానంద్‌నగర్, ఆనంద్‌నగర్, మలక్‌పేట పరిసరాలు.

సరూర్‌నగర్: భవ్య ఆస్పత్రి, ఫణిగిరి కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు సరూర్‌నగర్ డీఈ రామ్‌కృష్ణ తెలిపారు. ● పెద్దఅంబర్‌పేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిలిపివేస్తున్నారు. ● మోర్, విజయపురి కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు అంతరాయం ఉంటుంది.

కుటుంబ డిజిటల్ కార్డు సర్వే ప్రారంభం

అక్బర్‌బాగ్: కుటుంబ డిజిటల్ కార్డు వివరాల నమోదు ప్రక్రియ మలక్ పేట నియోజకవర్గంలోని ఓల్డ్ మలక్‌పేటలో శుక్రవారం ప్రారంభమైంది. ప్రయోగాత్మకంగా ఇందుకు వాహెద్ నగర్ కాలనీని ఎంపిక చేశారు. ఇక్కడ ఉంటున్న కుటుంబాల వివరాలు సేకరించేందుకు అధికారుల బృందాలు ఇంటింటికి వెళుతున్నాయి. ఒక్కో బృందం ప్రతిరోజు 40 ఇళ్లను సందర్శించి కుటుంబ సభ్యుల సమాచారం నమోదు చేయాల్సి ఉందని మలక్‌పేట సర్కిల్-6 ఉప కమిషనర్ జయంత్ తెలిపారు. సర్వేలో ఆయా కుటుంబాల్లో జనన, మరణాలు, కొత్తగా వివాహమైన వారు, ఇల్లు మారిన వారు, విదేశాల్లో స్థిరపడిన వారు తదితర సమాచారం సేకరిస్తున్నారు. ఒక కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి కార్డులు మంజూరు చేయనున్నట్లు ఉప కమిషనర్ పేర్కొన్నారు.

వరద నిలిచి.. మురుగైంది!


హయత్‌నగర్-తొర్రూరు మార్గంలోని ఓ కల్వర్టు వద్ద వాననీరు నిలిచి ఇలా మురికి కూపంగా మారింది. పరిసరాల్లోని వారు చెత్తాచెదారం అందులో పారబోస్తున్నారు. దోమలు విజృంభిస్తున్నాయని త్వరిత గతిన తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కొరవడిన ట్రాఫిక్ వ్యూహం..

రాకపోకలకు నరకం

రేడియల్ రోడ్డు నిర్మాణ పనుల వేళ పోలీసుల నిర్లక్ష్యంతో వాహనదారులకు కష్టాలు

బండ్లగూడ, న్యూస్‌టుడే: వాహన రాకపోకల నియంత్రణకు పోలీసులు తగిన ప్రణాళిక అమలు చేయకపోవడంతో.. రేడియల్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో ట్రాఫిక్ ఇక్కట్లు వాహనదారుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. నాగోల్ నుంచి బండ్లగూడ మీదుగా ఓఆర్ఆర్ వరకు రేడియల్ మార్గం ఉంది. ఇందులో జీహెచ్‌ఎంసీ పరిధిలోని 2.5 కిలోమీటర్ల మేర పునర్నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో దారిలో నీరు నిలిచే ప్రాంతాల్లో బీటీ స్థానంలో సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. పనుల నిమిత్తం బల్దియా అధికారులు ట్రాఫిక్ పోలీసుల అనుమతులు తీసుకున్నారు. వారి సూచనల మేరకు రోడ్డుకు ఒక వైపు పనులు చేపడుతున్నారు. మరో వైపు రాకపోకలు సాగుతున్నాయి. దీంతో ఇరుకుగా ఉన్న దారిలో భారీ వాహనాలు ఎదురెదురుగా వస్తున్నప్పుడు సమస్య తలెత్తుతోంది. పైగా రోడ్డు గుంతలమయంగా ఉండటంతో కొన్ని ప్రాంతాల్లో రాకపోకలు నరకప్రాయంగా మారాయి. అత్యంత రద్దీగా ఉండే ఈ మార్గంలో కొన్నిసార్లు క్యూరింగ్ పూర్తికాకముందే కొత్త సీసీ రోడ్డుపైనా భారీ వాహనాలను అనుమతిస్తున్నారు. దీంతో కుంగిపోయే ప్రమాదముంది.

అవగాహన లేక వస్తున్నారు: బండ్లగూడ నుంచి తాజ్ హోటల్ వరకు సాగుతున్న పనులపై వాహనదారులకు అవగాహన లేక ఇటుగా వచ్చి ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు. పోలీసులు నాగోల్ వద్దే సూచిక ఏర్పాటు చేసి వాహనాలు మళ్లిస్తే మేలు. అప్పుడు విజయవాడ, వరంగల్ హైవే వైపు పోయే వారు ఎల్బీనగర్, ఉప్పల్ మీదుగా వెళ్తారు. దీంతో కొంత వరకు ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది.


క్యూరింగ్ పూర్తికాకముందే భారీ వాహనాల రాకపోకలు


ఆనంద్‌నగర్ చౌరస్తాలో బారులు తీరిన వాహనాలు

సెలవులు ముగిసేలోపు పూర్తి చేయిస్తాం

– అరుణాయాదవ్, నాగోల్ కార్పొరేటర్

వాహనాల నియంత్రణ, మళ్లింపుల అంశం ట్రాఫిక్ అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోమని కోరతాను. పనులు వేగంగా చేయమని గుత్తేదారు వెంటపడుతూనే ఉన్నాను. దసరా సెలవులు ముగిసేలోగా పూర్తి చేయిస్తాం.

ఇలా చేస్తే మేలు...

- ఆనందనగర్ చౌరస్తా వద్ద ఐదు రోజులుగా ఒక వైపు నిర్మాణ పనులు కేవలం రాత్రివేళల్లోనే చేస్తున్నారు. వాహనదారులు రెండో వైపు రాకపోకలు సాగిస్తూ ఎలాగూ ఇబ్బందులు పడుతున్నందున పగలూ కొనసాగించి త్వరగా ముగించాలి.
- రేడియల్ రోడ్డు వైపు ఉన్న రాజీవ్ స్వగృహ గేటును తెరిపించి సముదాయం లోపల నుంచి వాహనాలను ఆ మార్గం వైపు మళ్లించవచ్చు.
- బండ్లగూడ చెరువు కట్టకింద ఉన్న రోడ్డును ఉపయోగించుకోవాలి. ఇందుకు ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న గేటును తొలగిస్తే వాహనాలు నేరుగా బండ్లగూడ చౌరస్తా వెళ్లవచ్చు. ఇదే కట్ట నుంచి సాయినగర్ మీదుగా అల్కాపురికి పోవచ్చు. పత్తుల్లాగూడ కొత్తరోడ్డుకు ట్రాఫిక్‌ను మళ్లిస్తే డీఆర్‌ఎఫ్ కేంద్రం, జైపురికాలనీ మీదుగా నాగోల్ చేరుకోవచ్చు.
- ఓఆర్ఆర్ నుంచి వచ్చే ట్రాఫిక్ ఇటు రాకుండా ఇందు అరణ్య వద్ద ఉన్న జీఎస్ఐ గేటు నుంచి మన్సూరాబాద్ వైపు మళ్లించాలి. ఇందుకు పోలీసులు జీఎస్ఐ అధికారుల అనుమతి తీసుకుంటే చాలా వరకు ఉపశమనం కలుగుతుంది.
- నిర్మాణం సాగుతున్న రోడ్డు పక్కన ఉన్న కాలనీల అంతర్గత మార్గాలనూ వినియోగించుకునేలా పోలీసులు చర్యలు తీసుకోవాలి. కనీసం బైకులు, కార్లను మళ్లించాలి. అప్పుడు భారీ వాహనాలు రేడియల్ రోడ్డుపై కొంత సులువుగా రాకపోకలు సాగించవచ్చు.
- నగరంలోకి భారీ వాహనాల రాకపోకల ప్రవేశంపై నిషేధం ఉన్న సమయాల్లోనూ పోలీసుల కళ్లముందే తిరుగుతున్నాయి. కనీసం ఈ రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకైనా ఆ నిబంధనను అమలు చేయడం అవసరం.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఎల్బీనగర్: 76759 19030
మలక్‌పేట: 80085 73284
హయత్‌నగర్: 98336 64897
కర్మన్‌ఘాట్: 94400 32872
బండ్లగూడ: 96034 78579
మూసారాంబాగ్: 79933 00559

న్యూస్‌టుడే, అక్బర్‌బాగ్

? మలక్‌పేట్‌లోని మహబూబ్ మాన్షన్ మార్కెట్లో పలుచోట్ల చెత్త కుప్పలు పేరుకుపోయాయి. రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడుతున్నాం. –వినోద్‌కుమార్, వ్యాపారి

✓ గుత్తేదారుకు చెప్పి చెత్త కుప్పలు తొలగిస్తాం. – దామోదర్, మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి

దసరాకు ప్రత్యేక బస్సులు

కంచన్‌బాగ్, న్యూస్‌టుడే: దసరా పండగ సందర్భంగా పలు ప్రాంతాలకు ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ప్రత్యేక బస్సులు ఈ నెల 5 నుంచి 12 వరకు నడిపించనున్నట్లు టీజీఎస్‌ఆర్టీసీ హయత్‌నగర్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఆపరేషన్స్) వి.సుచరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంజీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, సంతోష్‌నగర్, ఉప్పల్ నుంచి విజయవాడ, కోదాడ, సూర్యాపేట, నల్గొండ, మిర్యాలగూడ, ఖమ్మం, ఆమన్‌గల్, కల్వకుర్తి, చింతపల్లి, మాల్, వరంగల్, హన్మకొండ, భువనగిరి తదితర ప్రాంతాలకు ఈ ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని వివరించారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

ఎల్బీనగర్: ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు స్థలాల్ని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, అధికారులు శుక్రవారం పరిశీలించారు. పెద్ద చెరువు వద్ద, చంద్రపురి కాలనీలో స్థలాలను ఎంపిక చేసి రూ.31 లక్షలతో జిమ్ పరికరాలు అమర్చనున్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు మహిళలు సైతం వ్యాయామాలు చేసుకోవడానికి వీలుగా పరికరాలను ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ వివరించారు. జీహెచ్‌ఎంజీ ఏఈ స్వప్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులకు ఘన నివాళి

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: మాదిగ అమరవీరుల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణను సాధ్యం చేసిందని పలువురు ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు అన్నారు. ఎల్బీనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం దగ్గర మహనీయులకు, అమర వీరులకు ఘనంగా నివాళి అర్పించారు. దళిత ఐకాస ఛైర్మన్ ఈదుల పరుశురాం మాదిగ, రిజర్వేషన్ పోరాట సంఘం అధ్యక్షులు వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అయిదు తరాల ఆత్మీయ సమ్మేళనం



వనస్థలిపురం, న్యూస్‌టుడే: అయిదు తరాల ఆత్మీయ సమ్మేళనం అందరినీ ఆశ్చర్యపరిచింది. దాదాపు 110 మంది కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి సందడి చేశారు. ఓరుగంటి రామనర్సయ్య, జగ్గమ్మ దంపతుల కుటుంబ సభ్యులు ఇటీవల ఓ ఫంక్షన్ హాల్‌లో కలిసి పండగ చేసుకున్నారు. ప్రస్తుత తరాలకు బంధాలు, బంధుత్వాలు, ప్రేమ, ఆప్యాయతల గురించి తెలియజేసేలా కార్యక్రమం నిర్వహించారు. వీరిలో ఏడాది వయసున్న పిల్లల నుంచి 88 ఏళ్ల వయసున్న వాళ్లున్నారు.

నిరుపేదల మేలుకే గురుకుల విద్యాలయాలు

ముసారాంబాగ్, న్యూస్‌టుడే: గురుకుల విద్యాలయాలను ఇతర సంస్థలతో పోల్చుకోకూడదని, ఉన్నత ఆశయాలు, మెరుగైన ఆలోచనలతో నిరుపేదల కోసం ఏర్పడ్డాయని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి డా.అలుగు వర్షిణి అన్నారు. నూతన గురుకుల అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం చైతన్యపురి గురుకుల మహిళా న్యాయ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. చిన్ననాటి గురువులను గుర్తు చేసుకొని చక్కటి బోధన అందించాలని, విధివిధానాలు తప్పక ఆచరించాలని పేర్కొన్నారు. విద్యార్థులను తమ పిల్లలుగా భావించి నేర్పించాల్సిన అన్ని అంశాలను తెలియజేయాలని వివరించారు. సంస్థ సంయుక్త కార్యదర్శులు అనంతలక్ష్మి, సక్రునాయక్, నిర్మల, కళాశాల ప్రిన్సిపల్ డా. మానస, కవిత, సిబ్బంది పాల్గొన్నారు.


డా. వర్షిణికి మొక్క అందిస్తున్న అధికారిణి నిర్మల

గరీబోళ్లను పండగకు దూరం చేసిన ప్రభుత్వం: ఎంపీ

నాగోలు: చైతన్యపురి డివిజన్‌లోని మూసీ పరీవాహక ప్రాంతాలైన న్యూమారుతీనగర్, గణేష్‌నగర్, ఫణిగిరి కాలనీ, వినాయక్‌నగర్, కొత్తపేట డివిజన్ సత్యానగర్‌లోని బాధితులను ఎంపీ ఈటల రాజేందర్ శుక్రవారం పరామర్శించారు. గరీబోళ్లను పండగ చేసుకోనీయకుండా చేసిన రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుందని.. అందుకే మంత్రులు అవాకులు, చెవాకులు పేలుతున్నారని విమర్శించారు. కూల్చివేతల విషయమై భయభ్రాంతులకు గురై అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన వినాయక్‌నగర్ కాలనీవాసి లక్ష్మమ్మను ఫోనులో పరామర్శించారు. ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన మహేష్‌ను ధైర్యంగా ఉండాలని సూచించారు. తుది వరకు బాధితుల పక్షాన పోరాడతానని.. అందరూ ఐక్యంగా ఉండాలని పేర్కొన్నారు. భాజపా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ నర్సింహగుప్తా పాల్గొన్నారు.


మూసీ బాధితులతో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

ఉద్యోగం పేరిట సైబర్ మోసం

నాగోలు, న్యూస్‌టుడే: పార్ట్‌టైం ఉద్యోగ అవకాశం కోసం నౌకరీ యాప్‌లో తన ప్రొఫైల్‌ను పోస్టుచేసిన యువతి సైబర్ నేరగాడి మాటలు నమ్మి రూ.1.43 లక్షలు పోగొట్టుకుంది. ఎల్బీనగర్ ఠాణా పోలీసుల కథనం ప్రకారం... ఎల్బీనగర్‌లో నివసించే ఓ ఫార్మసీ విద్యార్థిని సెప్టెంబరు నెల మూడోవారంలో నౌకరీ యాప్‌లో తన ప్రొఫైల్‌ను పోస్టుచేసింది. అదే రోజు ఓ గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. జీతం జమకు బ్యాంకు ఖాతా వివరాలు అవసరమని చెప్పడంతో ఆమె చెప్పేసింది. ఖాతాలో పెద్ద మొత్తం నగదు నిల్వ చూపితేనే ఉద్యోగం ఖాయమవుతుందనడంతో తల్లి ఖాతా నుంచి సొమ్మును తన ఖాతాకు బదిలీ చేయించుకుంది. ఆ సొమ్మును గుర్తుతెలియని వ్యక్తి కోరిన విధంగా అతడు చెప్పిన ఖాతాకు బదలాయించింది. 13 లావాదేవీల ద్వారా రూ.1,43,500 పంపాక.. అవతలి వ్యక్తి మోసం చేశాడని గ్రహించి పోలీసులను ఆశ్రయించింది.

యువతిని మోసగించిన యువకుడిపై కేసు

నాగోలు, న్యూస్‌టుడే: పెళ్లి పేరిట ఓ యువతిని నమ్మించి మోసం చేసిన యువకుడిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ఆల్వాల్‌కు చెందిన సాయికుమార్(26) నాగోలులోని ఓ హోటల్‌లో బౌన్సర్‌గా పనిచేస్తున్నాడు. అక్కడే సీనియర్ కెప్టెన్‌గా ఉన్న యువతిని ప్రేమిస్తున్నానని.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబరచుకున్నాడు. గత ఏప్రిల్‌లో ఆమెతో నిశ్చితార్థం సైతం చేసుకున్నాడు. పెళ్లి విషయం మాత్రం వాయిదా వేయసాగాడు. నిలదీస్తే ఆమెను తీవ్రంగా కొట్టి పెళ్లి చేసుకోను పొమ్మన్నాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వెంకటస్వామి జయంతిని ఘనంగా నిర్వహించాలి

నాగోలు, న్యూస్‌టుడే: నగరంలో వేలాది మంది పేదలతో గుడిసెలు వేయించి.. వారి సొంతింటి కోసం పోరాడిన తెలంగాణ తొలి, మలి దశ పోరాట యోధుడు.. సీడబ్ల్యూసీ సభ్యుడు జి.వెంకటస్వామి జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలని తెలంగాణ మాల సంఘాల ఐకాస ఛైర్మన్ చెన్నయ్య ఓ ప్రకటనలో కోరారు. దిల్‌సుఖ్‌నగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ట్యాంక్‌బండ్ వద్దనున్న కాకా విగ్రహంతోపాటు రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమంలోనూ ఆయన అభిమానులు హాజరై నివాళులు అర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఐకాస వర్కింగ్ ఛైర్మన్ బాల కిషన్, మేక వెంకన్న, బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ పాల్గొన్నారు.


దిల్‌సుఖ్‌నగర్ ఆద్య కళాశాలలో..


రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో...

నృత్యాల జోరు.. సంబరాల్లో హుషారు

ఎల్బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం బతుకమ్మ వేడుకలు కోలాహలంగా కొనసాగాయి. వివిధ విద్యాసంస్థల్లోనూ నిర్వహించిన సంబరాల్లో విద్యార్థినులు ఆటపాటలతో సందడి చేశారు.




దిల్‌సుఖ్‌నగర్ ప్రగతి మహిళా కళాశాలలో..


మలక్‌పేట ప్రభుత్వ బాలికల కాలేజీలో..


హయత్‌నగర్ పోలీసు ఠాణాలో సిబ్బంది

ఎమ్మెల్యేను కలిసిన కాలనీ కార్యవర్గం

బండ్లగూడ: నాగోల్ డివిజన్ బండ్లగూడ సమీపంలోని శ్రావణశ్రీ ఎన్‌క్లేవ్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిశారు. భారాస డివిజన్ అధ్యక్షులు చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వారిని సన్మానించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న ముంపు సమస్య పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. నాలా పనులు గుత్తేదారు మధ్యలో ఆపేసినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఆయన వెంటనే జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారుతో మాట్లాడారు. కార్మికులు అందుబాటులో లేరని, దసరా తర్వాత పనులు ప్రారంభిస్తారని వారు చెప్పారు.

నూతన కార్యవర్గం: అధ్యక్షుడిగా బి.వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎస్.పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.సునీల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎస్.కిషన్, కోశాధికారిగా కె.సుధాకర్‌రెడ్డి నియమితులయ్యారు.


ఎల్బీనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి. – న్యూస్‌టుడే, ఎల్బీనగర్

గాయత్రీమాత దర్శనం పులకించిన భక్తజనం

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఎక్కువ చోట్ల గాయత్రీమాతగా అమ్మవారు దర్శనమిచ్చారు.


మన్సూరాబాద్ శ్రీసాయినగర్ దుర్గా అమ్మవారి ఆలయంలో గాయత్రీమాతగా...


కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయంలో గాయత్రీదేవిగా..


ఎన్జీవోస్ కాలనీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో బాలాత్రిపుర సుందరి..


పల్టన్‌లోని హరిహర క్షేత్రంలో మహాలక్ష్మీదేవి రూపంలో


గాయత్రీదేవి అలంకరణలో ఆర్కేపురంలోని కుర్తాళం ప్రత్యంగిరా అమ్మవారు


హయత్‌నగర్ శ్రీనివాస కాలనీలో..


గాయత్రీదేవిగా కొలువైన కొత్తపేటలోని ప్రసన్న మహాకాళి


కొత్తపేట అష్టలక్ష్మి అమ్మవారికి సూర్యప్రభ వాహన సేవ

బుల్కాపూర్ నాలా ఆధునికీకరణ వేగవంతం చేయండి


నాంపల్లిలో కమిషనర్, ఎమ్మెల్యే

ఆసిఫ్‌నగర్: నాంపల్లి నియోజకవర్గంలో కమిషనర్ ఆమ్రపాలి, ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌తో కలిసి శుక్రవారం పర్యటించారు. అహ్మద్‌నగర్ డివిజన్ సయ్యద్‌నగర్‌లో బుల్కాపూర్ నాలా ఆధునికీకరణ పనులను కమిషనర్ పరిశీలించారు. నాలాపై ఉన్న 70 కట్టడాలను తొలగించామని ఎమ్మెల్యే వివరించారు. పనులు వేగంగా చేపట్టాలని కోరారు. మల్లేపల్లి అఫ్జల్‌సాగర్‌నాలా, ఆగాపుర నాలా నిర్మాణ పనులను కమిషనర్ చూశారు. మల్లేపల్లి బ్రిడ్జ్ ఫియోటర్ వద్ద నాలా పనులు పూర్తయినా.. అఫ్జల్‌టేట్ నిర్మాణం పూర్తి కాలేదని ఎమ్మెల్యే కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, సర్ఫరాజ్ సిద్దిఖీ, జాఫర్, ఖాసీం ఉన్నారు.

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్ • చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

బీఈడీ పరీక్ష ఫలితాలు విడుదల

లాలాపేట, న్యూస్‌టుడే: ఓయూ పరిధిలోని బీఈడీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఓయూ వెబ్‌సైట్ చూడాలని పేర్కొన్నారు.

విశాల్ జాగరణ్ నేడు

ధూల్‌పేట: ధూల్‌పేట నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రహీంపురలోని డా.బీఆర్ అంబేడ్కర్ క్రీడా మైదానంలో శనివారం రాత్రి 'మాతా రాణి కా విశాల్ జాగరణ్' నిర్వహిస్తున్నట్లు ఉత్సవ సమితి పేర్కొంది. ఉత్సవ సమితి ఛైర్మన్ శ్రీధర్‌బాబు, వైస్ ఛైర్మన్ సత్యనారాయణ, అధ్యక్షుడు జితేందర్‌సింగ్ శుక్రవారం తెలిపారు.

ఆకట్టుకున్న మాతా జాగరణ్

ఆసిఫ్‌నగర్: నాంపల్లి ఏడు గుళ్ల పోచమ్మ దేవాలయంలో మాతా జాగరణ్ భక్తి శ్రద్ధలతో జరిగింది. గాయకులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, భారాస నేత ఆనంద్‌కుమార్ గౌడ్, బండి రమేష్, ప్రదీప్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

టమాటా కిలో రూ.75

మెహిదీపట్నం: రైతుబజార్‌లో (శుక్రవారం నాటి ధరలు, కిలో రూ.ల్లో) టమాటా 75, వంకాయ 35, బెండకాయ 35, పచ్చిమిర్చి 28, కాకరకాయ 45, బీరకాయ 50, క్యాబేజీ 21, బీన్స్ 95, క్యారెట్ 43, దొండ 45, చిక్కుడుకాయ 50, గోకరకాయ 35, బీట్‌రూట్ 25, క్యాప్సికం 70, ఆలుగడ్డ 38, కీర 23, దోసకాయ 23, సొరకాయ 15, పొట్లకాయ 18, ఉల్లిగడ్డ 55, చామగడ్డ 35.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: శనివారం ఉదయం 10.30 గంటల 11.30 వరకు మహావీర్ ఆసుపత్రి, చింతల్ బస్తీ, 10 గంటల నుంచి 11.30 వరకు మాదవీనగర్, ఒంగర్, హాకీ గ్రౌండ్స్, మీమ్‌నగర్, మాసబ్‌ట్యాంక్, యూనివర్సల్ బేకరీ, ఆంధ్రాబ్యాంక్, ఎన్‌ఎండీసీ, క్యాజిల్ హిల్స్, శాంతినగర్, గుడిమల్కాపూర్, బాలాజీనగర్, సత్యనారాయణనగర్, క్రిస్టల్ గార్డెన్, సాయినగర్, మహేష్‌నగర్, డాక్ గార్డెన్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు బీఎస్ఎన్ఎల్, ఐఏఎస్ కాలనీ, హోటా జానకీనగర్, పారామౌంట్ కాలనీ, ఎన్‌జీహెచ్ కాలనీ, బజార్‌ఘాట్ హోటల్ గ్యాస్, ఐదరానగర్, గాంధీ విగ్రహం, హోటీబెట్ ప్రాంతాల్లో కరెంటు ఉండదు.

అభ్యంతరాలుంటే సంప్రదించండి

జూబ్లీహిల్స్: హైదరాబాద్ నగర పోలీసుల వివిధ ఠాణాల పరిధిలో వదిలివేసిన, క్లెయిమ్ చేయని వాహనాలపై ఎలాంటి అభ్యంతరాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ వాహనాలను సెక్షన్ 7 ఆఫ్ హైదరాబాద్ పోలీసు చట్టం కింద బహిరంగ వేలం వేయడానికి నిర్ణయించామన్నారు. ఈ వాహనాలపై ఎవరికైనా అభ్యంతరం ఉన్నా, యాజమాన్యపు తెలిపే హైపోథికేషన్ ఉన్నా బంజారాహిల్స్‌లోని ఐసీసీసీలోని పోలీసు కమిషనర్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. వాహనాల వివరాలు గోషామహల్‌లోని శివకుమార్‌లాల్ పోలీసు స్టేడియంలో ఉన్న వేలం బృందం వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. పోలీసు అధికారిక వెబ్‌సైట్ అయిన www.hyderabadpolice.gov.in లోనూ వివరాలను గమనించవచ్చని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి వీడియోలు మార్ఫింగ్

నారాయణగూడ, న్యూస్‌టుడే: 'మూసీ బాధితుల ఒళ్లు చింతపండు చేస్తాం.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి' చెప్పినట్లుగా సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియో వైరల్ అవుతోందని, అందుకు కారణమైన బాధ్యులను చట్టపరంగా శిక్షించాలంటూ రాష్ట్ర ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీజీఐఐసీ) ఛైర్మన్, కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మన్నె సతీష్‌కుమార్ సైబర్ క్రైమ్ ఠాణాలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ వీడియో భారాస అధికారిక వాట్సాప్ గ్రూప్ ద్వారా అన్ని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదంతా ఆ పార్టీ కుట్రగా అనుమానం వ్యక్తం చేశారు.

తాగునీరు వృథా



మెహిదీపట్నం: మెహిదీపట్నం హిల్‌కాలనీ-ఆర్టీసీ డిపో రోడ్డులో వీడీసీసీ రోడ్డు నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుట్టారు. గతంలో నిర్మించిన రహదారిని పొక్లెయిన్ సాయంతో పూర్తిగా తొలగించారు. పాత రోడ్డును తవ్వే సమయంలో ప్రధాన తాగునీటి పైపులైన్ ధ్వంసమైంది. 25 నల్లా పైపులు సైతం పగిలిపోయాయి. దీంతో విలువైన నీరు వృథాగా పోయింది.

గుడిసెవాసుల సమస్యలు పరిష్కరిస్తాం

ఐఎస్ సదన్, న్యూస్‌టుడే: సింగరేణి గుడిసెల్లో తాగునీటి కష్టాలు లేకుండా చూస్తామని కార్పొరేటర్ జంగం శ్వేత అన్నారు. శుక్రవారం సింగరేణి గుడిసెల్లో మూడు చోట్ల నూతనంగా బోర్లు వేయించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నామన్నారు. భాగ్యనగర్ జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, బస్తీవాసులు పాల్గొన్నారు.

దసరాకు ప్రత్యేక బస్సులు

కంచన్‌బాగ్: దసరా పండగ సందర్భంగా పలు ప్రాంతాలకు ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ప్రత్యేక బస్సులు ఈ నెల 5 నుంచి 12 వరకు నడిపించనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ హయత్‌నగర్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఆపరేషన్స్) వి.సుచరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంజీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, సంతోష్‌నగర్, ఉప్పల్ నుంచి విజయవాడ, కోదాడ, సూర్యాపేట, నల్గొండ, మిర్యాలగూడ, ఖమ్మం, ఆమన్‌గల్, కల్వకుర్తి, చింతపల్లి, మాల్, వరంగల్, హన్మకొండ, భువనగిరి తదితర ప్రాంతాలకు ఈ ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని వివరించారు.

శ్మశానవాటిక అభివృద్ధికి రూ.15.90 లక్షలు మంజూరు

కేశవగిరి: చాంద్రాయణగుట్టలోని నల్లవాగు హిందూ శ్మశానవాటికలో అభివృద్ధి పనులకు రూ.15.90 లక్షలు మంజూరయ్యాయని భాగ్యనగర్ బ్యాగరి సంఘం అధ్యక్షుడు సాయినాథ్(లడ్డు), కాంగ్రెస్ నగర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు శ్యాంరావు ముదిరాజ్ తెలిపారు.

అంగన్‌వాడీ.. ఆధునిక పథం

పూర్వ ప్రాథమిక విద్య మరింత బలోపేతం

న్యూస్‌టుడే, ఐఎస్ సదన్

చిన్నారుల వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు అండగా నిలుస్తున్నాయి. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఈ కేంద్రాలు ప్రాధాన్యమిస్తున్నాయి. ముఖ్యంగా చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడంలో సఫలీకృతమవుతున్నాయి. మారుతున్న కాలం, పరిస్థితులకు అనుగుణంగా అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతున్నారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు వార, మాస ప్రణాళిక ప్రకారం పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నారు. ఆటపాటలతో చదువు చెబుతూ.. ఉత్సుకత పెంచుతున్నారు. పక్కా భవనాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కేటాయించిన అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించనున్నారు. అద్దెభవనం మారిన భవనాలకు రంగులు వేసి కొత్త రూపు దిద్దుతున్నారు.


మలక్‌పేట పద్మనగర్‌లో గోడలపై ఆంగ్ల అక్షరాలు, బొమ్మలు


జియాగూడ కేశవస్వామినగర్‌లో త్రిభుజం, వృత్తం ఆకారాలు పేర్చిన చిన్నారులు

కొత్తగా రెండు పుస్తకాలు

ప్రతి అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలికి పూర్వ ప్రాథమిక విద్య కరదీపిక, ప్రియదర్శిని (పూర్వ ప్రాథమిక వాచకం-1) పుస్తకాలను పంపిణీ చేశారు. వాటిలో ప్రతినెలా పిల్లలకు బోధించే అంశాలను ప్రత్యేకంగా సూచించారు. పిల్లలకు నేర్పించాల్సిన మంచి అలవాట్లు, పాటలు, విద్యార్థుల సంభాషణ, పాటలు, పూర్వ గణిత భావనలు, ఆటలు వంటివి ఉన్నాయి. పిల్లలు గీత పైన నడవడం, లోపల, బయట ఆటలు ఆడించేలా చేయాలి. సృజనాత్మకత పెంచే విధంగా చిత్రలేఖనం, చేతి ముద్రలు వేయడం, ఆకారాల్లో రంగులు నింపడం నేర్పాలి. ఆసక్తికరమైన కథలు చెప్పాలి.

ఐసీడీఎస్ ప్రాజెక్టు చార్మినార్-1 సర్కిల్ పరిధిలో

అంగన్‌వాడీ కేంద్రాలు	274
7 నెలల నుంచి ఏడాదిలోపు చిన్నారులు	3,918
ఏడాది నుంచి 3 ఏళ్లలోపు	16,702
3 నుంచి 6 ఏళ్లలోపు	15,679

ప్రణాళికతో బోధన

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒక పూట సంపూర్ణ భోజనం, ఆటపాటలతో బోధన అందిస్తున్నారు. ఇక్కడ అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం నెలరోజుల పాటు ఈ కేంద్రాల కార్యకర్తలకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ తరగతులు నిర్వహించింది. నేర్చుకున్న పాఠ్యాంశాలను అనుసరించి వీరు ఈ కేంద్రాల్లో విద్యా బోధన చేపడుతున్నారు. జులై, ఆగస్టు, సెప్టెంబరు వరకు ఇచ్చిన పాఠ్య ప్రణాళిక ప్రకారం చిన్నారులు నైపుణ్యాలు, మానసికాభివృద్ధి, తెలివితేటలు పెంచే అంశాలు నేర్పించారు. మళ్లీ పాఠ్య ప్రణాళిక వాచకాలు రానున్నాయి. అప్పటి వరకు వీటిని పునరావృతం చేయనున్నారు.

సులభ పద్ధతిలో బోధన: పావని, సీడీపీవో

అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నాం. చిన్నారులకు అర్థమయ్యేలా.. సులభ పద్ధతుల్లో బోధిస్తున్నారు. కేంద్రాల రూపురేఖలు మారనున్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

చాంద్రాయణగుట్ట-8008573324, కార్వాన్-8008573341, నాంపల్లి-8008573338, గోషామహల్-8008573334, యాకుత్‌పుర-8008573307, చార్మినార్-9100581018

న్యూస్‌టుడే, సుల్తాన్‌బజార్, బేగంబజార్

? కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే రోగుల వాహనాలు ప్రధాన రహదారి పక్కన నిలుపుతున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.
– రాజేంద్రకుమార్ శ్రీవాత్సవ్, వ్యాపారి, సుల్తాన్‌బజార్

✓ ఆసుపత్రి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – రాంబాబు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, సుల్తాన్‌బజార్

? బేగంబజార్ చేపల మార్కెట్, రామ్‌నాథ్ ఆశ్రమం తదితర ప్రాంతాల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. విపరీతమైన దుర్వాసన వ్యాపిస్తోంది. – ఓంకార్, బేగంబజార్

✓ అదనపు ట్రిప్పుల ద్వారా చెత్త తొలగించేందుకు సిబ్బందికి ఆదేశాలిచ్చాం. – కృష్ణ, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు, 15వ వార్డు

టీజీపీఎస్సీ, తెలుగు అకాడమీల గోడలపై పోస్టర్ల కలకలం



నాంపల్లి: నాంపల్లిలోని టీజీపీఎస్సీ, హైదర్‌గూడలోని తెలుగు అకాడమీ కార్యాలయాల ఎదుట పోస్టర్లు శుక్రవారం ఉదయం కలకలం రేపాయి. వాటి ప్రధాన ప్రవేశ ద్వారాలు, గోడలు, బారికేడ్లపై పోస్టర్లు వెలిశాయి. ఇక్కడి కార్యాలయాల గోడలు, గేట్లపైనే కాకుండా ఇక్కడి టీపీసీసీ అధ్యక్షుడి పోస్టర్ ముఖంపైన కూడా అతికించారు. ఈ పోస్టర్లు వెలియడంతో ఆయా కార్యాలయాల్లోని అధికారులు ఆశ్చర్యపోయారు. గ్రూప్-1 అభ్యర్థులే ఇలా చేసి ఉండొచ్చని భావిస్తున్నారు. సీసీ కెమెరా ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. అధికారులు, పోలీసుల ఫిర్యాదుతో పారిశుద్ధ్య సిబ్బంది పోస్టర్లను తొలగించారు.

ఒక్కేసి.. పువ్వేసి చందమామ..


చార్మినార్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

చార్మినార్: చార్మినార్ భాగ్యలక్ష్మీ ఆలయం ఎదుట భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వర్షం కురిసినా లెక్క చేయకుండా మహిళలు ఆటాపాటలతో సందడి చేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్, రాష్ట్ర అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధా పటేల్, అధికార ప్రతినిధులు ప్రబారీ నళిని, నిత్య పారిఖ్, మేఘారాణి అగర్వాల్, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేంద్ర, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు హయాంలో పండగలు కూడా నిర్వహించుకోలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కోర్టు అనుమతితో బతుకమ్మ పండగ నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మంత్రి సురేఖ వ్యాఖ్యలు తగదన్నారు. నటుల జీవితాల్లోకి తలదూర్చొద్దన్నారు.


జాతీయ, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు


మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

'ఉద్యోగుల అరెస్టులో పోలీసుల అత్యుత్సాహం'


బషీర్‌బాగ్‌లో మాట్లాడుతున్న హబీబ్ సుల్తాన్ అలీ

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: క్రిప్టో కరెన్సీని కొనుగోలు చేసి లావాదేవీలు నిర్వహించి లాభాలు పొందితే 30 శాతం పన్ను చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిన దృష్ట్యా ఇది అక్రమం ఎలా అవుతుందని హైకోర్టు న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ ప్రశ్నించారు. శుక్రవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రిప్టో కరెన్సీ పేరిట అక్రమ దందా నిర్వహిస్తున్నారని నిర్మల్ పోలీసులు ఆగస్టు 31న ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఇద్దరు కానిస్టేబుళ్లను అరెస్టు చేసి నెల రోజులు జైల్లో పెట్టారన్నారు. దీంతో వారు ఉద్యోగాలు కోల్పోయారని చెప్పారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం వల్ల అరెస్టయిన ఐదుగురు సమాజంలో తల ఎత్తుకోలేని పరిస్థితి ఉందని, ఉద్యోగం, పరువు పోవడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో న్యాయవాదులు రాజేశ్వరి, సునీతాయాదవ్, హేమలత, విజయదుర్గ, సీహెచ్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

రామాయణ మేళా ప్రారంభం


జ్యోతి వెలిగిస్తున్న గోవింద్‌రాఠీ, చిత్రంలో నిరంజన్, సురేందర్‌రెడ్డి, జస్మత్ పటేల్, బ్రిజ్ గోపాల్

అబిడ్స్, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రాజస్థానీ ప్రగతి సమాజ్, ఎగ్జిబిషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో శుక్రవారం రామాయణ మేళా ప్రారంభమైంది. మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్‌రాఠీ, జస్మత్ పటేల్, బ్రిజ్‌గోపాల్‌లతో పాటు ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు నిరంజన్, కార్యదర్శి సురేందర్‌రెడ్డి, మాజీ కార్యదర్శి హన్మంత్‌రావు, అశ్విన్‌మార్గం, వినయ్‌కుమార్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవింద్‌రాఠీ మాట్లాడుతూ.. ఈ నెల 6 నుంచి 10 వరకు పెండాల్‌లో దాండియా, గర్బా ఏర్పాటు చేశామని, 12న జరిగే శ్రీరామ రాజ్యాభిషేకం మహోత్సవం, రావణ దహనం కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఘట స్థాపన కార్యక్రమంలో భగవంత్‌రావు, గిర్ధారిలాల్ డాగా, నందగోపాల్, సుమిత్ రాఠీ, పవన్ మిశ్రా, శ్రీరామ్‌వ్యాస్, శంకర్‌లాల్, మహేందర్‌వ్యాస్ పాల్గొన్నారు.

ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలి


నానల్‌నగర్‌లో ఇంకుడుగుంతలో ఇసుకపోస్తున్న ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్

గోల్కొండ, కార్వాన్, న్యూస్‌టుడే: మురుగు సమస్యల పరిష్కారంతో పాటు ఇంకుడుగుంతల తవ్వకాన్ని హకీంపేటలో ఎమ్మెల్యే కౌసర్‌మొహియుద్దీన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇళ్లలో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్లపై మురుగు పారకుండా జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట కొత్త పైపులైన్లు వేయాలన్నారు. నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నజీరుద్దీన్, డివిజన్-3 జలమండలి జీఎం సుబ్రమణ్యం, డీజీఎం లక్ష్మీనర్సింహ ఉన్నారు.

● కార్వాన్‌లో మురుగు సమస్య పరిష్కారం, ఇంకుడు గుంతల తవ్వకంపై జలమండలి డీజీఎం జె.శ్రీనునాయక్, కార్వాన్ కార్పొరేటర్ స్వామియాదవ్ ప్రజలకు అవగాహన కల్పించారు.


గాయత్రీదేవి అలంకరణలో ఛత్రినాక లక్ష్మణేశ్వర స్వామి ఆలయంలో మాత


లంగర్‌హౌస్ గుండు పోచమ్మ దేవాలయంలో కుంకుమార్చన

వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

చాంద్రాయణగుట్ట, ఆసిఫ్‌నగర్, చార్మినార్: పాతనగరంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అభిషేకం, అర్చన, కుంకుమార్చన, చండీ హోమం, ఒడిబియ్యం సమర్పణ చేశారు.


నాంపల్లి ఏడుగుళ్ల పోచమ్మ గుడిలో మాతాజాగరణ్‌లో ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, భారాస నేత ఆనంద్‌కుమార్


గాయత్రీదేవి అవతారంలో ఉప్పుగూడ మహంకాళి

ప్రజా సమస్యలపై సీపీఎం పోరాటం

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: సీపీఎం చాంద్రాయణగుట్ట శాఖ మహాసభ శుక్రవారం జంగమ్మెట్‌లోని సీపీఎం కార్యాలయంలో జరిగింది. పార్టీ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.డి.అబ్బాస్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతర పోరాటం కొనసాగిస్తుందన్నారు. అధిక ధరలు, ప్రైవేటీకరణ, మతోన్మాదాలకు వ్యతిరేకంగా ఈ నెల 14 నుంచి 20 వరకు సీపీఎం చేపట్టిన ఆందోళనల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. మహాసభలో సీపీఎం చాంద్రాయణగుట్ట శాఖ నూతన కార్యదర్శిగా రమేశ్‌ను ఎన్నుకున్నారు. జిల్లా నాయకులు కోటయ్య, కిషన్, గౌస్, బషీర్, సుధాకర్, లక్ష్మీ, అరుణ, దీపిక, నిర్మల పాల్గొన్నారు.

జనావాసాల్లో రూ.15 లక్షల విలువైన బాణసంచా నిల్వ

బేగంబజార్, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల మధ్య ప్రమాదకరమైన బాణసంచాను రెండు గోదాముల్లో నిల్వ చేసిన వ్యాపారిని నగర టాస్క్‌ఫోర్స్, బేగంబజార్ పోలీసులు అరెస్టు చేశారు. రూ.15 లక్షల విలువైన బాణసంచా స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవీఎస్ సుదీంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. బేగంబజార్ షాయినాయత్‌గంజ్ ప్రాంతానికి చెందిన శ్యామ్‌యాదవ్ కేరియావాలే(49) సీజనల్ వ్యాపారి. దసరా, దీపావళిని పురస్కరించుకుని బాణసంచా విక్రయాల ద్వారా సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నుంచి లైసెన్సు పొందకుండానే బేగంబజార్‌లోని రెండు గోదాముల్లో పెద్ద సంఖ్యలో నిల్వ చేశాడు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం నగర టాస్క్‌ఫోర్స్, మధ్యమండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు బేగంబజార్ ఫీల్‌ఖానాలోని తేజ్ టవర్స్ సెల్లార్లపై దాడి చేశారు. సెల్లార్లను గోదాములుగా వినియోగిస్తూ పెద్ద సంఖ్యలో బాణసంచా నిల్వ చేసినట్లు గుర్తించారు. స్పార్కిల్స్, షాట్ బాంబులు, డ్రాగన్, డీలక్స్ బాంబులు, మ్యూజికల్ కలర్స్, స్కైషాట్లు వంటివి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని బేగంబజార్ పోలీసులకు అప్పగించారు. మధ్యమండలం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టరు రామకృష్ణ, ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

దుబాయ్‌లో వ్యాపారంపై అవగాహన

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: దుబాయ్ ప్రపంచంలోని అగ్రశ్రేణి వ్యాపార కేంద్రాల్లో ఒకటని, డీఎంసీసీ తమ సభ్యులకు వారి వ్యాపారం వృద్ధి చెందడానికి అవసరమైన అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, తగిన సేవలను అందిస్తూ..ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని దుబాయ్ మల్టీ కమోడిటీస్ సెంటర్ (డీఎంసీసీ) ఆసియా, తూర్పు యూరప్ ప్రాంతీయ ప్రతినిధి బసెల్ బిటార్ తెలిపారు. శుక్రవారం రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టీసీసీఐలో డీఎంసీసీ ఆధ్వర్యంలో దుబాయ్‌లో వ్యాపారాలపై అవగాహన కల్పిస్తూ 'రోడ్‌షో' నిర్వహించారు. బాసెల్ బిటార్ మాట్లాడుతూ.. దుబాయ్ షాపింగ్ కేంద్రంగా, గమ్యంగా అవతరించిందన్నారు. ఇప్పటికే 3914 భారతీయ కంపెనీలు డీఎంసీసీ ద్వారా వ్యాపారాలు చేస్తున్నాయన్నారు. డీఎంసీసీ 187 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తోందని, 24 వేల మంది సభ్యులున్నారన్నారు. డీఎంసీసీ ఇండియా ప్రమోషనల్ ఆఫీస్ హెడ్ సిద్ధార్థ్ షా మాట్లాడుతూ.. భారతీయ వ్యాపారవేత్తలకు ఎలాంటి సమస్యలు లేకుండా దుబాయ్‌లో తమ వ్యాపారాలను కొనసాగించడానికి స్థానిక కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్‌టీసీసీఐ సీనియర్ ఉపాధ్యక్షుడు రవి కుమార్, ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ బిజినెస్ రిలేషన్స్ కమిటీ ఛైర్ ఏవీపీఎస్ చక్రవర్తి, ప్రతినిధులు సుజాత, కె.కె.మహేశ్వరి ఉన్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఆసిఫ్‌నగర్: చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆసిఫ్‌నగర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... ఈ నెల 2న ఆసిఫ్‌నగర్ కుమ్మరివాడలో ఓ వ్యక్తి(35) అపస్మారక స్థితిలో పడిఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు.

వృద్ధుడి అదృశ్యం


నర్సిములు

బేగంబజార్: వృద్ధుడు అదృశ్యమైన ఘటన అఫ్జల్‌గంజ్ ఠాణా పరిధిలో జరిగింది. ఏఎస్సై కిష్టయ్య తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ వాంబే కాలనీ లక్ష్మీగూడకు చెందిన ఎం.నర్సిములు(70) దివ్యాంగుడు. బస్‌పాస్‌కు దరఖాస్తు చేసేందుకు శుక్రవారం ఉదయం కుమార్తె నీలమ్మతో కలిసి గౌలిగూడ సీబీఎస్ వద్ద గల కేంద్రానికి వచ్చారు. ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొస్తానని చెప్పిన కుమార్తె తండ్రిని అక్కడే కుర్చోబెట్టి వెళ్లారు. ఆమె వచ్చే సరికి ఆయన కనిపించలేదు. వెతికినా కనిపించలేదు. ఎస్సై జగదీశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చరవాణి నంబరు బ్లాక్ చేస్తామని.. రూ.3.30 లక్షల మోసం

నారాయణగూడ, న్యూస్‌టుడే: చరవాణి నంబరు బ్లాక్ చేస్తామని హెచ్చరించి నగదు రూ.3.30లక్షలు దోచేశారంటూ విశ్రాంత ఉద్యోగి(72) హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. నరేష్ గోయల్ చేసిన రూ.300 కోట్ల కుంభకోణంలో మీరు భాగస్వామి అని నేరస్థుడు బెదిరించాడు.

పేదలను నిరాశ్రయుల్ని చేస్తే ఊరుకోం: భారాస


దేవీనగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న ఆశీష్‌కుమార్‌యాదవ్

గోషామహల్, న్యూస్‌టుడే: మూసీ సుందరీకరణ పేరుతో పేదలను నిరాశ్రయుల్ని చేస్తే ఊరుకోమని భారాస సీనియర్ నేత, ఆశీష్ ఆయుష్ కేంద్ర వ్యవస్థాపకుడు ఆశీష్‌కుమార్‌యాదవ్ అన్నారు. నియోజకవర్గంలోని మూసీ పరివాహక ప్రాంతాలైన దేవీనగర్, ఉప్పలమ్మ ఆలయ పరిసరాల్లో ఆయన పర్యటించారు. మూసీ సుందరీకరణ పేరుతో కొందరు అధికారులు పేదలను ఇళ్లు ఖాళీ చేయాలని, లేదంటే బుల్డోజర్లతో నేల మట్టం చేస్తామని భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. స్థానికులతో ఆయన మాట్లాడారు. హామీలను దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ సర్కారు జిమ్మిక్కులు చేస్తోందన్నారు. భారాస పేదలకు అండగా ఉంటుందన్నారు.

దంచి కొట్టిన వాన..


గుడిమల్కాపూర్ శివబాగ్ చౌరస్తాలో వాహనాల రద్దీ

ఆసిఫ్‌నగర్, మెహిదీపట్నం, చాంద్రాయణగుట్ట, చార్మినార్: పాతనగరంలో శుక్రవారం సాయంత్రం గంటపాటు వర్షం దంచి కొట్టింది. రహదారులు, వీధులు కాలువలను తలపించాయి. వాహనాలు వరదలో ముందుకు కదల్లేక పోయాయి. మల్లేపల్లి, అఫ్జల్‌సాగర్, సీతారాంబాగ్ ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. గుడిమల్కాపూర్ మార్కెట్ ప్రధాన రహదారిలో దాదాపు మూడు అడుగుల మేర వరద నిలిచిపోయి వాహనాల సైలెన్సర్లలోకి నీరు చేరింది. ఆసిఫ్‌నగర్-జిర్రా రోడ్డు జలమయమైంది. మెహిదీపట్నం-రేతిబౌలి, మాసబ్‌ట్యాంక్ ప్రధాన రహదారిలో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. మాసబ్‌ట్యాంక్‌లోని ఎన్ఎండీసీ-మెహిదీపట్నం ప్రధాన రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఆసిఫ్‌నగర్ పోలీసులు చర్యలు తీసుకున్నారు. పోలీసులు మ్యాన్‌హోల్ మూతలు తెరిచి, వరద సాఫీగా పారేలా చూశారు. సిబ్బంది ప్రమాదాలు జరగకుండా చూశారు.


వరదలో మొరాయించిన వాహనం

రాజేంద్రనగర్

•రాజేంద్రనగర్ •షాద్‌నగర్ •చేవెళ్ల

వార్డు కార్యాలయంలోని ఎన్నికల సామగ్రి తరలింపు



తరలించే సామగ్రితో మున్సిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణ, వైస్‌చైర్మన్ విజయబాబు

నార్సింగి, న్యూస్‌టుడే: నార్సింగి పురపాలక సంఘం పరిధిలోని వార్డు కార్యాలయంలో చాలా కాలంగా భద్రపరిచిన ఎన్నికల సామగ్రిని అధికారులు శుక్రవారం తరలించారు. వార్డు కార్యాలయాన్ని ఖాళీ చేయాల్సిందిగా మున్సిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, కౌన్సిలర్ ఉపాధ్యాయ తదితరులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించి ఎన్నికల సామగ్రిని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బాక్సులు, ఇతర సామగ్రిని మణికొండ, బండ్లగూడజాగీర్, శంషాబాద్, నార్సింగి మున్సిపల్ అధికారులకు అప్పగించారు.

తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: వీర్లపల్లి



జీడిగడ్డతండాలో పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్ న్యూటౌన్, కేశంపేట, న్యూస్‌టుడే: తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లకుంటతండాలో రూ.75 లక్షలు, జీడిగడ్డతండాలో రూ.కోటి 20లక్షలు, కేశంపేట మండలం వేములనర్వ, తొమ్మిదిరేకుల పంచాయతీల పరిధిల్లోని బలిజగూడ తండా, బాల్యాతండాల్లో రూ.2.65 కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులకు శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలన్నారు. అనంతరం ఆయన కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రెషర్స్‌డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వీరేశ, విశాల, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, యాదయ్యయాదవ్, తిరుపతిరెడ్డి, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రిమాత అలయంలో ఎంపీ కొండా ప్రత్యేక పూజలు



మణికొండ: మణికొండ శ్రీవెంకటేశ్వరకాలనీలో నూతనంగా నిర్మించిన గాయత్రి మాత ఆలయంలో గాయత్రీదేవి, మహాలక్ష్మి, మహాసరస్వతి, సుబ్రహ్మణ్య, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను శుక్రవారం వేదమంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వారి వెంట ఆలయ కమిటీ చైర్మన్ బొమ్ము ఉపేందర్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

బండ్లగూడజాగీర్, న్యూస్‌టుడే: గండంగూడలోని 33 //11కేవీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 11కేవీ కాళిమందిర్, భాగ్యనగర్, హైదర్‌షాకోట్ ఫీడర్లలో శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

దాత సహకారంతో నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు

కేశంపేట: దాత సహకారంతో తొమ్మిదిరేకుల గ్రామ పంచాయతీ పరిధిలోని బాల్యా తండాలో నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటైంది. గిరిజనులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో మంగలగూడెం గ్రామానికి చెందిన కొట్టం శశిధర్‌రెడ్డి సొంతంగా రూ.2 లక్షలు వెచ్చించారు. పనులు పూర్తి కావడంతో శుక్రవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక నాయకులు, గిరిజనులతో కలిసి దాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతను ఆయన అభినందించారు.

తప్పుల్లేకుండా సర్వే చేపట్టాలి



సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకట మాధవరావు

కొత్తూరు, న్యూస్‌టుడే: కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేలో తప్పులకు తావు లేకుండా చూడాలని షాద్‌నగర్ ఆర్డీవో వెంకట మాధవరావు అన్నారు. డిజిటల్ కార్డుల జారీ కోసం కొత్తూరులోని నాలుగో వార్డును పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ వార్డులో 178 హౌస్ హోల్డర్ కార్డులున్నాయి. తహసీల్దార్ నేతృత్వంలో డిప్యూటీ తహసీల్దార్ జంగయ్య, టీఎంసీ లక్ష్మి, మున్సిపల్ వార్డు అధికారులు, బిల్ కలెక్టర్ సర్వేలో పాల్గొంటున్నారు. శుక్రవారం చేపట్టిన సర్వేను ఆర్డీవో పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

ఆదరణ పెరిగినా.. సౌకర్యాలు అంతంతే

● షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో వేధిస్తున్న బస్సులు, సిబ్బంది కొరత ● ఇబ్బందుల్లో ప్రయాణికులు

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: షాద్‌నగర్ నియోజకవర్గానికి వందల సంఖ్యలో పరిశ్రమలు రావడం, పెద్ద పెద్ద షాపింగ్‌మాల్స్, వ్యాపార సముదాయాలు ఏర్పాటుతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఫలితంగా వివిధ రాష్ట్రాల నుంచి కార్మికులు జీవనోపాధి ఇక్కడికి వచ్చి నివాసం ఉంటున్నారు. షాద్‌నగర్, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉన్న పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్ సంస్థల్లో పనిచేయడానికి ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడంలో విఫలమవుతోంది. ప్రయాణికులు పెరుగుతుంటే షాద్‌నగర్ డిపోలో బస్సుల సంఖ్య తగ్గుతూ రావడం ఆందోళనకు గురిచేస్తోంది. దీంతో బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూడాల్సిన పరిస్థితి. పలు గ్రామాలకు బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇటీవల పెరిగిన డిమాండ్.. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తీసుకురావడంతో ఒక్కసారిగా ఆర్టీసీ బస్సులకు ఆదరణ పెరిగింది. ఉచితబస్సు పథకానికి ముందు నిత్యం సరాసరి 23 వేల మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటే ప్రస్తుతం దాదాపు 50 వేల ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఇందులో సుమారు 30 వేల మంది మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణాలు కొనసాగిస్తున్నట్లు తెలిసింది.

బాధిస్తున్న కొరత.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా డిపోలో బస్సులు లేకపోవడానికి తోడు సిబ్బంది కొరత ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుతం డిపోలో 100 మంది డ్రైవర్లు, 166మంది కండక్టర్లున్నారు. వీరిలో నిత్యం దాదాపు 30మంది డ్రైవర్లు వివిధ కారణాలతో విధులకు హాజరుకాకపోవడం మరింత బాధిస్తోంది. ఉన్న సిబ్బందితో బస్సులను నడిపించడంలో వారు కూడా ఇబ్బందులు పడుతున్నారు. రద్దీకి అనుగుణంగా డిపోకు 20బస్సులు, 70మంది డ్రైవర్లు, 40మంది కండక్టర్ల అవసరముందని అధికారులు అంటూ.. బెంగళూరు జాతీయరహదారి బైపాస్ కారణంగా హైదరాబాద్, కర్నూలుతోపాటు పాలమూరు రీజియన్ పరిధిలోని డిపోల బస్సులు షాద్‌నగర్ బస్టాండ్‌లోకి ఒక్కటి కూడా రాకపోవడం సమస్యను మరింత పెంచుతోంది.

వినతుల వెల్లువ.. షాద్‌నగర్ డిపో నుంచి హైదరాబాద్, చేవెళ్ల, ఆమనగల్లు, ఆత్మకూర్, మహబూబ్‌నగర్‌తో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు బస్సులు నడుస్తాయి. డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి హైదరాబాద్, ఆమనగల్లు, మహబూబ్‌నగర్ మార్గాల్లో బస్సులు, ట్రిప్పుల సంఖ్య పెంచాలని ప్రయాణికుల నుంచి వినతులు వచ్చాయి. అలాగే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు బస్సులను నడిపించాలని కోరుతున్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఇటీవల డిపోకు 15 బస్సులు మంజూరయ్యాయి. కానీ సిబ్బంది కొరత కారణంగా 9 బస్సులే వచ్చాయని అధికారులు తెలిపారు.



షాద్‌నగర్ బస్టాండ్

ఆర్టీసీ డిపో ఏర్పాటు:	1978
ఒకదశలో బస్సుల సంఖ్య:	120
ప్రస్తుతం:	86 (సంస్థవి 50, అద్దె బస్సులు 36)
నిత్యం తిరిగే కిలోమీటర్లు:	31 వేల కి.మీ.
రోజూ తిరిగే రూట్లు:	49

సమస్యల పరిష్కారానికి చర్యలు

–ఉష, డిపో మేనేజర్, షాద్‌నగర్

డిపోలో ఉన్న బస్సులు, సిబ్బంది కొరతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. డయల్‌యువర్ డీఎంతోపాటు ఇతర సందర్భాల్లో ప్రయాణికుల నుంచి వస్తున్న వినతులు, సమస్యలు, సూచనలను అధికారులకు తెలిపాం. బస్సుల సంఖ్య పెంచడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

రాజేంద్రనగర్:	8008573330
శంకర్‌పల్లి:	8008573266
షాద్‌నగర్:	8008573907
శంషాబాద్:	9963096353

రాజేంద్రనగర్, నందిగామ, న్యూస్‌టుడే

? అత్తాపూర్ హుడాకాలనీలో కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. దీనిపై ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. –నాగేశ్వర్‌రావు, హుడాకాలనీ

✓ హుడా కాలనీలో సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తా. –రవికుమార్, ఉపకమిషనర్

? నందిగామ నుంచి సల్వేంద్రిగూడకు వెళ్లే రహదారి పక్కన అంతర్గత కేబుల్ ఏర్పాటు కోసం ప్రైవేట్ ఏజెన్సీలు గోతులు తీసి మట్టిని రోడ్డుపై పోయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. –మహేందర్, సల్వేంద్రిగూడ

✓ కేబుల్, పైప్‌లైన్ ఏర్పాటుకు మూడు ప్రైవేట్ సంస్థలు అనుమతులు తీసుకున్నాయి. గోతులు తీసిన మట్టిని రోడ్డుపై వేయడానికి వీలులేదు. ఘటనా స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –హేమంత్, పంచాయతీరాజ్ ఏఈ, నందిగామ

చదువుకు పేదరికం అడ్డు కాదు: ప్రకాష్‌గౌడ్



భార్గవిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

శంషాబాద్, న్యూస్‌టుడే: పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా చదివిన విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఎంబీబీఎస్ సీటు సాధించిన సాతంరాయికి చెందిన భార్గవిని శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో శాలువాతో సన్మానించి మాట్లాడారు. పేద కుటుంబానికి చెందిన భార్గవిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంతోష్‌గౌడ్, దయానంద్, రమేష్, చంద్రయ్య, ముఖేష్ పాల్గొన్నారు.

బండ్లగూడజాగీర్: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి పాటుపడుతున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ స్పష్టం చేశారు. బండ్లగూడజాగీర్ కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీహిల్స్, డాక్టర్స్ కాలనీ, నర్సారెడ్డి కాలనీ వాసులు శుక్రవారం ఎమ్మెల్యేను కలిశారు. డ్రైనేజీ, తాగునీటి సమస్య, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. పద్మశ్రీహిల్స్ కాలనీలో చేపట్టదలచిన వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి చొరవ చూపనున్నట్లు హామీ ఇచ్చారు. ఆయన్ను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకుడు క్యాతం పాపయ్యయాదవ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, ఠాకూర్, మస్తాన్ తదితరులున్నారు.

కుటుంబ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



చేవెళ్ల మండలం దేవరంపల్లిలో మహిళతో మాట్లాడుతున్న దివ్యదేవరాజన్. చిత్రంలో యాదయ్య, శశాంక తదితరులు

చేవెళ్ల, న్యూస్‌టుడే: కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం చేపడుతున్న సర్వే పకడ్బందీగా నిర్వహించాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) సీఈవో, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారి దివ్య దేవరాజన్, కలెక్టర్ శశాంక అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఆర్డీవో సాయిరాం తదితరులతో కలిసి వారు గ్రామంలో పర్యటించారు. సర్వే వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించి అడిగిన సమాచారాన్ని తెలపాలన్నారు. సర్వే పూర్తయ్యాక ఆ వివరాలన్నీ ఆన్‌లైన్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ నెల 7 వరకు సర్వే కొనసాగుతుందని తెలిపారు. వారి వెంట తహసీల్దారు కృష్ణయ్య, మాజీ సర్పంచి నరహరిరెడ్డి తదితరులున్నారు.

వృద్ధులను నిర్లక్ష్యం చేయడం సరికాదు



వృద్ధులను సన్మానిస్తున్న గ్రేస్ స్వచ్ఛందసంస్థ అధ్యక్షురాలు సదాలక్ష్మి

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు సదాలక్ష్మీ ఈ సందర్భంగా పలువురు వృద్ధులను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... చాలామంది వృద్ధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు వృద్ధాప్యానికి చేరుకోగానే వారిని కొందరు అమానవీయంగా రోడ్లపై వదిలిపెడుతున్న సందర్భాలను చూస్తున్నామన్నారు. అలాంటి సమయంలో గుండె తరుక్కుపోతుందన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చేవెళ్ల: సీఎం సహాయనిధి పేదలకు వరంలా మారిందని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన 221 మంది లబ్ధిదారులకు శుక్రవారం చేవెళ్లలోని క్యాంపు కార్యాలయంలో రూ.95.30 లక్షలు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే 33 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు కృష్ణయ్య, నాయకులు వసంతం, కృష్ణారెడ్డి, ఆగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రుల రాక: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం చేవెళ్లలోని పద్మావతి కన్వెన్షన్‌లో 'తెలంగాణ ప్రజాపాలనలో ఉపాధ్యాయుల పాత్ర' అంశంపై నిర్వహిస్తున్న విద్యా సదస్సుకు రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, ఉమ్మడ జిల్లాలోని ఎమ్మెల్యేలు, రంగారెడ్డి, వికారబాద్ జిల్లాల కలెక్టర్లు హాజరవుతారని ఎమ్మెల్యే తెలిపారు. సదస్సు ఏర్పాట్లను ఉపాధ్యాయ సంఘాల నేతలతో కలిసి ఆయన పరిశీలించారు.

మొయినాబాద్: యువత క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మొయినాబాద్ మండల కేంద్రంలోని మెథడిస్ట్ జిల్లా యూత్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో అవుట్‌డోర్ గేమ్స్ నిర్వహిస్తున్నారు. మొత్తంగా 29 చర్చిలకు సంబంధించిన యువ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పాస్టర్లు, విద్యార్థులకు మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, పీఏసీఎస్ ఛైర్మన్ చంద్రారెడ్డి, ప్రేమ్‌కుమార్, విజయరావ్, చిన్న, శ్రీధర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఐక్యత, ఆరోగ్యం



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న అంజయ్యయాదవ్. చిత్రంలో నవీన్‌కుమార్‌రెడ్డి, నరేందర్ తదితరులు

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: క్రీడల ద్వారా ఐకమత్యం, సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, అలాంటి ఆటలకు నిత్యం కొంత సమయం కేటాయించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. షాద్‌నగర్ మినీస్టేడియంలో భారాస నాయకుడు నందారం అశోక్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. వీటిని శుక్రవారం వారు ప్రారంభించి మాట్లాడారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఎంచుకున్న క్రీడలో రాణించాలని క్రీడాకారులను కోరారు. ఈ టోర్నమెంట్ 15 రోజులపాటు జరుగుతుందని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 70 టీంలు ఇందులో పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పురపాలిక ఛైర్మన్ నరేందర్, వైస్‌ఛైర్మన్ నటరాజ్, శ్రీనివాస్‌గౌడ్, సుధీర్, బచ్చుల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదు: కార్తీక్ రెడ్డి

బండ్లగూడజాగీర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని భారాస రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పి.కార్తీక్‌రెడ్డి అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న తమను సీఎం రేవంత్‌రెడ్డి కావాలని వ్యక్తిగత బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి బెదిరింపులకు ఇంద్రారెడ్డి కుటుంబం లొంగేది లేదని స్పష్టం చేశారు. శుక్రవారం బండ్లగూడజాగీర్ దర్గాఖలీజ్‌ఖాన్‌లో మాజీ మంత్రి ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళనపై రేవంత్‌రెడ్డికి సరైన అవగాహన లేదన్నారు. పేదలతో ఆయన కర్కశంగా వ్యవహరిస్తున్నారని.. తాము ప్రజల పక్షాన పోరాడుతున్నందుకు తమ కుటుంబాన్ని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేశారని అన్నారు. సమావేశంలో రావులకోళ్ల నాగరాజు, రవీందర్‌రెడ్డి, ఖాజ, నవాబు ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి సీఐగా శ్రీనివాస్‌గౌడ్

చేవెళ్ల గ్రామీణ, న్యూస్‌టుడే: శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ సీఐగా శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న హబీబుల్లాఖాన్ గచ్చిబౌలి ఠాణాకు బదిలీ అయ్యారు. అక్కడ డీఐగా పనిచేస్తున్న శ్రీనివాస్‌గౌడ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి



మొయినాబాద్‌లో సబిత తదితరుల నివాళులు



దర్గాఖలీజ్‌ఖాన్‌లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో..

మొయినాబాద్, బండ్లగూడజాగీర్, రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: దివంగత మాజీ మంత్రి ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా మొయినాబాద్‌లోని ఆయన విగ్రహానికి మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించారు. కార్యక్రమంలో సబితారెడ్డి తనయులు కౌశిక్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, భారాస రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నరసింహారెడ్డి, జయంత్, సుధాకర్ యాదవ్, డప్పు రాజు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. దర్గాఖలీజ్‌ఖాన్‌లోని ఇంద్రారెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు ముద్దం రాము, షాపురం టింకురెడ్డి తదితరులు నివాళులర్పించారు.

రాష్ట్రంలో భవిష్యత్తు భాజపాదే: నర్సింహారెడ్డి



అత్తాపూర్‌లో సభ్యత్వ నమోదులో పాల్గొన్న భాజపా జిల్లా అధ్యక్షుడు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: భవిష్యత్తులో రాష్ట్రంలో భాజపానే అధికారం చేజిక్కించుకోవడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. అత్తాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భాజపా సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. భారాస ప్రభుత్వ పనితీరును గతంలో ప్రజలు చూశారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలన మరింత దారుణంగా ఉందని ఆరోపించారు. అందుకే ప్రజలు భాజపానే రాష్ట్రంలో ప్రత్యామ్నాయమనే భావనకు వచ్చారన్నారు. కార్యక్రమంలో అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత, మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, కొమురయ్య, మల్లేష్‌యాదవ్, కె.సుధాకర్, కిరణ్‌చారి, ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రులు



శంషాబాద్ శృంగేరి ఆలయంలో మహేశ్వరిగా..



శివమారుతీ గీతామందిరంలో గాయత్రిమాతగా..

షాద్‌నగర్ న్యూటౌన్, బండ్లగూడజాగీర్, శంషాబాద్, నందిగామ, కొందుర్గు, మొయినాబాద్, షాబాద్, న్యూస్‌టుడే: దేవీ నవరాత్రుల్లో భాగంగా రెండోరోజైన శుక్రవారం అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. రాజేంద్రనగర్, షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గాల్లోని దేవాలయాలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆయా ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.



షాద్‌నగర్‌లో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



నందిగామలోని దుర్గామాత మండపంలో..



నార్సింగిలో..

పారిశుద్ధ్య కార్మికుడి కుమార్తెకు ఎంబీబీఎస్ ఉచిత సీటు



కందాడ హిందు

చేవెళ్ల, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న వ్యక్తి కుమార్తె వైద్య విద్యలో ఉచిత సీటు సాధించి అందరితో శభాష్ అనిపించుకుంది. చేవెళ్ల గ్రామ పంచాయతీలో కందాడ సాయన్న పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తుండగా అతడి భార్య సుజాత ఓ ప్రైవేటు పాఠశాలలో ఆయాగా పని చేస్తోంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. పెద్ద కుమార్తె వివాహం కాగా రెండో కుమార్తె హిందు వికారాబాద్ జిల్లాలోని ఎన్నెపల్లి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పదోతరగతి వరకు చదివింది. ఇబ్రహీంపట్నం(నల్లకంచ)లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో ఇంటర్ పూర్తి చేసింది. ఎంబీబీఎస్‌లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షకు హాజరై 720 మార్కులకు 466 మార్కులు సాధించింది. ఇటీవల నిర్వహించిన ప్రవేశాల్లో వరంగల్(నర్సంపేట) కాళోజీ వైద్య కళాశాలలో ఉచిత సీటు కైవసం చేసుకుంది. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచిత సీటు సంపాదించిన విద్యార్థిని హిందుకు చేవెళ్లకు చెందిన భాజపా నాయకుడు డా.మల్గారి వైభవ్‌రెడ్డి రూ.లక్ష ఆర్థిక సాయం ప్రకటించారు. శనివారం హిందు కుటుంబసభ్యులను కలిసి సాయం అందిస్తానని, ఉన్నత చదువులకు సాయపడతానని హామీ ఇచ్చారు.

సుప్రీం తీర్పు అమలు చేయకపోతే ఉద్యమం

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహ, ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు మద్దిలేటి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. డీఎస్సీ ఫలితాల్లో మాదిగలకు జరిగిన అన్యాయానికి నిరసనగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం షాద్‌నగర్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వర్గీకరణను అమలుచేయకుండా డీఎస్సీ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం మాదిగలను విస్మరించడమేనన్నారు. మాదిగల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ 9న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో ప్రశాంత్, కృష్ణ, నాని, భానుప్రసాద్, రత్నం, చిట్టిబాబు, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.

గొర్రెల కాపరులను చితకబాదినవారిపై కేసు

చేవెళ్ల గ్రామీణ, న్యూస్‌టుడే: బతుకుదెరువు కోసం గొర్రెలను మేపుతూ వలస వచ్చిన కాపరులను చితకబాదిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లాకు చెందిన గొల్ల చంద్రప్పతో పాటు మరి కొంతమంది తమ గొర్రెలను మేపుతూ చేవెళ్ల వైపు వచ్చారు. గురువారం సాయంత్రం పామెన గ్రామ శివారులో తమ గొర్రెలను మేపుతుండగా సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు నిర్దాక్షిణ్యంగా వారిని కొట్టారు. ఇటు వైపు ఎందుకు వచ్చారంటూ కర్రలతో గొర్రెలను, కాపరులను చితకబాదారు. బాధితులు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు.

మౌలానా సయ్యద్ హుసేన్ మదానీకి సన్మానం

కాటేదాన్, న్యూస్‌టుడే: దేశభక్తి, శాంతి పెంపొందేలా రచనలు చేసే సయ్యద్ హుసేన్ మదానీకి కేంద్ర ప్రభుత్వ సంస్థ డిప్లొమాటిక్ ఎన్‌క్లేవ్ చాణక్యపురి ఇటీవల డిల్లీలో గౌరవ డాక్టరేట్‌ను అందించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ హసన్‌నగర్‌లోని జామా మసీదు కమిటీ సభ్యులు ఆయనకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మదానీని సత్కరించారు.

తాగునీటి సహాయకులకు శిక్షణ

కొందుర్గు: మిషన్ భగీరథ తాగునీటి పథకంలో ఎదురయ్యే సమస్యలపై ఎలా స్పందించాలనే విషయమై మంచినీటి సహాయకులకు గ్రామీణ నీటి సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో నాలుగు రోజులపాలు శిక్షణ ఇస్తున్నారు. అందులో భాగంగా మూడో రోజు శుక్రవారం జిల్లేడు చౌదరిగూడ, కొందుర్గు మండలాలకు చెందిన సహాయకులకు నీటి సరఫరా, పైపులైన్ల మరమ్మతు, విద్యుత్ సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా ఏఈ జయశ్రీ, జిల్లేడు చౌదరిగూడ ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, కొందుర్గు ఎంపీవో లాలయ్య, నీటి సహాయకులు పాల్గొన్నారు.

మహేశ్వరం

•మహేశ్వరం • ఇబ్రహీంపట్నం • కల్వకుర్తి

ప్రజా సమస్యలపై నిత్యం ఉద్యమించాలి: సీపీఎం


మాట్లాడుతున్న కిషన్

తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం ఉద్యమించాలని సీపీఎం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కన్వీనర్ డి.కిషన్ సూచించారు. శుక్రవారం రాగన్నగూడ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో ఆపార్టీ శాఖ మహాసభను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలన్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు వచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అనంతరం జేఎన్ఎన్‌యూఆర్ఎం సీపీఎం నూతన శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పల్లె కృష్ణతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు.

ఆరోగ్యానికి మించిన సంపద లేదు: కేఎల్ఆర్


పరీక్ష చేయించుకుంటున్న కేఎల్ఆర్

మహేశ్వరం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించినప్పుడే కుటుంబం, సమాజం బాగుంటుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శ్రీశివగంగారాజరాజేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఒనస్ ఆసుపత్రి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. 50 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఏటా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంపూర్ణ ఆరోగ్యానికి మించిన సంపద లేదని సూచించారు. దేపభాస్కర్‌రెడ్డి, అల్లెకుమార్, రఘుపతి, రాజునాయక్, మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

దసరాకు ప్రత్యేక బస్సులు

కంచన్‌బాగ్, న్యూస్‌టుడే: దసరా పండగ సందర్భంగా పలు ప్రాంతాలకు ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ప్రత్యేక బస్సులు ఈ నెల 5 నుంచి 12 వరకు నడిపించనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ హయత్‌నగర్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఆపరేషన్స్) వి.సుచరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంజీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, సంతోష్‌నగర్, ఉప్పల్ నుంచి విజయవాడ, కోదాడ, సూర్యాపేట, నల్గొండ, మిర్యాలగూడ, ఖమ్మం, ఆమన్‌గల్, కల్వకుర్తి, చింతపల్లి, మాల్, వరంగల్, హన్మకొండ, భువనగిరి తదితర ప్రాంతాలకు ఈ ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని వివరించారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

స్పందనకు వందనం

మీర్‌పేట న్యూస్‌టుడే: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి ప్రశాంతిహిల్స్ ఫేజ్-4 కాలనీలో రోడ్డు నంబర్ 8 నుంచి 13 వరకు వీధి దీపాలు వెలగడం లేదని 'ఈనాడు'లో వచ్చిన వార్తకు మేయర్ దుర్గదీప్‌లాల్ స్పందించారు. పని చేయని దీపాల స్థానంలో కొత్తవాటిని బిగించి సమస్యను పరిష్కరించినట్లు శుక్రవారం ఆమె తెలిపారు.

నిధులున్నా.. వసతులు ఒనగూరేనా?

అంగన్‌వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులపై సందిగ్ధం

తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే ఆయా నిధులు ఏమేరకు సరిపోతాయో ననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తక్కువ నిధులతో పనులు చేసేందుకు గుత్తేదారులు కూడా ముందుకు రాని పరిస్థితి. దీంతో కొన్నిచోట్ల పనులు ప్రారంభం కాగా.. మరికొన్ని కేంద్రాల్లో సందిగ్ధం నెలకొంది. హయత్‌నగర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో తుర్కయంజాల్, పెద్దఅంబర్‌పేట్, కుంట్లూరు, కోహెడ, సరూర్‌నగర్ క్లస్టర్లు ఉన్నాయి. వీటి పరిధిలో పక్కా భవనాలున్న అంగన్‌వాడీ కేంద్రాలు 57 వరకు ఉన్నాయి. వీటిలో 27 కేంద్రాల్లో తాగునీటి వసతి కల్పించనున్నారు. ఒక్కో కేంద్రానికి రూ.17వేల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో కుళాయి కనెక్షన్, సింటెక్స్ ట్యాంకు, పైపులైను వంటి పనులు చేపట్టనున్నారు. మిగతా 30 కేంద్రాలకు ఒక్కో కేంద్రానికి రూ.36వేల చొప్పున మంజూరయ్యాయి. ఈ నిధులతో మూత్రశాల, మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకు, ఔట్‌లెట్ నిర్మాణం వంటివి నిర్మించనున్నారు.

చాలీచాలని నిధులు.. సమన్వయలోపం..

అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం మంజూరుచేసిన నిధులు ఏమేరకు సరిపోతాయి అనే దానిపై ఇంజినీరింగ్ అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. చేపట్టాల్సిన పనులకు ప్రభుత్వం కేటాయించిన నిధులు సరిపోవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంత తక్కువ నిధులతో పనులు చేపట్టేందుకు గుత్తేదార్లు సైతం ముందుకురావడం లేదని తెలిసింది. దీనికితోడు ఇంజినీరింగ్, ఐసీడీఎస్ అధికారుల మధ్య సమన్వయ లోపంతో పనుల్లో తీవ్ర జాప్యం నెలకొంది. పెద్దఅంబర్‌పేట్, సరూర్‌నగర్ క్లస్టర్ల పరిధిలో పలుచోట్ల పనులు ప్రారంభం కాగా తుర్కయంజాల్ పుర పరిధిలో ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

త్వరలో పనులు ప్రారంభిస్తాం

అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతుల కల్పనకు నిధులు మంజూరయ్యాయి. తుర్కయంజాల్‌లో అన్ని కేంద్రాలను అధికారులు పరిశీలించి పనులకు సంబంధించిన అంచనా వ్యయాన్ని సిద్ధం చేస్తున్నారు. ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ త్వరలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే కొన్ని కేంద్రాల్లో పనులు ప్రారంభమయ్యాయి. **– రేణుకాదేవి, సీడీపీఓ**


తొర్రూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇంజినీరింగ్, ఐసీడీఎస్ అధికారులు

మత్తు వ్యసనాలకు దూరంగా ఉండండి


సదస్సులో షీ టీం సభ్యులు, విద్యార్థులు, అధ్యాపకులు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నందూరి శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం కళాశాలలో షీ టీం ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, షీ టీం సభ్యులు మాట్లాడుతూ సమాజంలో విద్యార్థుల పాత్ర కీలకమని, మంచిగా చదువుకుంటే ఉన్నత స్థానాల్లో ఉండవచ్చని అన్నారు. డ్రగ్స్‌కు బానిసలుగా మారొద్దని సూచించారు.

రానునాయక్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

మీర్‌పేట: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఉద్యమకారులకు అండగా నిలిచి రజాకార్ల తుపాకీ తూటాలకు బలైన లంబాడా యోధుడు రానునాయక్ విగ్రహ ప్రతిష్ఠాపనకు మీర్‌పేట కార్పొరేషన్ చందనచెరువు కట్ట మీద శుక్రవారం భూమిపూజ చేశారు. మీర్‌పేట కార్పొరేటర్లు ఇంద్రావత్ రవినాయక్, నీలానాయక్, అనిల్‌కుమార్‌యాదవ్, గిరిజన సంఘాల నాయకులు దీప్‌లాల్‌చౌహాన్, దశయనాయక్, తదితరులు పాల్గొన్నారు.

నవదుర్గా నమోస్తుతే..


మహేశ్వరంలో బాలాత్రిపుర సుందరిగా అమ్మవారు


ఆమనగల్లు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కుంకుమార్చన


ఇబ్రహీంపట్నంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


అష్టలక్ష్మి ఆలయంలో సూర్యప్రభ వాహనంపై అమ్మవారు


ఆర్కేపురంలోని కుర్తాళం ప్రత్యంగిరా అమ్మవారు


కందుకూరులో గాయత్రీ దేవిగా..


ఆర్కేపురం శ్రీవిద్యాపీఠంలో దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా చండీయాగం నిర్వహిస్తున్న పీఠం ప్రతినిధి నారాయణ చక్రవర్తిశర్మ


చంద్రధనలో కొలువుదీరిన దుర్గామాత


మంగళపల్లి పటేల్‌గూడలో జైమాతాది యువజన సంఘం ఆధ్వర్యంలో..

నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు: ప్రొ.లింబాద్రి


మాట్లాడుతున్న ప్రొ.లింబాద్రి. వేదికపై శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్, ఎం.శ్రీనివాసరావు తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను నైపుణ్యంతో తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడుతోందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.లింబాద్రి అన్నారు. గుంతపల్లిలోని అవంతి గ్రూప్ కళాశాలల్లో శుక్రవారం ఇంజినీరింగ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలను విద్యా సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావుతో కలిసి ప్రొ.లింబాద్రి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతమైన కలలు కని.. సాకారం చేసుకోవడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. వ్యసనాల జోలికి వెళ్లొద్దని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి డ్రగ్స్ నిర్మూలనకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నారని వివరించారు. టీహబ్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీనివాస్, సీఈడీ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ వై.త్రిపురాంబ, కళాశాలల జనరల్ సెక్రటరీ డా.ఎం.ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు. విద్యార్థుల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్: భారాస


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నిట్టనిలువున మోసం చేసిందని భారాస జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో భారాస పార్టీ ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రూ.2లక్షల రుణమాఫీపై కాంగ్రెస్ నేతలు దేవుళ్లపై ఒట్లువేసి మాట తప్పడాన్ని రైతులు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతన్నలే సమాధి చేస్తారని అన్నారు. ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటి సరిగా అమలు చేయలేదన్నారు. రైతు బంధులో భాగంగా ఎకరానికి ఏడాదికి రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నేటికీ దానిని అమలు చేయడం లేదని విమర్శించారు. రైతు బీమా, రుణమాఫీ, పంటల కొనుగోళ్లు సక్రమంగా అమలు చేసి క్వింటాలు ధాన్యంకు రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వెంకటరమణారెడ్డి, ఆకుల యాదగిరి, బిట్ల వెంకట్‌రెడ్డి, చీరాల రమేష్, భారాస నేతలు పాల్గొన్నారు.

మురుగును నాలాలో కలపొద్దని ఆందోళన

ఆర్కేపురం: ఎల్బీనగర్ నుంచి నాగోల్ వెళ్లే రహదారిలో మ్యాన్‌హోల్ లీకై మురుగు పొంగుతుంది. ఆ మురుగు లైన్‌ను ఈస్ట్‌యాదవ్‌నగర్ వరద నాలాకి కలుపుతున్నారని తెలిసి స్థానికులు ఆందోళన చేశారు. వరద నాలాకు మురుగు లైన్ కలపొద్దని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. వాన కురిసిన ప్రతిసారి నాలా పొంగుతుందని, ఇప్పుడు మురుగును నాలాలో కలిపితే ఇళ్లలోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రఘువర్ధన్, వెంకట్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి నాణ్యత పర్యవేక్షణపై అవగాహన

తలకొండపల్లి: తలకొండపల్లి మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం నీటి నాణ్యత పర్యవేక్షణపై మిషన్ భగీరథ అధికారులు సహాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామపంచాయతీల్లో నీటి నాణ్యత పర్యవేక్షణ విధానాన్ని ఏఈ ప్రణీత్, కేతన్ వివరించారు. ఎంపీవో రఘు, స్నేహలత, రఘుమారెడ్డి, కవిత పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

మహేశ్వరం 80085 73290
ఇబ్రహీంపట్నం 80085 73295
ఆమన్‌గల్, కడ్తాల్ 98481 98888
ఉ.10 నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య మాత్రమే

తుర్కయంజాల్ పురపాలిక, పహాడీషరీఫ్, న్యూస్‌టుడే:

? బడంగ్‌పేట కార్పొరేషన్ మామిడిపల్లి మార్గం జల్‌పల్లి పీ7 రహదారి మధ్యలోని పచ్చని చెట్ల కొమ్మలు నరికేశారు. వాటిని తొలగించకపోవడంతో మార్నింగ్ వాక్‌కు వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు.
– ఇస్మాయిల్, జహీర్, జల్‌పల్లి

✓ దృష్టిసారించి బాటసారుల ఇబ్బందులు తొలగిస్తాం. కొట్టేసిన కొమ్మలపై విద్యుత్తు అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తాం.
– పారిజాత నరసింహారెడ్డి, బడంగ్‌పేట మేయర్

? సాగర్ రహదారి తుర్కయంజాల్ మాసాబ్‌చెరువు ప్రధాన కట్ట సుందరీకరణ పార్కులో ఏర్పాటుచేసిన ప్రజా మరుగుదొడ్ల నిర్వహణను పట్టించుకోకపోవడంతో అధ్వానంగా మారాయి. – రఘు, స్థానికుడు.

✓ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం.
–ప్రవీణ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సంక్షిప్త సమాచారం

బీఈడీ పరీక్ష ఫలితాలు విడుదల

లాలాపేట: ఓయూ పరిధిలోని బీఈడీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఓయూ వెబ్‌సైట్ చూడాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

సరూర్‌నగర్, న్యూస్‌టుడే: భవ్య ఆస్పత్రి, ఫణిగిరి కాలనీ 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు సరూర్‌నగర్ డీఈ రామ్‌కృష్ణ తెలిపారు.

- పెద్దఅంబర్‌పేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిలిపివేస్తున్నారు.
- మోర్, విజయపురికాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు అంతరాయం ఉంటుంది.

ఇబ్రహీంపట్నం: మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఎంబీఆర్‌నగర్ ఫీడర్ పరిధిలో, మధ్యాహ్నం 3నుంచి 4 గంటల వరకు గురునానక్ ఫీడర్ పరిధిలో విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్‌రావు చెప్పారు.

దసరా కానుకల పంపిణీ

ఇబ్రహీంపట్నం, యాచారం: యాచారం మండలం మాల్ పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ సొంత డబ్బులతో శుక్రవారం దసరా కానుకగా దుస్తులు, చీరలు అందజేశారు.

తలకొండపల్లి: రామకృష్ణపురంలో మహిళలకు శతాబ్ది టౌన్‌షిప్ అధినేత కాసు శ్రీనివాస్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు. పంచాయతీ కార్మికులకు దుస్తులు అందించారు. పీఏసీఎస్ ఛైర్మన్ కేశవరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

సూర్యప్రకాశ్‌రావుకు అభినందనలు

తలకొండపల్లి: కల్వకుర్తిలోని సూర్యలత స్పిన్నింగ్ మిల్లు కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన భారాస నేత సూర్యప్రకాశ్‌రావును శుక్రవారం మిషన్ భగీరథ పథకం మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేశ్ సన్మానించారు. అధికార పార్టీ బలపర్చిన అభ్యర్థిపై గెలుపొందడంతో పార్టీలో ఉత్సాహన్ని నింపిందని ఆయన అన్నారు.

కుటుంబ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి


చేవెళ్ల మండలం దేవరంపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్, కలెక్టర్ శశాంక

చేవెళ్ల, న్యూస్‌టుడే: కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం చేపడుతున్న సర్వే పకడ్బందీగా నిర్వహించాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) సీఈవో, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేకాధికారి దివ్య దేవరాజన్, కలెక్టర్ శశాంక అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఆర్డీవో సాయిరాం తదితరులతో కలిసి వారు గ్రామంలో పర్యటించారు. సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించి అడిగిన సమాచారాన్ని తెలపాలన్నారు. సర్వే పూర్తయ్యాక ఆ వివరాలన్నీ ఆన్‌లైన్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ నెల 7 వరకు సర్వే కొనసాగుతుందని తెలిపారు.

ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి, నేతలు

మొయినాబాద్, బండ్లగూడజాగీర్, న్యూస్‌టుడే: దివంగత మాజీ మంత్రి ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా మొయినాబాద్‌లోని ఆయన విగ్రహానికి మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించారు. సబితారెడ్డి తనయులు కౌశిక్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, భారాస రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నరసింహారెడ్డి, జయంత్, సుధాకర్ యాదవ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

గరీబోళ్లను పండగకు దూరం చేసింది ప్రభుత్వం: ఎంపీ


నాగోలు, న్యూస్‌టుడే: చైతన్యపురి డివిజన్‌లోని మూసీ పరీవాహక ప్రాంతాలైన న్యూమారుతీనగర్, గణేష్‌నగర్, ఫణిగిరి కాలనీ, వినాయక్‌నగర్, కొత్తపేట డివిజన్ సత్యానగర్‌లోని బాధితులను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శుక్రవారం రాత్రి పరామర్శించారు. ఎవరూ భయపడాల్సిన పని లేదన్నారు. గరీబోళ్లను పండగ చేసుకోనీయకుండా చేసిన రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుందని.. అందుకే మంత్రులు అవాకులు, చెవాకులు పేలుతున్నారని విమర్శించారు. కూల్చివేతల విషయమై భయభ్రాంతులకు గురై అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన వినాయక్‌నగర్ కాలనీవాసి లక్ష్మమ్మ(55)ను ఆయన ఫోనులో పరామర్శించారు. నిండు గర్భిణిగా ఉన్న ఓ యువతి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన ఆమె భర్త మహేష్‌ను ధైర్యంగా ఉండాలని సూచించారు.

మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం నేడు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న చిలుక మధుసూదన్‌రెడ్డి తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే : గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం శనివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం లోని పండ్ల మార్కెట్ ప్రాంగణంలో ఉంటుందని ఉన్నత శ్రేణి కార్యదర్శి లోకిని శ్రీనివాస్ తెలిపారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా చిలుక మధుసూదన్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్‌గా సీహెచ్ భాస్కర్‌చారి, పలువురు సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. మార్కెట్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభావేదికను, ఇతర ఏర్పాట్లను శుక్రవారం నూతన ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ అధికారులు పర్యవేక్షించారు.

ధ్యానరత్న ఎస్.ఆర్.ప్రేమయ్య మృతి



కడ్తాల్ (ఆమనగల్లు): పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా ట్రస్టు సభ్యుడు ఎస్.ఆర్.ప్రేమయ్య (71) శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. రెండు రోజుల కిందట అనారోగ్యానికి గురైన ఆయన నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. వనపర్తి జిల్లా కొత్తకోటకు చెందిన ఎస్.ఆర్.ప్రేమయ్య రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మహేశ్వర మహాపిరమిడ్ వ్యవస్థాపకుడు స్వర్గీయ సుభాష్ పత్రీజీతో కలిసి పని చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి ధ్యానం విశిష్టతను తెలియజేసి లక్షలాదిమందిని ధ్యానం వైపు మళ్లించారు. ధ్యానమయ జీవితంతోపాటు శాఖాహార సమాజాన్ని నిర్మించడానికి కృషిచేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా పిరమిడ్ స్పిరిచువల్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా ధ్యానరత్న అవార్డును అందజేసింది.

పిడుగుపాటుకు ఆరు గొర్రెలు మృత్యువాత

ఇబ్రహీంపట్నం, మంచాల, న్యూస్‌టుడే: పిడుగుపాటుకు ఆరు గొర్రెలు మృతి చెందిన సంఘటన మంచాల మండలం బండలేమూర్ గ్రామం దసరాబండ సమీపంలో చోటుచేసుకుంది. బండలేమూర్ గ్రామానికి చెందిన మల్లం దశరథ శుక్రవారం సాయంత్రం గొర్రెలను మేపుతుండగా వర్షం కురుస్తున్న సమయంలో పిడుగు పడింది. దీంతో ఆరు గొర్రెలు మృతి చెందగా దశరథకు గాయాలయ్యాయి.

ఆసక్తి ఉన్న క్రీడల్లో యువత రాణించాలి


నాదర్‌గుల్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మేయర్ పారిజాత

బాలాపూర్, న్యూస్‌టుడే: యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత సూచించారు. నాదర్‌గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 38వ సబ్ జూనియర్ బాయ్స్ నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను శుక్రవారం ఆమె పరిశీలించారు. క్రీడల్లో ఆసక్తిని పెంచుకుని రాణించాలని ఆమె అన్నారు.

మీర్‌పేట ఠాణా పరిధిలో సన్నాహక సమావేశం

బాలాపూర్: మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపాల నిర్వాహకులకు, డీజే, సౌండ్ సిస్టమ్ ఆపరేటర్లకు శనివారం సాయంత్రం సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మీర్‌పేట ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు. జిల్లెలగూడలోని మహేంద్ర ఎలైన్ ఫంక్షన్‌హాల్‌లో సమావేశం ఉంటుందని, అందరూ హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వృద్ధురాలి మెడలోని గొలుసు ఎత్తుకెళ్లిన దొంగలు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: వృద్ధురాలి మెడలోని రెండుతులాల బంగారు పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన సంఘటన ఇబ్రహీంపట్నం ఠాణా పరిధి రాందాస్‌పల్లిలో చోటుచేసుకుంది. సీఐ సత్యనారాయణ కథనం ప్రకారం.. రాందాస్‌పల్లికి చెందిన భారతమ్మ(60) శుక్రవారం మధ్యాహ్నం పొలం వద్ద పశువులను మేపుతుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి ఆమె మెడలోని రెండు తులాల బంగారు పుస్తెలతాడు ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

అపసవ్య దిశలో వచ్చి.. ఆయువు తీశారు


మహ్మద్ అబ్దుల్ అలీ

జల్‌పల్లి, న్యూస్‌టుడే: అపసవ్యదిశలో వేగంగా వచ్చిన ఓ బైక్ మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి కథనం ప్రకారం... జల్‌పల్లి గేట్ వద్ద ఉండే మహ్మద్ అబ్దుల్ జావిద్ కుమారుడు అబ్దుల్ అలి (19)ఇంటర్ చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం ద్విచక్రవాహనంపై కాటేదాన్‌కు వెళ్లి జల్‌పల్లికి వస్తున్నాడు. పీ7కార్గోరోడ్డు బాబా కాంట వద్ద ఎదురుగా బైక్‌పై రాంగ్‌రూట్‌లో వచ్చిన ఇద్దరు వ్యక్తులు.. అబ్దుల్ అలీ నడుపుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో అబ్దుల్‌అలీ తలకు తీవ్రగాయాలయ్యాయి. ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఒక్కగానొక్క కుమారుడు ఇక లేడని తెలిసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ప్రమాదానికి కారణమైన ఇద్దరికీ తీవ్రగాయాలవగా వారిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

అడుగుకో గుంత



జల్‌పల్లి, న్యూస్‌టుడే: జల్‌పల్లి- మైలార్‌దేవుపల్లి అంతర్గత మార్గం పీ7 రహదారిలో ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. వర్షం కురిసినా, కురవకపోయినా ఈ రోడ్డుపై మురుగు, వరద పారుతూనే ఉంటుందని వాహనదారులు వాపోతున్నారు. అడుగడుగున గుంతలతో ఈ దారిలో వెళ్లాలంటనే జంకుతున్నారు. జల్‌పల్లి శ్రీరామకాలనీ, మైలార్‌దేవుపల్లి డివిజన్ లక్ష్మీగూడ, వాంబేకాలనీ, రాజీవ్‌గృహకల్ప సముదాయాలకు చెందిన వందలాది మంది నిత్యం గుంతల రోడ్డులో ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు.



చండీహోమానికి రావాలని సీపీ ఆనంద్‌కు ఆహ్వానం



సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్ కాలనీలోని బంగారు మైసమ్మ దేవాలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 8న జరిగే చండీ హోమము, అన్నప్రసాద కార్యక్రమాలకు హాజరు కావాలని కోరుతూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌ను దేవాలయ ఛైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్, కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

సికింద్రాబాద్

•సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

కాంస్య పతక విజేతకు అభినందనలు



అశ్వితను అభినందిస్తున్న అధికారులు

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: బేగంపేటలోని శక్తి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ పూర్వ విద్యార్థిని పోలీస్ అశ్విత ఫ్రాన్స్‌లో జరిగిన 47వ వరల్డ్ స్కిల్ కాంపిటీషన్‌లో బేకరీ విభాగంలో కాంస్య పతకం సాధించారు. కళాశాల ఆవరణలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమెను టూరిజం డైరెక్టర్ కృపాకర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్య పింజల, డైరెక్టర్ యమునా రంగారావు, కళాశాల ప్రిన్సిపల్ అనితా చంద్రన్ సత్కరించి అభినందించారు.

అంగన్‌వాడీ పిల్లలకు బ్యాగుల పంపిణీ



బ్యాగులతో పిల్లలు

పద్మారావునగర్: బన్సీలాల్‌పేట డివిజన్ హమాలీ బస్తీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు మహాలక్ష్మి క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్యాగులను అందజేశారు. క్లబ్ ప్రతినిధులు భాను రాంనాథ్, డా.గిరిజ, నవీన్ పురోహిత, శ్యామల దేవీ, సంధ్య రాణి, జ్యోతి, సావిత్రి అంగన్‌వాడీ టీచర్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

దైనందిన జీవితంలో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: దైనందిన జీవితంలో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ డా.నరేంద్రకుమార్ చెప్పారు. ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో నిర్వహించే మానసిక ఆరోగ్య వారోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రిలో అంకితభావంతో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అభినందనీయులన్నారు. మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.అనిత మాట్లాడుతూ.. వారోత్సవాలు ఈ నెల 10వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. నర్సింగ్ విద్యార్థులు మానసిక ఆరోగ్య సమస్యలపై సమర్థవంతంగా అవగాహన పెంచుతూ సందేశాత్మక స్కిట్స్ ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ సుధారాణి, ఆర్‌ఎంఓ డా.పద్మజ, డా.ఫణికాంత్, డా.వివస్వాన్, అధ్యాపకులు, పోస్ట్‌గ్రాడ్యుయేట్ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన పనులు.. భక్తులకు పాట్లు

బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ ఆలయంలో అసౌకర్యాలు

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ దేవస్థానం వద్ద అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఎప్పుడో పూర్తవ్వాల్సిన మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ అసంపూర్తిగా ఉండిపోయింది. కాగా కేంద్ర టూరిజం విభాగం నిర్మాణం చేస్తామన్న కల్యాణమండపం నిర్మాణం ఇంకా మొదలు కాలేదు. రాష్ట్ర దేవాదాయశాఖ పలకరు.. కేంద్ర టూరిజం విభాగం ఉలకదన్న చందంగా పరిస్థితి తయారైంది. దీంతో వేలాది మంది భక్తులకు అగచాట్లు తప్పడం లేదు.



ఆధునిక కల్యాణ మండపం నమూనా

ఏడు సంవత్సరాలుగా..

బల్కంపేట ఆలయానికి నగరం, రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. వీరంతా తమ వాహనాలు పార్కింగ్ చేయడానికి స్థలం లేక అవస్థలు పడుతున్నారు. రహదారులపై ఎక్కడి పడితే అక్కడ నిలుపుతున్నారు. ఈ సమస్య పరిష్కరించడానికి 2017లో ఆధునిక సౌకర్యాలతో కూడిన ఐదంతస్తుల మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ రూ.5 కోట్లతో నిర్మించాలని నిర్ణయించారు. మొదట్లో పనులు చకచకా జరిగాయి. పునాది తవ్వకాల్లో బండ రావడంతో మొదటి గుత్తేదారు తప్పుకున్నారు. తరువాత కరోనాతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. అప్పటి మంత్రి తలసాని చొరవతో 1165 గజాల్లో దేవస్థానం ఈ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. పనులు మళ్లీ మొదలై.. మూడు స్లాబ్‌లు వేసిన అనంతరం గుత్తేదారుకు డబ్బులు సరిగా ఇవ్వకపోవడంతో పనులు నిలిపివేశారు. దేవస్థానానికి సంబంధించిన నిధులు బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. వీటిని తీయాలంటే రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కావాలి. దేవాదాయ శాఖ కమిషనర్ ఇందుకు చొరవ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. మరో మూడు స్లాబ్‌లతో పాటు మిగతా పనులు పూర్తి చేయాల్సిఉంది.



అసంపూర్తిగా నిలిచిపోయిన మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

వస్తున్నారు.. వెళ్తున్నారు

దేవాలయం వద్ద నాలుగు వందల గజాల్లో ఉన్న కల్యాణ మండపం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. అందుకే ఈ కల్యాణ మండపం కూలగొట్టి ఆధునిక సౌకర్యాలతో ఐదంతస్తుల భవనాన్ని ప్రసాదం పథకంలో భాగంగా రూ.4.40 కోట్లతో నిర్మించడానికి కేంద్ర టూరిజం విభాగం 2022 సెప్టెంబరులో ముందుకు వచ్చింది. భవన నమూనా రూపొందించారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని నరేంద్ర మోదీతో వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేయించారు. రెండు ఏళ్లుగా కేంద్ర టూరిజం విభాగం అధికారులు వస్తున్నారు.. చూస్తున్నారు.. వెళ్తున్నారు తప్ప ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు. స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని ఈ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

మేమున్నాం..మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

సికింద్రాబాద్	: 8008573368
కంటోన్మెంట్	: 8008573361
సనత్‌నగర్	: 8008573356

న్యూస్‌టుడే, రసూల్‌పుర, అడ్డగుట్ట, రెజిమెంటల్‌బజార్

? అన్నానగర్ ప్రధాన రోడ్డులో పలుచోట్ల చెత్త పేరుకుపోయింది. – శ్రీనివాస్, అన్నా నగర్

✓ చెత్తను వెంటనే తరలించి సమస్యను పరిష్కరిస్తాం. – మహేందర్, శానిటరీ సూపరింటెండెంట్

? అడ్డగుట్ట ఏ సెక్షన్ బస్తీలో మురుగు పారుతోంది. దుర్వాసనలు, దోమల వ్యాప్తితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – నరేందర్, అడ్డగుట్ట

✓ సమస్య మా దృష్టికి వచ్చింది. సిబ్బందితో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – ప్రవంత్, సెక్షన్ మేనేజర్

? సికింద్రాబాద్‌లోని ప్యాట్నీసెంటర్ ప్రాంతంలోని ఫ్రీస్టైల్‌లోని హోటల్ ముందు రోడ్డులో వాహనాలను నిలుపుతున్నారు. – సురేష్, సికింద్రాబాద్

✓ రోడ్లమీద వాహనాలను నిలుపకుండా చర్యలు తీసుకుంటాం. వాహనాలను నిలిపి ఉంచితే చలాన్లు విధిస్తాం – ఉపశంకర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించేవారిపై కఠినంగా వ్యవహరిస్తాం



రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసీపీ వెంకటేశ్వర్లు, మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపశంకర్‌లు సూచించారు. శుక్రవారం సికింద్రాబాద్ ఎంజీరోడ్డులోని రాణిగంజ్ ఎక్స్‌రోడ్డు వద్ద రాంగ్‌రూట్ డ్రైవింగ్‌పై మహంకాళి ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టారు. రాంగ్‌రూట్‌లో వాహనాలపై వచ్చిన 50 ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ ఉపశంకర్ మాట్లాడుతూ.. రాంగ్‌రూట్ డ్రైవింగ్‌తోనే ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేయరాదని ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ ట్రాఫిక్ సిబ్బంది అవగాహన కల్పించారు.

సందడిగా జాతీయ పౌష్టికాహార వేడుకలు



ఆహార పదార్థాల గురించి వివరిస్తున్న విద్యార్థులు

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: అమీర్‌పేట న్యూ సైన్స్ డిగ్రీ కళాశాలలో జాతీయ పౌష్టికాహార మాసం వేడుకలు శుక్రవారం సందడిగా జరిగాయి. విద్యార్థులు వివిధ రకాల వంటకాలను తీసుకువచ్చి ప్రదర్శించారు. ఏ ఆహార పదార్థం ఎంత మోతాదులో తీసుకోవాలో వివరించారు. ఏ పదార్థం తీసుకుంటే పోషకాలు ఎక్కువగా లభిస్తాయో తెలియజేశారు. ఆహార పదార్థాల ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపన్యాసాలు ఇచ్చారు. వీటితో పాటు సీపీఆర్ చేయడంపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. వంటకాల పోటీలు, ఫుడ్‌స్టాల్ విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ సమీరా, అధ్యాపకులు రేష్మాసుల్తానా, ఫాతిమా, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి



సీఈవో మధుకర్ నాయక్‌కు సమస్యను వివరిస్తున్న శ్రీనివాస్

రసూల్‌పుర, న్యూస్‌టుడే: కంటోన్మెంట్ రెండో వార్డులోని రసూల్‌పుర మసీదు, చిల్లా లేన్, కస్తూర్బా పాఠశాల సమీపంలో డ్రైనేజీలు నిత్యం పొంగిపొర్లుతున్నాయని, ఫలితంగా ఆయా బస్తీల వాసులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం బోర్డు సీఈవో మధుకర్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైతే కొత్త పైప్ లైన్లు వేసి సమస్యను పరిష్కరించాలని ఆయన సీఈవోను కోరారు.

ఆర్టీసీలో 86 మందికి కండక్టర్లుగా కారుణ్య నియామకాలు

బొల్లారం,కంటోన్మెంట్ న్యూస్‌టుడే: సికింద్రాబాద్ రీజియన్ పరిధిలో 86 మందికి కారుణ్య నియామకాల కింద కండక్టర్లుగా నియమిస్తూ పత్రాలను పంపిణీ చేశారు. జూబ్లీబస్టాండ్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆర్‌ఎం ఖుస్రోషా ఖాన్ ఆయా నియామక పత్రాలను అభ్యర్థులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాల నుంచి కారుణ్య నియామకాలు తక్కువ స్థాయిలో జరిగాయన్నారు. డిప్యూటీ ఆర్‌ఎం కవిత, భీంరెడ్డి, పర్సనల్ ఆఫీసర్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాయత్రిమాతగా అమ్మవారు



ఎస్సార్‌నగర్‌లోని బాపూనగర్ బంజారా బస్తీలో సికింద్రాబాద్ కోర్టు న్యాయమూర్తి కిరణ్ దంపతులు



అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్ సమీపంలో ఏర్పాటైన మండంలో సింహవాహనంపై అమ్మవారు



కుమ్మరిగూడలోని రాజరాజేశ్వరీదేవి అమ్మవారు గాయత్రిదేవి అలంకరణలో



లాలాపేటలో గాయత్రిమాతగా అమ్మవారు



పార్శీగుట్టలో అమ్మవారికి పూజలు చేస్తున్న భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిప్రసాద్ గౌడ్

తిరోగమనంలో రాష్ట్రాభివృద్ధి: భారాస



సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న శ్రీనివాస్ యాదవ్

సంజీవరెడ్డినగర్: తొమ్మిది నెలలుగా రాష్ట్రాభివృద్ధి తిరోగమనం పట్టిందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. సనత్‌నగర్ డివిజన్‌లోని కేవీఎల్‌ఎన్‌వై పార్కును వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. పార్కులో నెలకొన్న పలు సమస్యలను వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డీఎంసీ రజనీకాంత్‌కు సూచించారు. తలసాని మాట్లాడుతూ.. గత ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనుల కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తే ఇప్పటికీ అవి మొదలు కాలేదన్నారు. మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్‌ల భారాస అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, ఎం.హనుమంతురావు, ఈఈ వెంకట నారాయణ, ఏఎమ్‌హెచ్‌ఓ చంద్రశేఖర్ రెడ్డి, జలమండలి జీఎం హరిశంకర్, హార్టికల్చర్ డీడీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంక్షేమానికి సహకారం..

వయోవృద్ధుల సంక్షేమానికి ఎప్పటికీ తన సహకారం ఉంటుందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బీకేగూడలోని ఎస్సార్‌నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ కార్యాలయంలో లోక కల్యాణార్థం శుక్రవారం నిర్వహించిన సత్యనారాయణ వ్రతంలో ఆయన పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్స్ తమ సొంత ఖర్చులతో భవనం మొదటి అంతస్తుకు కొత్తగా నిర్మించిన ఇనుప మెట్లు మార్గాన్ని ప్రారంభించారు. కౌన్సిల్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాణిక్‌రావుపాటిల్, జి.యాదగిరి, వయోవృద్ధులు పాల్గొన్నారు.

బీఈడీ పరీక్ష ఫలితాలు విడుదల

లాలాపేట, న్యూస్‌టుడే: ఓయూ పరిధిలోని బీఈడీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఓయూ వెబ్‌సైట్ చూడాలని పేర్కొన్నారు.

యాజమాని కళ్లుగప్పి రూ.30 లక్షల నగదుతో పరారీ.. ఇద్దరి అరెస్ట్

రెజిమెంటల్‌బజార్: యాజమాని కళ్లు గప్పి రూ.30లక్షల నగదుతో పారిపోయిన కేసులో ఇద్దరు నిందితులను మార్కెట్ పోలీసులతో కలిసి ఉత్తరమండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు 24గంటల్లో అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వై.వి.యస్ సుధీంద్ర, ఇన్‌స్పెక్టర్లు సైదులు, రాఘవేందర్‌ల కథనం ప్రకారం.. మహారాష్ట్రలోని సతారా జిల్లా, కందవాడి గ్రామానికి చెందిన రోహన్ కదమ్(20), అదే ప్రాంతానికి చెందిన స్నేహితులు ముజమ్మిల్ బలిగర్(21), పృథ్వీరాజ్ సాలుంఖే, ప్రశాంత్‌లు కొద్ది రోజుల క్రితం నగరానికి వచ్చి సికింద్రాబాద్‌లోని బాయిస్ హాస్టల్ ఉంటున్నారు. వీరంతా కలిసి దుకాణంలో పనులు చేస్తూ అవకాశం దొరికినప్పుడు నగదు, బంగారు నగలతో ఉడాయించాలని పథకం వేసుకున్నారు. ఫికెట్‌లో నివాసం ఉండే జితేందర్ సికింద్రాబాద్ పాతమార్కెట్‌లో జ్యోతిర్లింగ్ రిఫైనింగ్ పేరుతో దుకాణాన్ని కొనసాగిస్తున్నాడు. అనుకున్న ప్రకారమే అతడి వద్ద 4రోజుల క్రితం రోహన్ కదమ్ షాపులో పనిచేసేందుకు పనివాడిగా చేరాడు. అయితే ఈనెల 3వ తేదీ షాపు యజమాని జితేందర్ 400గ్రాముల బంగారాన్ని అదే ప్రాంతంలో ఉండే ఎస్‌ఎం జువెలరీలో ఇచ్చి డబ్బులు తీసుకుని వచ్చేందుకు రోహన్ కదమ్‌తో కలిసి వెళ్లాడు. బంగారు దుకాణంలో రూ30లక్షల డబ్బులు తీసుకుని బ్యాగుతో బయలుదేరి వెళ్లే క్రమంలో యజమాని రోహన్ కదమ్‌కు బ్యాగును ఇచ్చి సెల్‌ఫోన్ మాట్లాడుతూ ముందు నడుస్తున్నాడు. వెనుక వస్తున్న రోహన్ కదమ్ బ్యాగును తీసుకుని పారిపోయాడు. వెంటనే గుర్తించిన జితేందర్ మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే వారి ముగ్గురితో కలిసి మారుతీస్విఫ్ట్ కారులో బెంగుళూరుకు పారిపోయేందుకు ప్రయత్నించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్కెట్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. నిందితుల్లో రోహన్ కదమ్, ముజిమ్మిల్ బలిగర్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.29.92లక్షల నగదును, కారుతో పాటు 2సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న పృథ్వీరాజ్ సాలుంఖే, ప్రశాంత్‌ల కోసం గాలిస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: కొంతకాలంగా ఒంటరిగా జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. బోయినపల్లి ఎస్సై శివశంకర్ కథనం ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లిలోని ఓ ఇంట్లో మొహమ్మద్ శంషాలం(55) పది సంవత్సరాలుగా ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. గత నెల 19న అనారోగ్యానికి గురైన శంషాలంను స్థానికులు గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. అతను చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్, న్యూస్‌టుడే: (శుక్రవారం నాటివి.. కిలో రూ.లో) టమాటా 75, వంగ 28, బెండ 35, పచ్చిమిర్చి 28, కాలీఫ్లవర్ 23, క్యాబేజీ 21, క్యారెట్ 43, దొండ 52, ఆలు 38, ఉల్లి 34, సొర 15, పొట్ల 18, బీన్స్ 95, గోరుచిక్కుడు 35, చిక్కుడు 50, దోస 23, బీర 50, కాకర 45, చామగడ్డ 35, కీర 45, క్యాప్సికం 70, బీట్‌రూట్ 25, కందగడ్డ 55, చిలకడదుంప 35, మామిడి 105, మునగ 75, ముల్లంగి 7(ఒకటి).

కాలనీలో బోర్డు నామినేటెడ్ సభ్యుడి పర్యటన



రామకృష్ణకు సమస్యలు వివరిస్తున్న కాలనీవాసులు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ శుక్రవారం మీట్ యువర్ మెంబర్‌లో భాగంగా ఆరో వార్డు పరిధిలోని తిరుమల ఎన్‌క్లేవ్‌లో పర్యటించారు. కాలనీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేకపోవడం, రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు తెలిపారు. స్పందించిన రామకృష్ణ త్వరలోనే రెండు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



చొచ్చుకొస్తూ.. చీలుస్తూ

సికింద్రాబాద్ పద్మారావు నగర్, గాంధీ ఆసుపత్రి వెనుకవైపు గేటు వద్ద ఆసుపత్రి ప్రహరీ గోడను చీలుస్తూ వృక్షం పెరిగి గోడ కూలడానికి సిద్ధంగా ఉంది, అది చుట్టుపక్కన వారికి ప్రమాదకరంగా మారింది.

వేలం వాహనాలపై అభ్యంతరాలుంటే సంప్రదించండి

జూబ్లీహిల్స్: హైదరాబాద్ నగర పోలీసులు వివిధ ఠాణాల పరిధిలో వదిలివేసిన, క్లెయిమ్ చేయని వాహనాలపై ఎలాంటి అభ్యంతరాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ వాహనాలను సెక్షన్ 7 ఆఫ్ హైదరాబాద్ పోలీసు చట్టం కింద బహిరంగ వేలం వేయడానికి నిర్ణయించామన్నారు.ఎవరికైనా అభ్యంతరం ఉన్నా, యాజమాన్యం,హైపోథికేషన్ ఉన్నా బంజారాహిల్స్ ఐసీసీసీలోని సీపీకార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నిందితుడికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష

కంటోన్మెంట్: వరకట్న వేధింపులు భరించలేకపోయినా ఓ గృహిణి బలవన్మరణానికి పాల్పడిన కేసులో ఆమె భర్తకు రెండేళ్ల కఠిన కారాగార శిక్షను విధిస్తూ న్యాయస్థానం శుక్రవారం తీర్పును వెలువరించింది. బోయిన్‌పల్లి ఎస్సై శివశంకర్ కథనం ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లి సమతానగర్‌కు చెందిన అనురాధ, న్యూ బోయిన్‌పల్లి పెద్దతోకటకు చెందిన వినోద్ కుమార్‌లకు 2015లో వివాహమైంది. అనంతరం వినోద్ కుమార్ అతని కుటుంబ సభ్యులు అదనంగా మూడు లక్షల కట్నాన్ని తీసుకురావాలని అనురాధను వేధించడం మొదలుపెట్టారు. అత్తవారింటి వాళ్లు పెట్టే వేధింపులు భరించలేకపోయినా అనురాధ 2016లో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుని మృతి చెందింది. అప్పట్లో పోలీసులు వినోద్ కుమార్‌తో పాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారిస్తున్న సికింద్రాబాద్ 6వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్ జడ్జి ఎస్.శ్రీవాణి పోలీసులు సమర్పించిన పత్రాలను పరిశీలించారు. గత కొద్ది నెలల క్రితం ఈ కేసును ఆమె స్వయంగా సుమోటోగా తీసుకొని విచారణను వేగవంతం చేశారు. మిగతా ఆరుగురు కుటుంబ సభ్యులను నిర్దోషులుగా భావించి విడుదల చేసిన న్యాయమూర్తి వినోద్ కుమార్‌కు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 వేల జరిమానాన్ని విధిస్తూ తీర్పును వెలువరించినట్లు ఎస్సై తెలిపారు.

ఆశా వర్కర్లకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయండి



జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటికి వినతి పత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ నాయకులతో ఆశావర్కర్లు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని.. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం, ఏఎన్‌ఎంల రిక్రూట్‌మెంట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని పలు డిమాండ్లతో శుక్రవారం సికింద్రాబాద్ హరిహరకళాభవన్ ప్రాంతంలోని హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఆశా వర్కర్లు గతంలో చేసిన 15రోజులు సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు అమలు చేయాలని కోరుతూ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్, నగర నాయకులు ఆర్.మల్లేష్, ఆశా వర్కర్ల యూనియన్ నగర అధ్యక్షురాలు టి.యాదమ్మ, ప్రధాన కార్యదర్శి ఎం.అనిత తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్, న్యూస్‌టుడే: (శుక్రవారం నాటివి.. కిలో రూ.లో) టమాటా 75, వంగ 28, బెండ 35, పచ్చిమిర్చి 28, కాలీఫ్లవర్ 23, క్యాబేజీ 21, క్యారెట్ 43, దొండ 52, ఆలు 38, ఉల్లి 34, సొర 15, పొట్ల 18, బీన్స్ 95, గోరుచిక్కుడు 35, చిక్కుడు 50, దోస 23, బీర 50, కాకర 45, చామగడ్డ 35, కీర 45, క్యాప్సికం 70, బీట్‌రూట్ 25, కందగడ్డ 55, చిలకడదుంప 35, మామిడి 105, మునగ 75, మల్లంగి 7(ఒకటి).

రామకృష్ణాపురంలో..

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: టమాటా కిలో రూ.75, వంగ 35, బెండ 35, పచ్చిమిర్చి 28, కాకర 45, బీర 50, క్యాబేజీ 21, బీన్స్ 95, క్యారెట్ 43, దొండ 52, చిక్కుడు 50, క్యాప్సికం 70, ఆలు 38, కీర 23, దోస 23, చామగడ్డ 35, అరటి 9, బీట్‌రూట్ 25, సొర 15, గోకర 35, చిలకడదుంప 38, మామిడి 105, మునగ 76.

డీఎస్సీ నియామకాలను వ్యతిరేకిస్తూ ప్రదర్శన 9న


సదస్సులో నినదిస్తున్న ఎమ్మార్పీఎస్, విద్యార్థి నేతలు

అల్వాల్: డీఎస్సీ నియామకాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 9న చేపట్టే నల్లజెండాల ప్రదర్శనను విజయవంతం చేయాలని మాదిగ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శివకుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం అల్వాల్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్, విద్యార్థి విభాగాల జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం మాదిగల ఆకాంక్షలను విస్మరించడమే అవుతుందన్నారు. సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుమతిచ్చినా రాష్ట్రప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా ఉండని ప్రాంతాలు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: వసంతపురి విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని ఫీడర్లలో శనివారం మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బీజేఆర్ నగర్, వెంకటేశ్వరనగర్, షావాలెన్, వీపీఎన్ కాలనీలలో.. మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు వసంతపురి గణేశ్ దేవాలయం ప్రాంతం, వెంకటేశ్వరనగర్, ప్రశాంత్ నగర్, చింతల్ బస్తీ ప్రాంతాలలో.. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు యాదవ్‌నగర్, సంజయ్‌నగర్, గీతానగర్, లేబర్ అడ్డా, పాత మల్కాజిగిరి ప్రాంతాలలో సరఫరా ఉండదని అధికారులు పేర్కొన్నారు. ● 11కేవీ అనంత సరస్వతీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు శిర్డీ నగర్, అనంత సరస్వతీనగర్ రోడ్డునంబర్లు 1, 2, 3 ప్రాంతాలలో సరఫరా ఉండదని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

లక్ష్యం లేని పనులు.. వృథాగా నిధులు


తొలగించిన బస్టాప్ ప్రాంతం

అల్వాల్, న్యూస్‌టుడే: ఈసేవ కూడలిలోని అల్వాల్ బస్టాప్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులపై గడిచిన ఐదేళ్లుగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో బస్టాప్ తరలింపు అంశం తెరపైకి రావడంతో పలు ప్రతిపాదనలు చేశారు. చివరకు సత్య పెట్రోలు బంకు సమీపంలోని 150 గజాల మున్సిపల్ స్థలంలో బస్టాండ్ ఏర్పాటుకు నిర్ణయించారు. రెండు సంవత్సరాల క్రితం అప్పటి

పాత బస్టాపు సమీపంలోనే కొత్తది నిర్మాణం

సర్కిల్ డీఈ మహేశ్ అంచనాలు రూపొందించారు. ఆ తర్వాత ఆయన బదిలీ జరగడంతో తరలింపు ప్రక్రియ మరుగున పడింది. ఈ క్రమంలో సెప్టెంబరు 19న 'ఈసేవ కూడలి బస్టాప్ తరలింపు ఎప్పుడో'... శీర్షికతో ఈనాడు కథనాన్ని ప్రచురించింది. స్పందించిన యంత్రాంగం బస్టాప్‌ను వారం రోజుల క్రితం తొలగించారు. ఇంతవరకు బాగానే ఉన్నా పక్కనే ఆ బస్టాప్‌ను ఏర్పాటు చేస్తుండటం తిరిగి చర్చనీయాంశంగా మారింది. పైగా కొత్తగా నెలకొల్పుతున్న బస్టాప్ వల్ల సమస్యలు మరింత జఠిలమయ్యే అవకాశం ఉంది.

మళ్లీ ఇరుకు రోడ్డుపైనే ఏర్పాటు..

ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న దానిని ఇరుకైన రోడ్డును ఆనుకునే నిర్మిస్తున్నారు. దీనివల్ల స్టాప్‌లో బస్సులు నిలిచినప్పుడు వెనుక ఉన్న వాహనాలన్నీ నిలిచిపోతాయి. దీంతో పాటు ఎప్పటిలాగానే ప్రయాణికులు రోడ్డుపైనే ఎదురు చూడాల్సి ఉంటుంది. గతంలోనూ ఇవే సమస్యలు ఉండటంతో బస్టాప్ తరలించాలన్న ప్రతిపాదన రూపొందింది. కానీ యంత్రాంగం తొలగించిన బస్టాప్ కొద్ది అడుగుల దూరంలోనే ఏర్పాటు చేస్తుండటంపై పలువురు విస్మయం చెందుతున్నారు. ప్రజాధనం వృథా తప్పితే సమస్యకు పరిష్కారం లభించదని పెదవి విరుస్తున్నారు.


కొత్తగా ఏర్పాటు చేస్తున్న ప్రయాణ ప్రాంగణం

మేమున్నాం.. మీకు తోడుగా..

మల్కాజిగిరి:80085 73378, అల్వాల్: 93911 06395
వినాయక్‌నగర్: 98498 60095, మౌలాలి: 80089 02818
గౌతంనగర్: 93475 56399 డిఫెన్స్‌కాలనీ: 84990 06641

గౌతంనగర్, డిఫెన్స్‌కాలనీ, మౌలాలి, అల్వాల్, న్యూస్‌టుడే:

? తూర్పు ఇందిరానెహ్రూనగర్‌లో మ్యాన్‌హోళ్ల వద్ద మురుగు పొంగుతోంది. దుర్వాసనతో సతమతమవుతున్నాం. –అనిల్, ఐఎన్‌నగర్

✓ మ్యాన్‌హోళ్ల వద్ద పూడిక తొలగించి మురుగు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. – దివ్యజ్యోతి, ఏఈ, జీహెచ్‌ఎంసీ

? నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి జీకే కాలనీకి వెళ్లే ప్రధాన మార్గంలో రోడ్డు గుంతల పడి ప్రమాదకరంగా ఉంది. తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టండి. – శ్రీనివాస్, జీకే కాలనీ

✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. – సృజన, ఏఈ

? న్యూ మారుతీనగర్ కాలనీలోని మారుతి రెసిడెన్సీ వద్ద వీధి లైటు నెల రోజులుగా వెలగటం లేదు. – నాగశివ, మౌలాలి

✓ కొత్తది ఏర్పాటు చేసి సమస్య పరిష్కారిస్తాం. – వెంకటేష్, ఏఈ, వీధి దీపాల విభాగం

? తిరుమల ఎన్‌క్లేవ్ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. ఇటీవలే మరమ్మతులు చేశారు. వారం రోజుల్లోనే సమస్య పునరావృతమైంది. – కృష్ణారెడ్డి, స్థానికుడు


✓ సమస్య ఎందుకు వస్తోందో తెలుసుకొని శాశ్వతంగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటా. – రఘుపతిరెడ్డి, డీఈ, వీధిదీపాలు

చెత్త తరలింపు

స్పందనకు వందనం

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి ఎంప్లాయిస్ కాలనీ క్లాత్ మార్కెట్ వీధిలో రోడ్డు పక్కన చెత్త, చెదారం పేరుకుపోయింది. దుర్వాసనతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. 'మొత్తుకుంటున్నా.. మార్పు రాదేమి?' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి చెత్తాచెదారాన్ని తొలగించి డంపింగ్ యార్డ్‌కు తరలించారు.


తూర్పుఆనంద్‌బాగ్‌లోని శిర్డీసాయిబాబా దేవాలయంలో..


ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో 1116 చీరలతో అలంకరణ


ఉమాదేవికి కుంకుమార్చన


మౌలాలిలో గాయత్రీమాతగా..


కట్ట మైసమ్మ ఆలయంలో..

సౌభాగ్య ప్రదాయని.. భక్తానుగ్రహకారిణి

మల్కాజిగిరి, గౌతంనగర్, మౌలాలి, నేరేడ్‌మెట్, డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: శరన్నవరాత్రులలో రెండో రోజైన శుక్రవారం మల్కాజిగిరి పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాలను భక్తులు పెద్దఎత్తున దర్శించుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో అమ్మవారిని కనకదుర్గగా.. కొన్నిచోట్ల గాయత్రిగా అలంకరించారు. మహిళలు ఆలయాల్లో కుంకుమార్చన చేశారు. శుక్రవారం కావడం అమ్మవారి ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి.

★ మల్కాజిగిరి డివిజన్ మారుతీనగర్‌లోని కాశీ అన్నపూర్ణాదేవి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.


ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు


సౌందర్యలహరి పారాయణంలో..

★ గౌతంనగర్ డివిజన్ వాణీనగర్ విజయ వినాయక ఆలయంలో ఉమాదేవి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ఈవో వెంకన్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. ★ మౌలాలి గాయత్రి నగర్ కాలనీలోని శ్రీగాయత్రి షిరిడీ సాయిబాబా ఆలయంలో అమ్మవారికి 166 మంది మహిళలు కుంకుమార్చన చేశారు. ★ నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి దేవినగర్ రామాలయంలో కొలువైన రాజరాజేశ్వరి దేవి శుక్రవారం బాలా త్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిచ్చారు. ★ అల్వాల్‌లోని ఉమాచంద్రమౌళీశ్వర ఆలయంలో అమ్మవారిని గాయత్రిగా అలంకరించారు. మహిళలు లలిత పారాయణం చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధి శ్రీధర్ ఆధ్వర్యంలో సాయంత్రం అన్నదానం చేశారు. ★ దీన్‌దయాల్‌నగర్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమకు బాలాత్రిపురసుందరిగా అలంకరించారు.

వీనుల విందుగా సాగిన గాత్ర కచేరీ

దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా కూచిపూడి నృత్య భారతి అకాడమీ ఆధ్వర్యంలో మల్లికార్జున్‌నగర్‌లో శుక్రవారం నిర్వహించిన గాత్ర కచేరీ వీనుల విందుగా సాగింది. పి.చంద్రబాల ఆలపించిన దీక్షితార్ కీర్తనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.


శృంగేరి శంకరమఠంలో..


కుంకుమార్చనలో


టెంపుల్‌అల్వాల్ మండపంలో..


కీర్తనలు ఆలపిస్తున్న చంద్రబాల

తైక్వాండో విద్యార్థులకు బెల్టుల ప్రదానం


బెల్టులు అందుకున్న విద్యార్థులు

గౌతంనగర్, న్యూస్‌టుడే: మాస్టర్ నందకిషోర్ ఆధ్వర్యంలో శివశంకర్ ప్రధాన శిక్షకుడిగా తైక్వాండో శిక్షణ పూర్తి చేసుకున్న 40మంది విద్యార్థులు బెల్ట్‌లు అందుకున్నారు. శుక్రవారం గౌతంనగర్ సామాజిక భవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కాలనీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిరణ్‌పట్నాయక్, కందిబండ నర్సింహారావులు విద్యార్థులను అభినందించారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్



నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి యాప్రాల్ కమ్మరి బస్తీ గ్రంథాలయం సమీపంలో మ్యాన్‌హోల్‌ను ఎవరో తెరచి ఉంచారు. పిల్లలు ఎవరైనా అజాగ్రత్తగా వెళ్తే ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. నిరంతరం మురుగు పొంగి రోడ్డుపై పారుతోంది. అపరిశుభ్ర వాతావరణం, దుర్గంధంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. మరమ్మతులు చేసిన కొన్నాళ్లకే సమస్య పునరావృతం అవుతోందని స్థానికులు వాపోతున్నారు. –న్యూస్‌టుడే, డిఫెన్స్‌కాలనీ

పూలు పేర్చి.. సందడి చేసి


టెంపుల్‌అల్వాల్-కొత్తచెరువు వద్ద

అల్వాల్, న్యూస్‌టుడే: అల్వాల్‌లోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు బతుకమ్మ ఆటలతో సందడి చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో అలంకరించారు. బతుకమ్మ పండుగపై కళాశాల అధినేత నరేందర్‌రెడ్డి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు.

★ టెంపుల్‌అల్వాల్‌లోని కొత్తచెరువు కోనేరు వద్ద మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మలను కోనేరులో నిమజ్జనం చేశారు.


అల్వాల్‌లోని ఆల్ఫోర్స్ కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో..



గౌతంనగర్, న్యూస్‌టుడే: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఈ నెల 27న జరగనున్న తన కుమార్తె శ్రేయారెడ్డి వివాహానికి హాజరు కావాలని కోరుతూ శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మాజీ మంత్రి మల్లారెడ్డితో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

వరద బాధితులకు సాయం


చెక్కుతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

అల్వాల్, న్యూస్‌టుడే: వెంకటాపురంలోని మహబోధి విద్యాలయం సంస్థ వరద బాధితులకు రూ.50వేల ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ వెన్నల గద్దర్ ముఖ్యమంత్రి సహాయ నిధికి శుక్రవారం చెక్కు అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిపి అందించిన విరాళాలతో ఈ సాయం చేసినట్లు వెన్నెల తెలిపారు.

అలయ్- బలయ్‌లో భాగస్వాములు కావాలి

రాంనగర్, న్యూస్‌టుడే: తెలంగాణ సంస్కృతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి అలయ్- బలయ్ దోహదపడుతుందని అలయ్- బలయ్ కమిటీ ఛైర్మన్ బండారు విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం రాంనగర్‌లో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 13న నాంపల్లి ఎగ్జిబిషన్‌లో జరిగే కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌సింగ్ రాథోడ్, మాజీ కార్పొరేటర్ వెంకటరమణి, రాజశేఖర్‌రెడ్డి, రమేశ్‌రాం, శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

యువతిని మోసగించిన యువకుడిపై కేసు

నాగోలు: పెళ్లి పేరిట ఓ యువతిని నమ్మించి మోసం చేసిన యువకుడిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అల్వాల్‌కు చెందిన సాయికుమార్(26) నాగోలులోని ఓ హోటల్‌లో బౌన్సర్‌గా పనిచేస్తున్నాడు. అక్కడే ఓ యువతిని ప్రేమిస్తున్నానని.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబరచుకున్నాడు. ఏప్రిల్‌లో నిశ్చితార్థం సైతం చేసుకున్నాడు. పెళ్లి విషయం వాయిదా వేయసాగాడు. నిలదీస్తే ఆమెను తీవ్రంగా కొట్టి పెళ్లి చేసుకోను పొమ్మన్నాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రైవేటు ఉద్యోగి అదృశ్యం

నేరేడ్‌మెట్: సర్వీసింగ్‌కు ఇచ్చిన ద్విచక్ర వాహనాన్ని తీసుకురావడానికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ ఠాణా పరిధిలో జరిగింది. సీఐ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కాకతీయనగర్‌లో ఉంటున్న చంద్రుల రాజేష్(40) ప్రైవేటు ఉద్యోగి. ఈ నెల 3న ఉదయం సికింద్రాబాద్‌లో తన యాక్టివా ద్విచక్ర వాహనాన్ని సర్వీసింగ్‌కు ఇచ్చాడు. తిరిగి సాయంత్రం తీసుకురావడానికి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు అంతటా వెతికారు. చరవాణి కూడా పనిచేయడంలేదు. భార్య స్వప్న శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సెల్‌టవర్ రేడియేషన్‌తో పక్షులు మృతి!


చనిపోయిన పక్షి

అల్వాల్, న్యూస్‌టుడే: అల్వాల్‌లోని శక్తినగర్ పరిసరాల్లో కొన్నిరోజులుగా పిట్టలు చనిపోతున్నాయి. కాలనీలోని సెల్‌టవర్‌కు దగ్గరగా ఉన్న నివాసాల ప్రాంగణంలో ఇప్పటికే 26 చిన్న పక్షులు చనిపోయాయి. సెల్‌టవర్ నుంచి కొన్ని రోజులుగా రేడియేషన్ అధికమొత్తంలో వెలువడుతుండటమే కారణమని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని కొందరు జీహెచ్‌ఎంసీ దృష్టికి తీసుకెళ్లారు. అయినా స్పందన లేదని వాపోతున్నారు. తాజాగా శుక్రవారం శ్రీనివాస్‌రాజు ఇంటికి వచ్చిన ఓ పిట్ట నేలకొరిగింది. అంతకుముందు ఆయన ఇంట్లో ఉన్న పెంపుడు పక్షులు మృతి చెందాయి. దీంతో పాటు చర్మ సంబంధిత వ్యాధులకు గురవుతున్నామని స్థానికులు తెలిపారు. వెంటనే సెల్‌టవర్‌ను తొలగించాలని కోరుతున్నారు.

చిన్న చిట్కాలతో మానసిక రుగ్మతలు దూరం

గాంధీనగర్: మహిళల అతి ఆలోచనలే మానసిక అనారోగ్యానికి దారితీస్తాయని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా. హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. అశోక్‌నగర్‌లో.. మానసిక అనారోగ్యంపై నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రతి ముగ్గురిలో ఒకరు మానసిక సమస్యతో బాధపడుతున్నారన్నారు. వృత్తిపరంగా, కుటుంబపరంగా, వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే బాధ్యతలతో సతమతమవుతున్నారు. చిన్నచిన్న చిట్కాలతో ఆలోచనలను అదుపులో ఉంచుకోవచ్చన్నారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి 10 వరకు మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అప్పుగా తీసుకున్న డబ్బు అడిగితే దాడి

రాంనగర్, న్యూస్‌టుడే: అప్పుగా తీసుకున్న డబ్బు ఇవ్వమని అడిగితే దాడికి పాల్పడిన సంఘటన ముషీరాబాద్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. ముషీరాబాద్ పఠాన్ బస్తీకి చెందిన మహ్మద్ అజీజ్.. అదే బస్తీకి చెందిన ఇబ్రహీం(55)కు ఐదేళ్ల క్రితం రూ.3 లక్షలు అప్పుగా ఇచ్చాడు. విడతలవారీగా రూ.2 లక్షలు ఇచ్చాడు. మరో రూ.లక్ష ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడు. గురువారం రాత్రి డబ్బు విషయంపై ఇబ్రహీం ఇంటికి వెళ్లి నిలదీశాడు. కోపంతో కర్రతో అజీజ్ తలపై బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడ్డ అజీజ్‌ను గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

అధ్వానంగా అంతర్గత రహదారులు

గౌతంనగర్, న్యూస్‌టుడే: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు అంతర్గత రహదారులు నానాటికి రూపు రేఖలు కోల్పోతున్నాయి. చిన్నచిన్న గోతులు పడినప్పుడే చర్యలు తీసుకోకపోవడంతో వర్షాలు పడటం.. వాహనాలు రాకపోకలు సాగించడంతో పెద్ద గోతులుగా మారుతున్నాయి. ఎండాకాలం గోతులతో కంకర తేలి కనిపిస్తే వర్షాకాలం నిత్యం వరద నీరు నిలిచి చెరువుల్లా మారుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా నీరు నిలిచి పాదచారులతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నీరు నిలిచి దోమలు వ్యాప్తితో..

☛ ఇటీవల కురుస్తున్న వర్షాలకు దయానంద్‌నగర్ నుంచి ఉత్తమ్‌నగర్‌కు వెళ్లే మార్గంలో నీరు నిలిచి ఇబ్బందికరంగా మారింది. ☛ అన్నపూర్ణ సొసైటీలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థ జలాలు నిత్యం పారుతుండటంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వ్యాపిస్తోంది. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించాలంటే ముక్కు మూసుకోవాల్సిందే. ☛ నీరు రహదారిపై రోజుల తరబడి నిలిచిపోవడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


అన్నపూర్ణ సొసైటీ రోడ్డులో..


ఉత్తమ్‌నగర్‌లో..

విద్యుత్తు దీపాలకు మరమ్మతులు

నేరేడ్‌మెట్: సఫిల్‌గుడా లేక్ పార్కులో చాలా కాలంగా వెలగని విద్యుత్తు దీపాలకు హెచ్‌ఎండీఏ అధికారులు శుక్రవారం మరమ్మతులు చేశారు. కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ గతంలో అధికారులతో కలిసి ఈ పార్కును సందర్శించారు. దీపాలకు మరమ్మత్తు చేయాలని కోరారు. హెచ్‌ఎండీఏ డీఈ రామారావు, మల్కాజిగిరి డీఈ మహేష్, నవీన్, మధు పాల్గొన్నారు.

తెరచుకున్న ద్వారాలు.. వ్యర్థాల తొలగింపు



అల్వాల్: కొత్తచెరువు కోనేరు ద్వారాలు తెరుచుకున్నాయి. వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రంగా మార్చారు. బతుకమ్మ వేడుకలు మొదలైనా కోనేరు వద్ద ఏర్పాట్లు అసంపూర్తిగా ఉండటంతో శుక్రవారం 'పండగొచ్చినా పూర్తికాని ఏర్పాట్లు' శీర్షికతో ఈనాడు కథనం ప్రచురించింది. స్పందించిన అధికారులు ఉదయం నుంచి పనులు మొదలు పెట్టి సాయంత్రానికి పూర్తి చేశారు. సాయంత్రం స్థానిక మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పలువురు ఈనాడుకు కృతజ్ఞతలు తెలిపారు.

ముషీరాబాద్

• ముషీరాబాద్ • అంబర్‌పేట

అలరించిన సంగీత విభావరి



గాయనీమణులతో శ్రీనివాస్‌రెడ్డి

గాంధీనగర్, న్యూస్‌టుడే: మధుర గాన మయూఖ రేణుకారమేష్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా నాతో మా నవరత్నాలు శీర్షికతో త్యాగరాయ గానసభలో నిర్వహించిన సంగీత విభావరి అలరించింది. గాయననీగాయకులు పాల్గొని ఎంపిక చేసుకున్న గీతాలను శ్రవణానందంగా ఆలపించారు. శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణ చేసిన కార్యక్రమంలో రేణుక, శ్రీదేవి, యోగితా అక్కిరాజు, జ్యోతిర్మయి, దీప్తి, రోహిణి, ప్రతిభ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ కల్తీ బాధ్యులపై చర్యలకు డిమాండ్

అంబర్‌పేట: తిరుమల తిరుపతి లడ్డూ కల్తీ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేయాలని తెదేపా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జె.దశరథ్ డిమాండ్ చేశారు. ఘటనలో అప్పటి తితిదే ఛైర్మన్, ఈవోల పాత్రపై విచారణ జరిపించాలని కోరారు. శుక్రవారం అంబర్‌పేటలో ఆయన మాట్లాడుతూ... ల్యాబ్‌లో నిర్ధారించుకున్న తర్వాతే ముఖ్యమంత్రి చంద్రబాబు లడ్డూ కల్తీ విషయాన్ని ప్రకటించారని గుర్తు చేశారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని తెలిపారు. ఘటనపై సుప్రీం కోర్టు విచారణ కమిటీని వేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

పనులు త్వరగా ప్రారంభించేందుకు చర్యలు



స్థానికులతో మాట్లాడుతున్న కె.ఉమారాణి

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: బర్కత్‌పురలోని బాలప్పబాడ బస్తీలో కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కె. ఉమారాణి శుక్రవారం పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. బాలప్పబాడలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ప్రారంభం కావడం లేదని, దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ కె. ఉమారాణి అధికారులను కోరారు. పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేశ్‌యాదవ్, నేతలు శీర్‌సాగర్, అరవింద్, మల్లికార్జున్, సంతోశ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ పనులు.. వాహనదారుల ఇబ్బందులు

రాంనగర్, న్యూస్‌టుడే: ఆర్టీసీ క్రాస్‌రోడ్డు నుంచి విద్యానగర్ వెళ్లే ప్రధాన రహదారి వీఎస్‌టీ కూడలి వద్ద కొద్దిపాటి వర్షమొస్తే మోకాలు లోతు వరకు వరద నిలుస్తుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాగమయ్య కుంట బస్తీలోకి పెద్ద ఎత్తున్న వరద చేరుతోంది.

ఉక్కు వంతెన నిర్మాణంతో.. స్టీల్ బ్రిడ్జి నిర్మించిన



రాంనగర్ నుంచి వచ్చే వాహనాలను మళ్లిస్తున్న పోలీసులు



వీఎస్‌టీ కూడలి వద్ద పనులు

ప్పటి నుంచి వరద సమస్య మరింత పెరిగిందని వాహనదారులు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తీసుకెళ్లారు. గత నెల 25న రూ.15 లక్షలతో వరద కాలువ పైపులైన్ పనులను ప్రారంభించారు. ట్రాఫిక్ పోలీసులు రాంనగర్ నుంచి వీఎస్‌టీ వెళ్లే వాహనాలను ముషీరాబాద్ డిపో పక్కనుంచి వెళ్లేలా.. బీఈ కంపెనీ పక్కనుంచి నాగమయ్య కుంటబస్తీ అంతర్గత రోడ్డు నుంచి విద్యానగర్ రోడ్డు వైపు మళ్లించారు.

ఏడు రోజులుగా... వారం రోజులుగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నాగమయ్య కుంటలో అమ్మవారి మండపాలను ఏర్పాటు చేయడంతో భారీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది కలిగింది. పోలీసులు మండపాలను చిన్నగా వేయించి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టారు. పైపులైన్ పనులను వేగవంతం చేశారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. కొద్ది రోజులు వాహనదారులు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు. పైపులైన్ పనులు పూర్తయితే వరద సమస్య తీరుతుందని బస్తీవాసులు, వాహనదారులు పేర్కొంటున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ముషీరాబాద్	8008573400
రాంనగర్	8008573395
అంబర్‌పేట	8008573390
నల్లకుంట	8008573389

ముషీరాబాద్, న్యూస్‌టుడే:

? గాంధీనగర్ డివిజన్ జనప్రియ అపార్టుమెంట్ ఉత్తర భాగంలోని వీధిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడంలేదు. అంధకారం వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. –వెంకటేశ్వర్‌రావు, స్థానికుడు

✓ వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం

– అనూష, జీహెచ్ఎంసీ విద్యుత్తు దీపాల నిర్వహణ ఏఈ

అలయ్- బలయ్‌లో భాగస్వాములు కావాలి

రాంనగర్, న్యూస్‌టుడే: తెలంగాణ సంస్కృతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి అలయ్- బలయ్ దోహదపడుతుందని అలయ్- బలయ్ కమిటీ ఛైర్మన్ బండారు విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం రాంనగర్‌లో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 13న నాంపల్లి ఎగ్జిబిషన్‌లో జరిగే కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌సింగ్ రాథోడ్, మాజీ కార్పొరేటర్ వెంకటరమణి, రాజశేఖర్‌రెడ్డి, రమేశ్‌రాం, శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

'ఒకే రాష్ట్రం- ఒకే కార్డు' ఇంటింటి సర్వే



వివరాలు సేకరిస్తున్న ఉప కమిషనర్ మారుతీదివాకర్

గోల్నాక, న్యూస్‌టుడే: 'ఒకే రాష్ట్రం-ఒకే కార్డు' జీహెచ్ఎంసీ ఇంటింటి సర్వే ప్రారంభమైంది. శుక్రవారం గోల్నాక డివిజన్‌లో పైలెట్ సర్వేను చేపట్టారు. జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్ ఉప కమిషనర్ మారుతీ దివాకర్ నేతృత్వంలో అధికారులు, సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకున్నారు.

డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణకు ప్రాధాన్యం



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ లావణ్య. చిత్రంలో ఏఈ రోహిత్ తదితరులు

గోల్నాక: డ్రైనేజీ పైపులైన్ల ఆధునికీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. అన్ని డివిజన్లలో దశలవారీగా కొత్త పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. శుక్రవారం తిరుమలనగర్‌లో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యతో కలిసి రూ.7 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. కొన్ని దశాబ్దాల క్రితం వేసిన డ్రైనేజీ వ్యవస్థతో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. కాలనీలు, బస్తీల విస్తరణ, పెరిగిన జనాభాతో కొత్త పైపులైన్లను వేయాల్సిన ఆగత్యం ఏర్పడిందన్నారు. జలమండలి ఏఈ రోహిత్, నేతలు బోదాసు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి



జాటోతు హుస్సేన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అనితామహదాస్

గాంధీనగర్, న్యూస్‌టుడే: గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లిలోని భారత టెలికాం శాఖ రాష్ట్ర ప్రాంతీయ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఆ శాఖ రాష్ట్ర కంట్రోలర్ అనితామహదాస్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి మాట్లాడారు. అధికారులు సీఎం సంపార్, ప్రతిమ కుందేల, కిరణ్‌కుమార్‌రెడ్డి, మను రమావత్, బి.బిక్కోజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నగర కేంద్ర గ్రంథాలయం సందర్శన

చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయాన్ని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ శుక్రవారం సందర్శించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి పద్మజ, అధికారులు అవినాష్, వెంకటేశ్వర్ రెడ్డి, రామ్మోహన్ తదితరుల పాల్గొన్నారు.

చిన్న చిట్కాలతో మానసిక రుగ్మతలు దూరం



డా. హిప్నో పద్మా కమలాకర్

గాంధీనగర్: మహిళల అతి ఆలోచనలే మానసిక అనారోగ్యానికి దారితీస్తాయని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా. హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. అశోక్‌నగర్‌లోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ హాల్‌లో మహిళలు.. మానసిక అనారోగ్యంపై నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రతి ముగ్గురిలో ఒకరు మానసిక సమస్యతో బాధపడుతున్నారన్నారు. మహిళలు వృత్తి పరంగా, కుటుంబపరంగా, వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే బాధ్యతలతో సతమతమవుతున్నారు. చిన్న చిన్న చిట్కాలతో ఆలోచనలను అదుపులో ఉంచుకోవచ్చన్నారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి 10 వరకు మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: ఉదయం 10.00 నుంచి 11.30 గంటల వరకు శంకర్‌మఠ్ ఫీడర్ పరిధిలోని శంకర్‌మఠ్, పద్మకాలనీ, నల్లకుంట మాతృశ్రీ స్కూల్, అమర్ మెటర్నిటీ ఆసుపత్రి పరిసర ప్రాంతాలు. ఉ. 11.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు తులసీనగర్ ఫీడర్ పరిధిలోని తులసీనగర్, గోల్నాక, చేనంబరు ప్రధాన రోడ్డు ప్రాంతాలు. మ.12 నుంచి 12.30 గంగల వరకు ఫీవర్ ఆసుపత్రి ఫీడర్ పరిధిలోని ఫీవర్ ఆసుపత్రి, అంజయ్య క్వార్టర్స్, తెలంగాణ యువతి మండలి, బర్కత్‌పుర పెట్రోల్ బంక్ ప్రాంతాలు. మ.12 నుంచి 12.30 గంగల వరకు సత్యానగర్ ఫీడర్ పరిధిలోని రాంనగర్, శాస్త్రీనగర్, మోహన్‌నగర్, జెమినీకాలనీ, సెయింట్ పాయిస్ స్కూల్ ప్రాంతాలు మ.1.30 నుంచి 3.00 గంగల వరకు అడిక్‌మెట్ ఫీడర్ పరిధిలో అడిక్‌మెట్, తపాలా కార్యాలయం, లలితనగర్, గణేష్‌నగర్, విద్యానగర్ ప్రాంతాలు. మ.3 నుంచి 4.30 గంటల వరకు బాలాజీనగర్ ఫీడర్ పరిధిలో బాలాజీనగర్, అంబర్‌నగర్, లలితనగర్, గణేష్‌నగర్ ప్రాంతాలు.

కరాటేలో విద్యార్థిని ప్రతిభ



పతకం సాధించిన తనూషతో ప్రిన్సిపల్ చిరంజీవి

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: ఎల్బీ స్టేడియంలో జరిగిన హైదరాబాద్ జిల్లా అండర్ --19 జూనియర్ కళాశాలల కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని తనూష చక్కటి ప్రతిభ ప్రదర్శించారు. 37 కిలోల విభాగంలో స్వర్ణ పతకం సాధించి నల్గొండలో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ కళాశాలల కరాటే పోటీల్లో పాల్గొనే హైదరాబాద్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. విద్యార్థిని తనూషను శనివారం కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.చిరంజీవి సత్కరించి అభినందించారు. అధ్యాపకులు వి.ప్రసాద్ రావు, రజిని, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనం.. పులకించిన భక్తజనం

రాంనగర్, నల్లకుంట, ముషీరాబాద్, విద్యానగర్, బాగ్‌లింగంపల్లి, గోల్నాక, అంబర్‌పేట, న్యూస్‌టుడే: ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లోని శుక్రవారం శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు, అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మహిళలు కుంకుమార్చనలు చేశారు.



ముషీరాబాద్ మహంకాళి ఆలయంలో..



వివేక్‌నగర్ ఆంజనేయస్వామి గుడిలో..



భోలక్‌పూర్‌లోని భవాని శంకరాలయంలో గాయత్రిదేవి అలంకరణలో..



శంకరమఠంలో మహేశ్వరి రూపంలో శారదాంబ



బతుకమ్మకుంటలో గాయత్రిదేవి అవతారంలో ..



జైస్వాల్‌గార్డెన్‌లో మహాలక్ష్మి అమ్మవారికి నోట్లతో..



రాంనగర్ జెమిని కాలనీలో అన్నదానంలో వీఎస్ఆర్



అంబర్‌పేటలో కార్పొరేటర్ పద్మ తదితరులు



జైస్వాల్ గార్డెన్‌లో హోమం



చిక్కడపల్లిలో హనుమంతరాయశర్మ, బాల్‌రాజుగౌడ్

కొత్త రచనలపై దృష్టి సారించడం స్ఫూర్తిదాయకం



మాట్లాడుతున్న మామిడి హరికృష్ణ

బాగ్‌లింగంపల్లి: యువత నూతన ఆలోచనలతో కొత్త రచనలపై దృష్టి సారించడం స్ఫూర్తిదాయకమని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. శుక్రవారం సుందరయ్య కళానిలయంలో తెలంగాణ సాహితీ, డీవైఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ లిటరరీ ఫెస్ట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నవలలు, కథలపై చాలాసార్లు చర్చలు జరిగాయని, తెలంగాణ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో యువత రచనలపై విశ్లేషించడం అభినందనీయమన్నారు. డా. ఎస్.రఘు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఇంతవరకు ఇలాంటి యువత ఫెస్ట్ జరగలేదన్నారు. రచనలతో ప్రజలను చైతన్యవంతం చేయాలని యువ రచయితలకు సూచించారు. తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేశ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, రచయితలు అనంతోజు మోహన్‌కృష్ణ, తంగిరాల చక్రవర్తి, నస్రీన్‌ఖాన్, సలీమా, రేఖ, శరత్‌చంద్ర పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి: భాజపా



కార్యక్రమంలో సి.కృష్ణాయాదవ్, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, నేతలు




దోమలగూడలో చరవాణిలో సభ్యత్వాన్ని నమోదు చేస్తున్న సలేంద్ర శ్రీనివాస్ యాదవ్

కాచిగూడ: భాజపా సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నింబోలిఅడ్డ, మోతీమార్కెట్, జమాల్‌బస్తీలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భాజపా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్‌తో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించి పార్టీలో చేర్పించాలని తెలిపారు. సుభాష్ పటేల్, శ్రీనివాస్, సూరి తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్: భాజపా సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వస్తోందని ఆ పార్టీ ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దోమలగూడలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలకు వివరించాలన్నారు. ఓబీసీ మోర్చా నగర ప్రధాన కార్యదర్శి విజయ్, కన్వీనర్ చంద్రకుమార్, దయానంద్, వాసు, శ్రీనివాస్, రాంమోహన్, రమేశ్ పాల్గొన్నారు.

గుంతలు ఏర్పడి.. ఇబ్బందులు కలిగి



అంబర్‌పేట-రామంతాపూర్-ఉప్పల్ జాతీయ రహదారి ముత్యాలమ్మ ఆలయం వద్ద గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

–న్యూస్‌టుడే, అంబర్‌పేట

గోల్నాక మార్కెట్‌లో కూరగాయల ధరలు

తిలక్‌నగర్: (శుక్రవారం నాటివి... కిలోకు రూపాయల్లో) టమాట 80, ఆలుగడ్డ 50, వంకాయ 45, బెండ 60, దొండ 40, దోసకాయ 35, కాకర 60, బీర 60, సోర 25, క్యాబేజి 40, క్యాప్సికం 50, బీన్స్ 80, చిక్కుడు 60, క్యారెట్ 50, బీట్‌రూట్ 45, ఉల్లిగడ్డ 50, పచ్చిమిర్చి 40, వెల్లుల్లి 350, అల్లం 80.

11 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

అంబర్‌పేట: 11 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అంబర్‌పేట పోలీసులు, తూర్పు మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ అశోక్ కథనం ప్రకారం... శుక్రవారం సాయంత్రం పటేల్‌నగర్‌లోని గదిలో నిల్వ చేసిన 11 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పౌర సరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. నిందితులు సోహిబ్ (22), షారూక్ (22)లను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న తమ్మూ కోసం గాలిస్తున్నారు.

తెలంగాణ కళలు వర్ధిల్లాలి

నారాయణగూడ,న్యూస్‌టుడే: తెలంగాణ సంస్కృతి, కళలు వర్ధిల్లాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని అలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియంలో ఏడుకొండలు ఆధ్వర్యంలో సెవన్‌హిల్స్ దసరా పురస్కారాలు, సినీ గీతాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురికి దసరా పురస్కారాలను ప్రదానం చేశారు.

రోడ్డుకు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

నల్లకుంట, న్యూస్‌టుడే: న్యూనల్లకుంట కొత్త రామాలయం పక్కన రోడ్డు కుంగిపోయి భక్తులు ఇబ్బందులు పడుతుండడంతో సెప్టెంబరు 30న 'కుంగిన రోడ్డుపై రాకపోకలెలా?' శీర్షికన ప్రచురితమైన కథనానికి జీహెచ్ఎంసీ అధికారులు స్పందించారు. రోడ్డుకు మరమ్మతులు చేయించారు.

ఆధునిక వసతులు.. నాణ్యమైన వైద్య సేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మనోజ్‌రెడ్డి



ఆరోగ్య కేంద్రంలో రోగులు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: ముషీరాబాద్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని పలువురు రోగులు తెలిపారు. వైద్యం కోసం స్థానికులతోపాటు స్థానికేతరులు కూడా వస్తుండడం విశేషం. ఇటీవల రోగుల తాకిడి పెరిగింది. గతంలో 50 నుంచి 70 మంది వరకు ఓపీకి వచ్చేవారు. ప్రస్తుతం రెట్టింపు సంఖ్యలో వస్తున్నారు. ఓపీ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతోంది. వ్యాధి నిర్ధారణకు రక్త నమూనాల సేకరణ సైతం పెరిగింది.

కార్పొరేట్‌కు దీటుగా.. 2012లో క్లస్టర్ల ఏర్పాటులో భాగంగా ముషీరాబాద్ ఆరోగ్య కేంద్రం ఏర్పడింది. ముషీరాబాద్ ప్రధాన రోడ్డులోని భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ ప్రాంగణంలోని ఏపీ వైద్యవిధాన పరిషత్ భవనంలో కొనసాగింది. భవనం శిథిలావస్థకు చేరడంతో 2017లో కూల్చివేశారు. కొన్నేళ్లపాటు భోలక్‌పూర్ యూపీహెచ్‌సీలో రెండు కేంద్రాలు కొనసాగాయి. అసౌకర్యాలు, అవస్థల నేపథ్యంలో డా.విజయ్‌కుమార్ దాట్ల ఫౌండేషన్ సహకారంతో రూ.3.5 కోట్లతో ముషీరాబాద్ ఆరోగ్య కేంద్రానికి కార్పొరేట్ హంగులతో భవనాన్ని నిర్మించారు. ఆధునిక వసతులు కల్పించారు. కార్పొరేటర్ స్థాయిలో వైద్యసేవలు అందుతున్నాయి.

ముందస్తు జాగ్రత్తలపై అవగాహన

ప్రస్తుతం ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారిగా డా.ఎం.మనోజ్‌రెడ్డి కొనసాగుతున్నారు. వైద్యం కోసం కోఠి, కింగ్‌కోఠి, బన్సీలాల్‌పేట తదితర ప్రాంతాల నుంచి రోగులు వస్తున్నారు. డాక్టర్ మనోజ్‌రెడ్డి ప్రతి ఒక్కరి అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని వైద్యం అందిస్తున్నారు. వ్యాధులు సోకకుండా ఉండేందుకు పాటించాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో రోగుల తాకిడి పెరిగింది.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం

కాచిగూడ: గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహాన్ని కాచిగూడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ కథనం ప్రకారం... గుర్తుతెలియని వృద్ధుడు(70) మృతదేహాన్ని శుక్రవారం కాచిగూడ ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

అప్పుగా తీసుకున్న డబ్బు అడిగితే దాడి

రాంనగర్, న్యూస్‌టుడే: అప్పుగా తీసుకున్న డబ్బు ఇవ్వమని అడిగేతే దాడికి పాల్పడిన సంఘటన ముషీరాబాద్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం..ముషీరాబాద్ పఠాన్‌బస్తీకి చెందిన మహ్మద్ అజీజ్.. అదే బస్తీకి చెందిన ఇబ్రహీం(55)కు ఐదేళ్ల క్రితం రూ.3 లక్షలు అప్పుగా ఇచ్చాడు. విడతలవారీగా రూ.2 లక్షలు ఇచ్చాడు. మరో రూ.లక్ష ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడు. గురువారం రాత్రి డబ్బు విషయంపై ఇబ్రహీం ఇంటికి వెళ్లి నిలదీశాడు. కోపంతో కర్రతో అజీజ్ తలపై బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడ్డ అజీజ్‌ను గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఉప్పల్

•ఉప్పల్ •మేడ్చల్




శిల్పారామంలో సాంస్కృతిక సందడి

ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్‌లోని శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. దసరా-బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాహితి అజ్జరపు శిష్య బృందం భరతనాట్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాకారులు రెహ్మా, ప్రణవి, తన్వి, ధామిత, విభా, సుస్వర, హంవిక, శాన్వి, తేజశ్రీ, మోక్ష, తదితరులు పుష్పాంజలి, గణపతి కౌతం, మూషిక వాహన, రంజని, చక్కని తల్లికి, హరివరసం అంశాలపై చక్కటి నృత్యాలను ప్రదర్శించారు.

నమో.. బాల త్రిపురసుందరీదేవి



శ్రీస్వర్ణకవచ శివ దుర్గాదేవి



ప్రజాసాయిగార్డెన్ రామాలయంలో

కీసర, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి సన్నిధిలో అమ్మవారు శ్రీస్వర్ణకవచ శివ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవార్లకు లలితసహస్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చండీహోమం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ టి.నాగలింగంశర్మ, కార్యనిర్వహణాధికారి కె.సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

● ప్రజాసాయిగార్డెన్‌లోని రామాలయంలోని వాగ్దేవిమాత శ్రీబాలత్రిపురసుందరీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. సంచలన పాఠశాల విద్యార్థినులు నిర్వహించిన కూచిపూడి నృత్యం అలరించింది.

చెరువులను చెరబట్టి.. నిర్మాణం చేపట్టి

❖ కబ్జాలతో తగ్గిపోతున్న జలవనరులు

❖ నోటీసులు ఇస్తున్న ఉప్పల్ రెవెన్యూ అధికారులు



హెచ్‌ఎంటీనగర్ పెద్దచెరువు

ప్రకృతి రమణీయత...విశాలమైన చెరువుల గ్రామంగా నాచారం అందరికి సుపరిచితం.. రెండు దశాబ్దాలుగా ఆ నీటి వనరులకు రక్షణ లేకపోవడంతో కబ్జాదారులు కన్నేశారు. అవకాశం ఉన్నంత వరకు ఆక్రమించుకుంటూ పోయారు. ఒక్కో చెరువు స్థలంలో 30-50శాతం కబ్జా అయిపోయింది. మరో వైపు రసాయన వ్యర్థాలతో నిండి ఘాటైన వాసనతో మురుగు కుపాలుగా మారుతున్నాయి.

– న్యూస్‌టుడే, నాచారం


వీళ్ల పరిశీలన: కొద్ది రోజుల క్రితం ఇరిగేషన్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్, జలమండలి అధికారులు చెరువు ఎఫ్‌టీఎల్, శిఖం, బఫర్ జోన్ ప్రాంతాల్లో పర్యటించి తటాకంలోని నీటిని పరిశీలించారు. వాస్తవ పరిస్థితిపై నివేదికను ప్రభుత్వానికి అందించారు. కొంతమందికి రెవెన్యూ అధికారులు నోటీసులు కూడా ఇచ్చారు.

నాలాలను మింగేశారు...!

● పటేల్‌కుంట- హెచ్‌ఎంటీనగర్ పెద్ద చెరువును అనుసంధానం చేసే వరద నాలా సుమారు రెండు కిలోమీటర్ల వరకు ఉంటుంది. శ్రీరామ్‌నగర్, అంబేడ్కర్‌నగర్, న్యూఅంబేడ్కర్‌నగర్, కార్తికేయనగర్, వీరారెడ్డికాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీల గుండా వచ్చే వరద నాలాకు ఇరువైపులా బహుళఅంతస్తుల నిర్మాణాలు చేపట్టారు. దీంతో వర్షాకాలంలో లోతట్టు కాలనీలు జలమయం అవుతున్నాయి.

హెచ్ ఎంటీనగర్ చెరువు

● నాచారం-ఉప్పల్‌నూ రెండుగా విడదీస్తూ మధ్యన ఉంటుంది. ● విస్తీర్ణం: 108 ఎకరాలు ● ప్రస్తుతం: 80 ఎకరాలు ● పరిస్థితి: 28ఎకరాలు కబ్జా ● ప్రాంతాలు: హెచ్‌ఎంటీనగర్, ఇందిరానగర్, రాఘవేంద్రనగర్, చిలుకానగర్ సమీపంలోని ప్రాంతాలు ● నాచారం, మల్లాపూర్ నుంచి వచ్చే రసాయన వ్యర్థాలతో నిండింది.



పటేల్‌కుంట

● విస్తీర్ణం:31ఎకరాలు ● ప్రస్తుతం:15ఎకరాలు ● పరిస్థితి: 16 ఎకరాలు సగానికి పైగా కబ్జా ● ప్రాంతాలు: ఎర్రకుంట, శ్రీరామ్‌నగర్, బాబానగర్, ఎరుకుల బస్తీ, పాతగ్రామం సమీప ప్రాంతాలు ● మౌలాలి పారిశ్రామికవాడ నుంచి వచ్చే రసాయనాలు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థాలతో మురుగు కూపంగా మారింది.



ఇందిరానగర్ వైపు ఆక్రమణలో వరద నాలా

● ఇందిరానగర్ నుంచి రాఘవేంద్రనగర్, చిలుకానగర్ వైపు చెరువుకట్ట వరకు కిలోమీటరు వరకు వరదనాలా ఉంటుంది. ఇందిరానగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ట్రంకులైను నిర్మాణం చేపట్టారు. దీంతో నాలాలో నీరు లేకపోవడంతో మూడేళ్లుగా పూడ్చేస్తూ కబ్జా చేస్తున్నారు. నాలాను ఇప్పటికే 70శాతం పూడ్చేశారు.



రాఘవేంద్రనగర్‌లో నిర్మాణ వ్యర్థాలతో పూడ్చేస్తున్న ఆక్రమణదారులు

తదిదశ సర్వే పూర్తికాగానే చర్యలు తీసుకుంటాం.

వాణీరెడ్డి–తహసీల్దార్–ఉప్పల్

పటేల్‌కుంట, హెచ్‌ఎంటీనగర్ పెద్దచెరువుల్లో ఎఫ్‌టీఎల్ గుర్తించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా తుదిదశ సర్వే చేస్తున్నాయి. ఐదు దశాబ్దాల క్రితం నాటి పాత గూగుల్ మ్యాపులను పరిశీలించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను గుర్తించి హైడ్రా అధికారులకు అందజేస్తాం.

కోర్టు కేసులతోనే జాప్యం...

నారాయణ–ఇరిగేషన్ (లేక్స్)–ఈఈ–జీహెచ్‌ఎంసీ

నాచారం పటేల్‌కుంట, హెచ్‌ఎంటీనగర్ పెద్దచెరువులోని ఆక్రమణలను 2014లోనే గుర్తించాం. కొందరు కోర్టును ఆశ్రయించడంతోనే జాప్యం జరుగుతోంది. చెరువుల పరిరక్షణకు సిద్ధంగా ఉన్నాం.

గౌరమ్మను కొలిచి... శక్తిస్వరూపిణికి ప్రణమిల్లి



కార్తికేయనగర్‌లో



బాలా త్రిపుర సుందరిగా



లక్ష్మీదేవి రూపంలో ..



అన్నోజిగూడలో..



బాలాజీనగర్‌లో..



జై జవాన్ కాలనీలో ..



ఉప్పల్ వెలుగుగుట్టలో



తూంకుంటలో..



గోఖలేనగర్‌లో..



రామంతాపూర్‌లో..



అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళా విభాగ్ సభ్యులు



వెంకట్‌రెడ్డినగర్‌లో..



నేతాజీనగర్ కాలనీలో..



వినాయకనగర్‌లో..



మల్లాపూర్‌లో..

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

(8008573370 ఉప్పల్) (80085 73372 కాప్రా), (80085 73288 బోడుప్పల్), (98485 99881 ఘట్‌కేసర్), (80960 04937 నాగారం),

న్యూస్‌టుడే: కాప్రాఏఎస్ రావునగర్‌నాగారం

? పద్మావతి కాలనీలోని హెచ్‌టీ లైన్ రోడ్డు, అంతర్గత వీధుల్లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. అంధకారం నెలకొంది.

– నరసింహ, కుషాయిగూడ

✓ కొత్త వీధి దీపాలు వేస్తాం.

– రవీంద్ర,డీఈ,జీహెచ్‌ఎంసీ

? నాగారం - దమ్మాయిగూడ పుర పాలికల మధ్య దారిలో చెత్తను కుప్పలుగా వేస్తున్నారు.

– నర్సింహారావు, బండ్లగూడ, దమ్మాయిగూడ

✓ సిబ్బందిని పంపించి చెత్త తొలగిస్తాం

–ప్రభు , శానిటరీ ఇన్‌స్పెక్టర్, దమ్మాయిగూడ

? ఏఎస్‌రావునగర్ డివిజన్ లోని నార్త్ కమలానగర్ ప్రధాన రోడ్డుపై మ్యాన్ హోల్‌కు మూత లేకపోవడంతో ఇబ్బందికరంగా ఉంది.

.–శ్రవణ్ కుమార్, నార్త్ కమలానగర్

✓ పరిశీలించి.. మూత బిగిస్తాం

–జలమండలి ఏఈ రోహిత్

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ రాంరెడ్డినగర్, వాసవినగర్, రామంతాపూర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ, బాలకృష్ణనగర్, కేసీఆర్ నగర్, సాయికృష్ణనగర్, శ్రీరామ కాలనీ, కామాక్షిపురంలో శనివారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదు.

● రామంతాపూర్ డివిజన్ శారదనగర్, ఏడీఆర్‌ఎం లైన్, కల్లుకంపౌండ్ ఏరియా, పాత రామంతాపూర్, సీడీటీఐలలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు..

జవహర్‌నగర్: ఉ. 10 నుంచి 11.30 గ.ల వరకు మార్కెట్ వీధి, సిల్వర్ సీ గల్లీ, ముత్తుస్వామికాలనీ, మోహన్‌రావుకాలనీ, వెంకటేశ్వరకాలనీ, భక్తాబాయికాలనీ, వీరభద్రకాలనీ, ఆనంద్‌నగర్‌కాలనీ, ఎక్స్ సర్వీస్‌మెన్‌కాలనీలో.. **మధ్యాహ్నం** 3 గ.ల నుంచి 4.30 గ.ల వరకు సీఆర్‌పీఎఫ్, అరుంధతినగర్, మల్లెలగూడ, ఫరార్‌నగర్, ఫారూక్‌నగర్, మల్కారం, డంపింగ్‌యార్డు, గోశాల ప్రాంతాలు.

పరిశీలించారు..పరిష్కరించారు

'మేమున్నాం..మీకు తోడుగా'కు అధికారుల స్పందన



కీసర అంబేడ్కర్‌నగర్‌లో బోరు మోటారుకు మరమ్మతులు



కీసర శివాజీనగర్‌లో ఏర్పాటు చేసిన ట్రాక్టరు

కీసర, న్యూస్‌టుడే: నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను 'ఈనాడు'లో 'మేమున్నాం...మీకు తోడుగా'లో అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే పరిష్కరిస్తున్నారు. న్యూస్‌టుడే బృందం అధికారుల దృష్టికి వెళ్లిన సమస్యల్లో కొన్ని అప్పటికప్పుడే తీర్చేశారు..కొన్నింటికి వారం, పది రోజుల్లో తొలగించారు. సెప్టెంబరు నెలలో వచ్చిన స్పందనల్లో కొన్ని ఇవీ..!

✓ కీసర అంబేడ్కర్‌నగర్‌కాలనీలో రెండు నెలలుగా మరమ్మతులకు నోచుకోని బోరుకు దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధికారులు మరమ్మతులు చేసి కాలనీ ప్రజల నీటి ఇక్కట్లను దూరం చేశారు.

✓ కీసరదాయరలో కాలిపోయిన స్టార్టర్‌కు మరమ్మతులు చేయడంతో ముస్లిం బస్తీకి క్రమం తప్పకుండా నీటి సరఫరా జరుగుతోంది.

✓ కీసరలో ప్రధాన రోడ్డు పక్కన పేరుకు పోయిన చెత్త కుప్పలను తొలగించారు. శివాజీనగర్ పోచమ్మ గుడి వద్ద చెత్తను రోడ్డుపై వేయకుండా ట్రాక్టరు బండిలో వేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

✓ తూంకుంట మున్సిపాలిటీ అధికారులు రాజీవ్ రహదారిపై బస్టాండు వద్ద ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చారు.

✓ శామీర్‌పేట్‌లో విద్యుత్తు నియంత్రిక, మంచినీటి బోరు చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించారు.

✓ అలియాబాద్‌లో వీధి దీపాలు కొత్తవి ఏర్పాటు చేశారు.

✓ నాగారం విజయపురికాలనీలో వీధి దీపాలకు మరమ్మతులు చేసి కాలనీలో చీకట్లను తొలగించారు.

✓ రాంపల్లి చౌరస్తాలో సిగ్నల్ వద్ద పాదచారులకు ఇబ్బందిగా ఉన్న పెద్ద బండ రాయిని మున్సిపల్ అధికారులు తొలగించారు.

✓ మేడ్చల్ హౌసింగ్ బోర్డు కాలనీలో మ్యాన్‌హోల్‌పై మూత వేశారు.

మండలం/మున్సిపాలిటీ	సమస్యలు
మేడ్చల్	16
మేడ్చల్ రూరల్	7
శామీర్‌పేట్	2
కీసర	8
ఘట్‌కేసర్	15
బోడుప్పల్	10
నాగారం	13
జవహర్‌నగర్	4

ఈనాడు వార్తకు స్పందన..

హబ్సిగూడ: హబ్సిగూడలోని జెన్‌ప్యాక్ ఎదురుగా తాగునీరు రెండు నెలల నుంచి వృథాగా పోతుందని పాఠకుడు వీరభద్రరావు తెలిపిన సమస్యపై సెప్టెంబర్ 27న ప్రచురితమైన వార్తకు జలమండలి అధికారులు బుధవారం 600ఎంఎం డయా పైపులైన్ వేసే పనులను ప్రారంభించారు.

కాలనీవాసులతో ముఖాముఖి

హబ్సిగూడ, న్యూస్‌టుడే: రామంతాపూర్ భగాయత్ కాలనీలలో రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణితో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం పర్యటించారు. స్థానికులతో పలు సమస్యలపై చర్చించారు.

'దసరా'కు ప్రత్యేక బస్సులు

కంచన్‌బాగ్, న్యూస్‌టుడే: దసరా పండగ సందర్భంగా పలు ప్రాంతాలకు ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ప్రత్యేక బస్సులు ఈ నెల 5 నుంచి 12 వరకు నడిపించనున్నట్లు టీజీఎస్‌ఆర్టీసీ హయత్‌నగర్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఆపరేషన్స్) వి.సుచరిత తెలిపారు. ఎంజీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, సంతోష్‌నగర్, ఉప్పల్ నుంచి విజయవాడ, కోదాడ, సూర్యాపేట, నల్గొండ, మిర్యాలగూడ, ఖమ్మం, ఆమన్‌గల్, కల్వకుర్తి, చింతపల్లి, మాల్, వరంగల్, హన్మకొండ, భువనగిరి తదితర ప్రాంతాలకు ఈ ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని వివరించారు.

మూఢనమ్మకాలపై అవగాహన

కాప్రా: తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన ఉత్సవాలను నిర్వహిస్తోంది. శుక్రవారం రాత్రి ఐడీఏ చర్లపల్లి లోని వివేకానంద పేదల బస్తీలో మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు.

సైబర్ నేరాలపై డిజిటల్ ప్రచారం

కాప్రా: ఈసీఐఎల్ ఆర్టీసీ బస్ టెర్మినల్‌లో శుక్రవారం సైబర్ నేరాలు, కట్టడి, మోసాలు, చట్టాలు, ఫిర్యాదులు, షీ బృందాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు.

ప్రగతి పనుల్లో నాణ్యత పాటించాలి

నాచారం, న్యూస్‌టుడే: మల్లాపూర్ బాబానగర్‌లో రూ.17లక్షలతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి భూమిపూజ చేశారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

వైద్యవిద్యకు చేయూత

నాచారం: నీట్-2024లో ర్యాంకు సాధించిన నాచారం నివాసి ఒమర్ ఫరూక్ వైద్యవిద్యకు బీఎల్‌ఆర్ ట్రస్టులో ఆర్థికసాయం అందజేయనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం ఫరూక్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి ఐదేళ్ల వైద్యవిద్య ఫీజు, విద్యా సామగ్రి, వసతి ఖర్చులు అందజేస్తానని భరోసా ఇచ్చారు.

కాప్రా: హెచ్‌బీకాలనీ ఫేస్-1 మైదానంలోని సామాజిక భవనంలో జీహెచ్‌ఎంసీ నిర్మించిన కాపలాదారుని గదిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడి శుక్రవారం ప్రారంభించారు.

పేదల ఇళ్లు కూల్చితే ప్రతిఘటిస్తాం: సీపీఎం

హబ్సిగూడ, న్యూస్‌టుడే: మూసీ సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పేద మధ్య తరగతి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య అన్నారు. శుక్రవారం రామంతాపూర్ డివిజన్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్సీ సీతారాములుతో కలిసి ఆయన పర్యటించారు. ఇందులో జిల్లా కార్యదర్శి సత్యం, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఉన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీరయ్య

ఆరోగ్య కేంద్రం తనిఖీ

మూడుచింతలపల్లి(శామీర్‌పేట): మూడుచింతలపల్లి మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ రాధికాగుప్తాతో కలిసి శుక్రవారం పరిశీలించారు. రోగులకు వంద శాతం సేవలు అందించాలన్నారు. వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రఘునాథస్వామి ఉన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ పనులను కలెక్టర్ పరిశీలించారు. రికార్డులను భద్రపర్చే స్ట్రాంగ్ రూమ్ నిర్మాణం ఆధునిక పద్ధతుల్లో నిర్మాణం జరిగేలా పర్యవేక్షించాలని తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డికి సూచించారు.



రికార్డును పరిశీలిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

డీజే వినియోగిస్తే క్రిమినల్ కేసులు

కీసర, న్యూస్‌టుడే: మతపరమైన ఊరేగింపుల సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్ ఎవరైనా వినియోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కీసర సీఐ వెంకటయ్య హెచ్చరించారు. శుక్రవారం కీసరలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో డీజే సౌండ్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. డీజేల వినియోగంతో చదువుకునే విద్యార్థులు, విధుల్లో ఉండే ఉద్యోగులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు.

విద్యార్థుల సేవ అభినందనీయం

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: ఘట్‌కేసర్ మండలం యంనంపేటలోని శ్రీనిధి ఇంజినీరింగ్ విద్యార్థులు బచ్పన్ ప్రయాస్ సంస్థ పేరిట నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని డీఎంహెచ్‌వో రఘునాథ స్వామి అన్నారు. శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ..'బచ్పన్ ప్రయాస్' పేరిట విద్యార్థులు అనాథాశ్రమాలు ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాల పంపిణీ చేస్తున్నారన్నారు.

ఈనాడు స్థిరాస్తి CLASSIFIEDS

REAL ESTATE

Advertise your Property on YouTube. Sell or Rent faster with our popular Real Estate Channel. Reach more Buyers & Renters today. Ph: 6301293998.

ఓపెన్ ప్లాట్స్, అగ్రికల్చర్ ల్యాండ్స్, ఫామ్ హౌసెస్ అమ్మబడును/ కొనబడును. సిటీ 100 KM సరౌండింగ్. RS రియల్ ఎస్టేట్. 9603495544, 9985442184.

FLAT FOR SALE

AMEERPET

Ameerpet DK Road, Unnathi. Ultra-Luxury 3BHK 2500 sq.ft. Beautiful Flat 100% Vastu, gym, Reception, Party area Prestigious landmark. Ph: 9640000350

2BHK, 1215 Sft, Flat 303 East Facing Vijayasree Apartment Opp: Kamma Sangam Ameerpet, Hyd. ✆ 9885333666, 9369333444.

BHEL

Nallagandla- New 3BHK Luxurious Flats for Sale. E/W Facing. Ready to move. GHMC Approved, on 100 Ft Rd. Opp Ramky One Galaxia, Navodaya Clny. ✆ 9848960444, 9848944044.

CHIKKADPALLY

6 Number X Road, Amberpet, 2BHK Flat 1110 sft 5th floor west facing 18 yrs old Flat for Sale. cont: 9246552833

Himayatnagar 3BHK 2650 sft East Facing flat @ prime location with 100 syd UDS. Contact: 8886511101, 9393339594

DILSUKHNAGAR

Saidabad NMR Vivan Residency 3BHK 1590 & 1670 Sq.Ft W/F Flats @ Sairam Nagar Colony, Opp: Ganga Theater, Ready to move. ✆ 9246273324.

Dilsukhnagar New Gaddiannaram Cly behind Shivaganga 3BHK 1770 Sft, 1st Floor, Sri Satyanivas, Sale: 8008431313.

ECIL

Sainikpuri Eswaripuri Colony, Kapra. 2BHK Flat, 1130 Sft, 1st Flr, 2 Yrs old, UDS 40 Yds, Car Parking, Lift. Ph: 9949191244.

Ready to Occupy New 3BHK 1575 Sq.Ft Super Deluxe Flats for sale at Mallapur, Nacharam. Rathi Constructions Mahesh: 9848577552, 6302946914

GACHIBOWLI

Kondapur Raghavendra Colony Ready to Occupy 3BHK Deluxe Flats 1650 sft East & West Facing. Ph: 9849009429

Gachibowli New 2BHK Luxurious Flats for Sale. E/W Facing GHMC Approved, BHEL to Gachibowli 100 Ft Rd. Gulmohar Park Clny. ✆ 9848944044, 9848960444.

Flats for Sale 2BHK (2 Flats) and 1BHK (1 Flat) at Narsingi, Rangareddy (Dist). Near Highway. Contact: 7780758762.

HAYATHNAGAR

Hayathnagar near Vijayawada Highway beside Bus Stop/ MRO Office, Ready to move. Sup. Luxurious 3BHK Flats. 2 Side 30' Rd. E&W. Ph: 9849801477, 9247326642.

GHMC Approved, 2BHK, E/W Face, 1150 Sft, Beside Zee School, Shirdi Nagar, Hayatnagar, Ready to move. Ph: 9100884493, 9100884492.

HITECH CITY

Gated Community Auro Realty @ Hitech City Ready to move. 3BHK Flat 1456 Sft, W/F 10th Floor 2 Car Parkings. 9989582361.

Filmnagar, Jubileehills, New Ready- to- Move, 3BHK Hilltop, Breath-Taking View @ Prime Location. 3200 Sft West & 3800 sft, East. Ph: 9393339594, 8886511101

JEEDIMETLA

Jeedimetla, TSIIC Clny, Shapur Rd, New 2&3 BHK, 1000-1550 Sft @ 5500 Per Sft. Gym, Party Area, 100% Vasthu. Ph: 9989225665, 8790738313.

KUKATPALLY

Gajularamaram- New 2BHK Luxurious & Spacious Flats E/N Facing. Ready to move. GHMC Approved. Nr. Samskruthi Avenue & Balaji Layout ✆ 9848944044, 9848960444.

Flat for Sale. 1400 Sft Commercial Space suitable for Hospitals, Offices, Ready to move with Tenant 40,000/- Rent. KPHB Road-4 ✆ 9581111479, 8885861116.

L.B.NAGAR

L.B. Nagar Chintalkunta 'X' Rd 2&3 BHK Luxury 176 Flats G+5 Upper, Floors near Metro, VJA H/W, Round the Clock Security, Ready to Occupy. G-Community. 9160600664, 9573822655, 040-66313144.

Nagole, 3BHK Gated Community 1240 sft, Car Parking 3rd Floor In Environ Towers. Near Nagole Metro. Ph: 9393002227

MEDCHAL

Kompally Dulapally Rd, Near Chaitanya School 2BHK E/F- 1230 Sft, N/F- 1060 Sft, W/F- 1200 Sft Flat for Sale. ✆ 9908056449.

Affordable 2BHK Flats. Ready to occupy! near India's Largest Bio-Tech Hub, Genome Valley, Perfect Investment. Must see. Contact Ph: 82475 28242.

NIZAMPET

Pragathi Nagar- New 2BHK & 3BHK Luxurious Flats HMDA Approved, Semi Gated Community, Ready to move. NRI Cly. ✆ 9848944044, 9848960444.

నిజాంపేట్ నయారా పెట్రోల్ బంకు ఎదురుగా, బస్ స్టాప్ దగ్గరలో, 2వ ఫ్లోర్ N/E కార్నర్ 1535 Sft ఫ్లాట్ అమ్మబడును. ఫోన్: 7520888999, నో బ్రోకర్స్.

RAJENDRANAGAR

New 3BHK Flats for Sale in Jay Raj Residency Apartments at Pragati Colony, Mailardevpally, Rajendranagar near Aramghar 'X' Roads, Modern Amenities & Bank Loan Facility Available. OC Received, Good Vastu ✆ 9849010077, 9100015559.

SECUNDERABAD

1800 SFT posh 2 BHK Flat Semi-furnished, 2 parking's, Trimulgherry. Phone: 9493391041, 9177524385

Old Bowenpally, Samatha Nagar Luxury 3BHK, each Floor 1 Flat A Block- 2590 Sft, B- Block- 2745 Sft. For Sale ✆ 9908056449.

Spacious 3BHK Flats near Tarnaka, 1360 Sq.Ft. (Feels like 1600 Sq.Ft) Ready to occupy. Gated Community, Modern Amenities. Visit now!. Ph: 8897323735.

SHADNAGAR

High Returns Villa Plots @ Shadnagar: DTCP/ RERA Approved, Rs. 11,500/- yard., 2 GMS Gold & 200 GMS Silver. ✆ 90522 23812/ 99668 38314.

TUKKUGUDA

Sai Teja Challa Elite, Thukkuguda, HP Petrol Bunk Beside Lane: E,W&N Facing 2BHK & 3BHK Flats (1150 S.Ft & 1895 S.Ft). ✆ 80087 47444/ 90100 47444.

UPPAL

2BHK, 1150 Sft, HMDA/ RERA Approved. 100% Vastu, Brick work in progress @ Pillar # 93, KLM Mall lane, Shankar Nagar ✆ 9866999942, 9866308389.

Phone: 8247593929, Chilakamarthy Homes, near Stadium Metro Stn, 3 BHK, New, 1350 sft, East, 60' road, Gated, HMDA, 85L.

Uppal, Super Dlx 3BHK Indp Flats 1350 Sft, 100% Vastu, Handover in 1 Month. Nr. Rajiv Gandhi Stadium & Genpact @ High court colony. Ph: 9030003226.

BANJARAHILLS

Banjara Hills, 3BHK Ready To Move, Luxury Brand New Flat. Starts at 2.50 Crores. Behind Care Hospital for Sale. Contact +91 7075021177. Brokers Excuse.

GENERAL



HOUSE FOR SALE

DILSUKHNAGAR

Chaitanyapuri near DSNR, G+2, House for Sale. 238 Sq.Yd. W/F, 4- 2BHKs 2.8 Cr. Rent 60K. Cellar 5 Parking Avlbl. Ph: 9063877877.

ECIL

Shamirpet at Hakimpet, Exit:07, East/ West, Triplex Villas G+2, 2800/ Sft- 180 Sq.Yards, G+2, 3350/ Sft- 200 Sq. Yards, Luxurious Mega Gated Community. Ready to move. Property Google. Ph: 8886667778.

Near ORR Exit No.8, Keesara inside & outside Dammaiguda & Nagaram GHMC Limits Deluxe Indp. & Duplex 2, 3, 4 BHK Houses from 800 Sft to 2000 Sft from 47 to 99 L in Gated Community. HMDA Venture with Club House and all Amenities ✆ 7286061111, 9100886668, 9100995559.

200 Sq.Yds. & G+3 Reg. Land 2nd Plot- Main Rd. Nr. Firing Range, Balaji Nagar, Yapral, Sec-Bad. Phone: 9491384626, 7013253169.

GACHIBOWLI

Fully Furnished Villa 4BHK & Home Theatre Narsingi Gardenia Florence Gated Community. Ph: 9966662068

GHATKESAR

Affordable 2BHK Villas, Ready to move! Rampally, near Ghatkesar, Swimming Pool, Club House, Modern Amenities. Last few Villas. Contact Ph: 9502429292.

G+1, 2200 Sft, 125 Sq.Yd, Plot No.198, Aushapur, New City C Sector, Warangal H/Way, S/F Nr. Anukushapur- Aushapur Road. 9848059995, 9010586368.

HAYATHNAGAR

Hayathnagar 200 Sq.Yds. G+2 House, 36x50 Size, N/F Loan Approved Property with LRS & Permission 1 Cr 95 Lakhs. Negotiable. ✆ 9963001469.

KUKATPALLY

Triplex Villa 212 Sq.Yds 3000 Sft for Sale in a Community 1KM from Miyapur Metro. Genuine Buyers Call: 9542805317.

MEDCHAL

Kompally Aparna, G+2 independent Duplex House, 222 sq.yds, Semi Furnished, W/S Corner. ✆ 9000779552, 8520003330

NIZAMPET

2BHK, W/F, 120 sq.yds independent house, prime location, 2yrs old, 1/2km to water tank and main road Nizampet. Ph: 9392523894

UPPAL

Medipally, Surya Medows, Nr Nandanavanam Park. 2,800 sft, E&W Face. Trilplex Villas Sale. Ph: 9676954179, 8121265479

Uppal Sai baba Cly 200 Sq.yds, 3000 Sft Built up G+1 (36x50) fully Furnished 4 BHK 5 Bath rooms 24 hrs water. Price 2.7 Cr (nego) ✆ 9959153318

GENERAL

పెద్దఅంబర్‌పేట హైవే దగ్గరలో మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో MIVAN టెక్నాలజీ కన్‌స్ట్రక్షన్, 4 BHK ప్రీమియం లగ్జరీ డూప్లెక్స్ 516 విల్లాస్ ఫర్ సేల్, 4.5 ఎకరాలు లగ్జరీ పార్క్, లక్ష SFT లగ్జరీ ప్రీమియం క్లబ్‌హౌస్. HMDA & RERA అప్రూవ్డ్. Ph: 96666 85222.

మహేశ్వరం ఎలక్ట్రానిక్ సెజ్ పక్కనే HMDA & RERA అప్రూవ్డ్, మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో 2BHK & డూప్లెక్స్ విల్లాస్ ఫర్ సేల్, రెడీ టు మూవ్. Ph: 96666 85222.

LAND FOR SALE

MAHESHWARAM

Maheshwaram 6 Acer Land Sale prime Location 4km Mak Project 12km Ring Road nearby SEZ Maheshwaram. Ph: 7416238665

20 Acr Land R1 Zone 40 Feet B.T. Road @ Maheshwaram, Rs. 3.50 Cr. per Acr. Clear Title. No Broker. Contact Cell: 9381219453.

VIKARABAD

1 Acre 34 Guntas Agriculture Land for Sale at Chevella 15 Lacs per Gunta, Genuine Buyers Please Cont: 9347031188.

GENERAL

అర ఎకరం భూమి (2420 గజ) [illegible] 98663 11583.

4 ఎకరాల మామిడి తోట అమ్మకానికి [illegible] HMDA [illegible] ORR నుండి 12 కిలోమీటర్ల దూరం [illegible] Ph: 9666901444, 9014705777.

Hyd. # 40 KMS, [illegible] 11 ఎకరాల భూమి అమ్మకానికి [illegible] 99490 28838.

PLOT FOR SALE

BALAPUR

Balapur 400 Feet RCI Road near Edify School HMDA Approved Plots for Sale. Bank Loan Available. Ph: 9849040000, 9849558822.

HMDA Approved Fully Developed Residential Plots @ Badangpet Opp. New Muncipal Office, Library, Airport to TCS Road near Int. Schools, Colleges. 9666148089, 9581213344.

BHEL

Ameenpur 267 Sq.Yds (2 Plots) for Sale at Janmabhoomi Sairam Enclave Phase-II. Contact: 9014766805, 9246506595.

Ameenpur- Janachaitanya HUDA Layout, SaiAmbica & Sai Rajeshwari: 200 yds E/F, Loan Available. Ph: 9291524148, 9676318357

DILSUKHNAGAR

DSNR P&T Colony Kodandaram Nagar 363 Sq.Yds 60x55 Clear Title Plot for Sale. Contact ✆ 9848686658, 8888877346

ECIL

Near ORR Exit No.8, Keesara inside & outside Dammaiguda & Nagaram GHMC Limits Open Plots 100, 125, 150, 175, 200, 250, 300 Sq.Yds @ 20K to 35K in Gated Community. HMDA Venture with Club House with all Developments ✆ 7286061111, 9100886668, 9100995559.

Open plot 80 sq yds S/F (15x50) in Kowkur @ Venkusa Estates gated community- HMDA layout for sale. Ph: 9866503601

ECIL, Kapra Subhash Chandra Nagar 333 Sq.Yds, E/F 65,000/- Fixed per Sq. Yard. No Brokers only genuine Buyers. Ph: 9885975666.

GHATKESAR

Pinewoods: Open Plots @ Aushapur near Ghatkesar! Last 8 Plots left! Gated Community with Excellent Amenities & Club house. Rates @ Rs. 13,000/- Sqyd. HMDA Approved. Call: 7677120120.

వరంగల్ హైవే బీబీనగర్ AIIMS స్వర్ణగిరి టెంపుల్ దగ్గరలో 8 రకాల పండ్ల మొక్కలతో ఫామ్ ల్యాండ్ కలదు. T.S. పాస్ బుక్ ఇవ్వబడును. 9000242796.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీ నగర్ టౌన్, AIMS అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే|| క|| ఆల్ డె|| స్పాట్ రిజి||. బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9989032598.

HAYATHNAGAR

Vijayawada Highway Facing Projects HMDA & DTCP RERA Villa Projects Highway Commercial Plots Avlble. Cont: 9989754992.

KUKATPALLY

342 Sq.Yds 1.8 Lakhs per Sq.Yd. Behind Traffic Police Station & Metro Cash 'n' Carry, Kukatpally. Brokers excuse. ✆ 9985427122, 9845333298.

PLOT FOR SALE
VIVEKANANDA NAGAR COLONY, KUKATPALLY
Adjacent 1 Acre Vinayak park
150 Sq. YARD'S, 30x45 FEET
EAST & WEST Facing Roads
Ph: 90141 35437
TIMINGS: 10am to 7pm only

L.B.NAGAR

200 Square Yards, East LRS full paid. Ravendra Colony, Nagole, 1 KM from Lucky Restaurant. Ph: 9848955015.

MAHESHWARAM

200 Sq.Yards E/F R1 Zone DTCP Final Approved Layout Plot for Sale. Total Amount Rs. 16,00,000/- Lakhs. ✆ 6302646055.

MEDCHAL

Commercial Plots for Sale. Opposite Modi Builders @ Aliabad (V), Shameerpet (M). 3000 Sq.Yds, DTCP Final Approved & HMDA Plots @ Turkapally. Ph: 9966099764.

Medchal, Green Meadows, Highway Facing Approved Villa Plots with all Development at just 13,500 per Yd. ✆ 9704145679.

MOINABAD

APPA Junction @ Moinabad 20 minutes drive from Gachibowli Farm Lands 418, 565, 1000, 1210 SqYds with 6 years old Mango Trees. Ph: 9000053259

MOKILA

Mokila 150 feet Road Facing Farm Plots with Club House member ship Nearby Villa Projects. Contact: 8143539073

మోకిల 150 ft Rd Face లో 15 K లో farm Plots కలవు with Club House, All aminities. Ph: 9014049781

NIZAMPET

Bachupally Simhapuri- 200/ 400 Yds Aeronagar- 250/ 500 Yds IDPL- 250/ 480 Yds Lahari- 267/ 500 Yds GPR- 400/ 560 Yds. 6301829066.

PATANCHERU

HMDA Villa Plot for Sale @ Patancheru admeasuring 200 Sq.yds. Ready for Construction. 2 Mins from ORR. Ph: 8897301021

కంది మండలం ఆరుట్ల గ్రామ పరిధిలో 40 Ft-Rd- ఫేసింగ్ 1815 గ|| ఫామ్ ప్లాట్ అమ్మకం మార్కెట్ వాల్యూ 10K అతితక్కువ ధరకే కలదు. Ph: 9494509834

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం రుద్రారం గ్రామం 6 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. # 8121025389.

SANGAREDDY

Sadashivpet owner Plots (DTCP) for Sale. opp to MRF, National- H/W Face. 18,800 (N). Owner going abroad. Ph: 7569488372

Sadasivapet. Mumbai H/way DTCP & RERA. full. Dev. Gated community. Bank Loan. Rs: 9499/-, Spot Reg. Ph: 9951685471. 6281244462

SECUNDERABAD

Plot for Sale. East Facing Balamrai, Mahendra Hills, Secunderabad. Phone ✆ 9701482985.

SHADNAGAR

Launching & Dussera Offer: Buy 242 Sq.Yds Farm Plot get Free 1 BHK Farm House 6999/- per Sq.Yd. Shadnagar nr. RRR ✆ 9676606974.

Kothur, Golden Habitat, HMDA Approved Villa Plots in Kothur Nr. to Microsoft & other Development. Ltd Period Offer. Call: 9000241333.

TLR Ventures DTCP Approved with LP. No: 09/2024, Villa Plots @ Shadnagar beside Bangalore Highway, Bank Loan. 9000053259

దసరా స్పెషల్ ఆఫర్ షాద్‌నగర్ @ కేశంపేట్ టౌన్‌లో DTCP & RERA కలిగిన వెంచర్‌లో 150 గజాలు 16 లక్షలు ఆఫర్ ప్రైస్ 13 లక్షలు. డైరెక్ట్ కంపెనీ. Ph: 9949695027

SRISAILAM HIGHWAY

DTCP Villa Plot for Sale in Fortune Butterfly City Kadthal 500 syd in Clouds Park & TimesII Call: ✆ 9618029141

Villa Plots @ Meerkhanpet, Nr. Amazon Data Center, AI & Future City, Srisailam H/W, Spot Regt. Bank loan. Ph: 8886200526

Invest 1 Cr & Take 1.5 Cr worth 1000 Sq.Yds. Villa Plots (Already Developed LL Share) @ Kadthal- Srisailam H/W Nr. Future City. Raja: 9966744544.

శ్రీశైలం హైవే [illegible] 500 గజాల ప్లాట్లు [illegible] రూ. 22,000/-. Ph: 8526529999, 7794900000.

Plots @ Fourth City
కందుకూరు [illegible] HMDA [illegible] 70 acr [illegible] 8000/-
9885552209

FARM PLOTS
ఫామ్ ప్లాట్స్, శ్రీశైలం రోడ్, మహేశ్వరం మరియు కందుకూరు
Size: 242, 484 sqyds,
[illegible]
9676171633

SHAMSHABAD

హైదరాబాద్ బెంగళూరు హైవే రాజాపూర్ పోలేపల్లి సెజ్‌లో 1500 స్క్వేర్ యార్డ్స్ ఓపెన్ ప్లాట్స్ అమ్మకం contact: Ph: 7675012057

SHANKARPALLI

HMDA VILLA PLOT @ SANKARAPALLY TOWN
SARK GREEN TOWN HOMES
HMDA Final Approved 220 Sq.yds
PLOT FOR SALE
Suitable for Ready to Villa Construction
Rs: 28000/- per sq yd
✆ 8374988887

UPPAL

Uppal- Medipally, Satyanarayanapuram, Road No: 12, West Facing, 320 Sq.yds Plot For Sale. LRS Approved. Ph: 9440215640

YADAGIRIGUTTA

వరంగల్ హైవేకి అతి దగ్గరలో, RRR కి చేరువలో DTCP అప్రూవ్డ్ లేఔట్. దసరా, దీపావళి ఆఫర్ గ||కే. 4999/-. లక్కీ డ్రాలో ప్లాట్ గెలుచుకోండి. ఆలేరు. Ph: 8106826332

GENERAL

తెల్లాపూర్, మైహోమ్ సాముక్, వజ్రం ఫైరెంజ్ అపార్ట్‌మెంట్స్‌కి, మంతన ఇంటర్నేషనల్ హైస్కూల్‌కి ఆనుకొని 75 గజాల కమర్షియల్ స్థలం అమ్మబడును. ఫోన్: 9885286593.

PLOTS FOR SALE
Sagar Highway Facing
@ IBRAHIMPATNAM
HMDA LP No. 156/2022
SAMRUDDHI DEVELOPERS
Ph: 9000375375

COMMERCIAL SPACE FOR SALE

Commercial Shop Available for Sale on as is where is basis in Engineer Syndicate, RP Road, Kingsway, Secunderabad. Admeasuring (SBA- 402 Sq.Ft.) Contact No: 9246309425.

Kokapet Grade-A Commercial Office Space for Sale. Rs. 85 Lakhs High Rental Value. Contact: 7330730038.

Hostel Building For Sale
at KPHB
Monthly Rent Getting 5 Lakhs
14034 Sft N/W Corner
Ph: 733 700 2702

LEASE

ఎకరం (1.10) గుంటలు కాంపౌండ్, [illegible] Ph: 9348212354.

LEASE/ RENT

LB.Nagar 'X' Roads towards Sagar Ring Road 200' Main Road & 30' Backside Road, G+4 Floors, 14000Sft With Cellar, new Complete building, OC received & Ready to occupy. Ph: 9391428899, 9059415299

PROPERTY FOR SALE

Gachibowli- 200 yds @8cr, Rent: 4L, 1300 yds Sq.yd @ 1.30L, Comm Building @ 20cr Rent: 10L & 300, 500, 1000 yds. Ph: 9100587259

LAND REQUIRED

A premium International School Req. min. 2-6 Acres Land with/ without Building for 30 yrs. Lease Nr. Kompally, Attapur-Shamshabad Rd., Gandipet, Narsingi- Kollur-Mokila-Nalagandla-Patancheru & Hayatnagar. Ph: 9848017745

భూమి కావలెను, ఆయిల్ పామ్ సాగు కోసం రైతు సొసైటీకి 10 నుండి 50 ఎకరాలు ఖరీదుకు భూమి కావలెను. ధర ఎకరం 10 లక్షల లోపు. సంప్రదించండి: 9440522536, 7013226716.

TO LET

Darga Husain Shahwali, Nr Western Plaza, 2BHK, W/F, Total-10 Flats, 2nd, 4th & 5th Flrs, 1000sft on Rent. Ph: 9030826557, 8897473185

COMMERCIAL

For Rent: Commercial Building of 12000 Sft (P+5 Floors) Situated At Gaddiannaram (750 mts from Dilsukhnagar Metro) Suitable for Educational Institutions, Health Care Services, Quick Commerce Facilities etc. Phone: 9542981138, 9849911712

KPHB Cly, Ph-VI Opp.Pickn Buy Stores Comm Space, 2nd & 5th Flr, each 2125 Sft, for IT/Banks/Clinics/Gym etc. Ph: 9963643586.

Shed For Lease- 15000 Sft @ Gowlidoddi, Gachibowli Warehouse/ Service Center Contact: 9765134567/ 8179007077

Prime Fully Furnished Commercial Office Space approx 1.5 Lacs Sq.Ft. for Sub Lease. Ideal for Telecom, Hardware R&D, Training and Related Facilities @ Campus location near Shamshabad, Hardware Park, Hyderabad. Key Features like State- of- the- Art Amenities, 24/7 Power backup, Well- Equipped Meeting Rooms and Work Stations, Cafeteria, Security and Parking facilities Etc. are in place. WhatsApp No: 9506424744.

Commercial Space Rent, beside Nexa Showroom Bowenpally-Balanagar Road, RAMP Facility Avbl, G+1, 5000 Sft (Parking Avabl). Ph: 9000556688.

Shops And Godown For Rent At Hitension Wire Road, Sainikpuri. Shop-250 Sft, Each Godown-1000 Sft. Ph: 7901691311

Commercial Space 1300 Sft, 2nd Floor, Opp: Muthoot Finance, NGO's Colony, Min. Road, Vanasthalipuram. ✆ 8497972190.

Commercial Space (Two Rooms) available in First Floor at Block No.4, B.N. Reddy Nagar, Cherlapally, Kapra ✆ 8099065704.

WANTED

Wanted Land & Building for Lease/ Rent for School in and around Ameerpet. 12,000 Sq.Ft to 20,000 Sq.Ft. Ph/WhatsApp: 9100774129.

నిలిచిన సరఫరా.. ప్రయాణికుల హైరానా

● రైళ్లకు నీటిని ఇవ్వలేని స్థితిలో రైల్వే



రైలు బోగీలో నీరు నింపుతున్న సిబ్బంది (పాత చిత్రం)

కాచిగూడ: కాచిగూడ రైల్వే స్టేషన్‌కు జలమండలి నీటిసరఫరా నిలిపివేయడంతో [illegible]

రోజువారీ రైళ్లు	100
ప్రయాణికులు	40 వేలు
నీటిని అందిస్తున్నవి	80
మొత్తం రైళ్లకు నీరు అవసరం	9 లక్షల లీటర్లు
ప్రస్తుతం జలమండలి ఇస్తున్నది	3 లక్షల లీటర్లు
ఒక్కో రైలుకు సగటున	11,250 లీటర్లు
జలమండలికి నెలవారీ బిల్లు	రూ.45 లక్షలు

ఒప్పందానికి మించి..

[illegible]

నెల రోజులుగా ఇబ్బందులు

[illegible]



హాలీవుడ్ స్ఫూర్తి.. నవరాత్రుల్లో మెరిసి

హాలీవుడ్ సినిమాల్లో కనిపించే ఓ వింత జంతువు ఆకృతి ట్రక్కులో తరలుతూ వాహనదారులను ఆకట్టుకుంది. మియాపూర్‌లో నిర్వహించనున్న దేవీ నవరాత్రుల వేడుకల కోసం ఈ బొమ్మను థర్మాకోల్‌తో రూపుదిద్దారు. కృష్ణానగర్ నుంచి తరలివెళ్తూ కావూరి హిల్స్ వద్ద కెమెరాకు చిక్కింది.

పాకాల 'అలయ్ బలయ్' 7న



గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

బషీర్‌బాగ్: జనగామ జిల్లా పాకాలకి చెందిన వారు జంటనగరాల్లో నివసిస్తున్నారని.. వారిని ఒక చోట చేర్చాలని ఈ నెల7న పాకాల'అలయ్ బలయ్' పేరిట ఆత్మీయ సమావేశంనిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం నిర్వహణ కమిటీ ప్రతినిధులు డాక్టర్ బి. విద్యాకుమార్, వి.సోమయ్య, జిలకర రవి కుమార్, బి.సుధాకర్, గోలి ప్రకాశ్, బి. చంద్రమౌళి వివరాలు వెల్లడించారు. బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్ (ప్రెస్‌క్లబ్)లో ఉదయం పది గంటలకు కార్యక్రమం ప్రారంభమౌతుందన్నారు.

బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న దుండ్ర కుమారస్వామి. చిత్రంలో సాయియాదవ్, శ్రీనివాస్, రమణ

గోల్నాక, న్యూస్‌టుడే: దేశంలో 70 కోట్ల మంది ఉన్న బీసీల సంక్షేమానికి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమార స్వామి డిమాండ్ చేశారు. జాతీయ బీసీ కార్పొరేషన్‌కు రూ.లక్ష కోట్లు కేటాయించి.. యువత స్వయం ఉపాధికి రాయితీ రుణాలు ఇవ్వాలన్నారు. శుక్రవారం కాచిగూడలో నిర్వహించిన సమావేశంలో నేతలు సాయియాదవ్, శ్రీనివాస్, రమణలతో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో బీసీలకు అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ వర్గానికి చెందిన ప్రధాని నరేంద్రమోదీ బీసీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

నల్లగండ్లలో వైష్ణవి చైతన్య సందడి



శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: నల్లగండ్లలో సినీనటి 'బేబీ' ఫేం వైష్ణవి చైతన్య సందడి చేశారు. శుక్రవారం ఇక్కడ చందన బ్రదర్స్ షాపింగ్ మాల్‌ను ఆమె ప్రారంభించారు. పలు డిజైనర్ వస్త్రాలను ఆమె ప్రదర్శించి సందడి చేశారు. షోరూం మేనేజింగ్ డైరెక్టర్ జానా సురేష్ తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్రపతి నిలయంలో బతుకమ్మ వేడుక



బతుకమ్మలతో ఈశాన్య రాష్ట్రాల గిరిజన కళాకారులు

బొల్లారం: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు సందడి చేశారు. నిలయం నిర్వహణ అధికారి రజిని ప్రియ బతుకమ్మలను అలంకరించి వేడుకలను ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ. . స్త్రీశక్తి, ప్రకృతి పరిరక్షణను బతుకమ్మ పండగ వివరిస్తుందన్నారు. అంతకుముందు భారతీయ కళా మహోత్సవంలో పాల్గొంటున్న ఈశాన్య రాష్ట్రాల కళాకారులు వేడుకల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకున్నారు.

సమగ్ర కుల గణనకు ఉద్యమం



మాట్లాడుతున్న గుజ్జ సత్యం. చిత్రంలో రఘుపతి, సురేష్, నందగోపాల్, సతీష్, ఉదయ్

కాచిగూడ:రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలనే బీసీల డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చకుంటే ఉద్యమిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం హెచ్చరించారు. కుల గణనకు జీవోను జారీ చేసి నిధులు కేటాయించిన ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. శుక్రవారం కాచిగూడలోని సమావేశంలో నేతలు నందగోపాల్, పగిళ్ల సతీష్, ఉదయ్, రఘుపతితో కలిసి ఆయన మాట్లాడారు.

రెడ్డి జేఏసీ సన్మాన సభ విజయవంతం చేయండి



మాట్లాడుతున్న రాంరెడ్డి. చిత్రంలో జేఏసీ ప్రతినిధులు

రెజిమెంటల్‌బజార్: రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 6న హైటెక్ సిటీ శిల్పారామంలో జరుగనున్న రెడ్డి ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ ఛైర్మన్ల సన్మాన సభను విజయవంతం చేయాలని జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ అప్పమ్మగారి రాంరెడ్డి, కోఛైర్మన్ పైళ్ల హరినాథ్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం పార్క్‌లేన్‌లోని సొలిటైర్ హోటల్లోని సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవ ఎన్నికైన రెడ్డి ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లుగా నియమితులైన వారిని సన్మానించేందుకు ఈసభను ఏర్పాటు చేశామన్నారు. రెడ్డి జేఏసీ మహిళా ఛైర్మన్ వసంతరెడ్డి ప్రతినిధులు మాధవరెడ్డి, మహేందర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, లావణ్యరెడ్డి పాల్గొన్నారు.